సూర్య 18వ వసంతంలోకి...
visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

మంగళవారం | 21 జనవరి 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 90
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.
రౌండప్-2024

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, పుష్యమి మాసం పుష్య బ.సప్తమి ఉ.11.06, చిత్త రా.10.26, వర్జ్యం తె.4.38 నుంచి 6.24 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.48 నుంచి 9.31 వరకు తిరిగి రా.10.48 నుంచి 11.40 వరకు

## మూడో ప్రపంచ యుద్ధం
# ఆపేద్దాం

### విక్టరీ ర్యాలీలో డోనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

- మధ్య ప్రాచ్యంలో గందరగోళాన్ని అంతం చేస్తా
- అమెరికా నుండి అక్రమ వలసదారులను బహిష్కరిస్తా
- అమెరికా బలాన్ని, గర్వాన్ని పునరుద్ధరిస్తా
- నాకు టిక్‌టాక్ అంటే ఇష్టం



భారతదేశం తరవున ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ పాల్గొన్నారు.

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ సోమవారం రెండోసారి బాధ్యతలు చేపట్టారు. మరోసారి వైట్ హౌస్‌లోకి తిరిగి వస్తున్న ట్రంప్ అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మారుద్దాం అన్న తన నినాదాన్ని వినిపించారు ఆయన మద్దతుదారులు .

6లో

### కోల్‌కత్తా ట్రైనీ డాక్టర్ కేసు దోషికి జీవిత ఖైదు


- అత్యంత అరుదైన కేసు కాదన్న కోర్టు
- భారతీయ న్యాయసంహితలోని పలు సెక్షన్ల కింద శిక్ష ఖరారు చేసిన సీల్దా కోర్టు
- బాధితురాలి కుటుంబానికి రూ. 17 లక్షల పరిహారం ఇవ్వాలని బెంగాల్ ప్రభుత్వానికి ఆదేశం



6లో

## ఉత్సాహంగా సీఎం బాబు
# దావోస్ పర్యటన

- తొలిరోజే పెట్టుబడిదారులతో వరుస సమావేశాలు
- ఘన స్వాగతం పలికిన ప్రవాసాంధ్రులు
- స్విస్ కంపెనీలతో భేటీ
- పెట్టుబడులకు ఆహ్వానం



2లో

## దావోస్‌లో సీఎం రేవంత్
# బిజీ బిజీ

- మీట్ అండ్ గ్రీట్‌లో పాల్గొన్న సీఎం
- తెలంగాణ ఔన్నత్యాన్ని భావితరాలకు తెలియజేయాలి
- తెలంగాణ ఎన్నారైలు రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉండాలి
- విజ్ఞప్తి చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- రాష్ట్రంలో ఐటీరంగం అభివృద్ధి గురించి వివరించిన ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



3లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

- 454 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 141 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- 9.15 శాతం పెరిగిన కోటక్ మహీంద్రా బ్యాంక్ షేరు విలువ

## మంత్రి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా



2లో

- మెగా జాబ్ మేళాకు అపూర్వ స్పందన
- ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- మంత్రి పార్థసారథి

## పాడి పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వం
# చిత్తశుద్ధితో కృషి

- పశుసంవర్ధక శాఖ సేవలను విస్తృత పరచాలి
- పశు వైద్యానికి అధిక ప్రాధాన్యత
- మత్స్య కార్మికులకు చేయూత
- పశు పోషణపై రైతులు దృష్టి పెట్టాలి
- రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి అచ్చెన్న వెల్లడి



2లో

భవిష్యత్తులోను పశుపోషకులకు అవసరమైన అన్ని కార్యక్రమాలు అమలు చేయటం మత్స్యశాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు వెల్లడి

## విద్యా, వైద్య రంగాలకు కృషి
### మంత్రి దామోదర రాజనర్సింహ



3లో

రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గం లోని మునిపల్లి, రాయికోడు మండలాలలో పర్యటన. మునిపల్లి మండలం బుదేరా గ్రామంలోనీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ అండ్ పిజి కాలేజ్ ఫర్ ఉమెన్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను పరిశీలించారు.

### ఏపీలో భారీగా ఐపీఎస్ అధికారుల బదిలీ



వివరాలు లోపలి పేజీల్లో

27 మంది ఐపీఎస్ అధికారుల బదిలీలు

ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. రాజీవ్‌కుమార్ మీనాను ఏపీ పోలీస్ రికట్‌మెంట్ బోర్డు ఛైర్మన్‌గా నియమించారు.

## మార్చి నుంచి
# బొగ్గు ఉత్పత్తి


- గత సంవత్సరం జూలై 24న జరిగిన చర్చలు ఫలించాయి
- విద్యుత్ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించేందుకు నైని బొగ్గు బ్లాక్ దగ్గరే 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టు
- అందుకు అవసరమైన స్థలాన్ని కేటాయించండి
- ఒరిస్సా సీఎం మోహన్ చరణ్ మాంజితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

నైని బొగ్గు గనుల ద్వారా ఈ సంవత్సరం మార్చి నుంచి బొగ్గు ఉత్పత్తి చేస్తామని డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.



3లో

## అంతా ఇంతే!




మనం గతం 7 నెలలుగా అదే పనిలో ఉన్నాం కదా సార్

## 26 నుండి ప్రభుత్వ సంక్షేమ
# పథకాల అమలు



- త్వరలో నల్గొండ జిల్లాలో 900 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు
- రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,
- రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

వివరాలు-3లో

## ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి
# బీసీ కళాకారుల మద్దతు

- రాష్ట్ర వ్యాప్తంగా ప్రదర్శనలు
- జనగామ నుండి మొదలు వరంగల్ కరీంనగర్‌లలో దూం దాలు
- ఒకవైపు కళా బృందాల చైతన్య కార్యక్రమాలు
- మరోవైపు రెండో రోజుగా కొనసాగుతున్న సైకిల్ యాత్ర
- సైకిల్ యాత్రకు సంఘీభావ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న
- మాదిగల మహా ప్రదర్శనకు బీసీలుగా మద్దతిద్దాం
- బీసీ నేత దరువు అంజన్న


ఈ దేశ మూలవాసులైన మాదిగలు వెనుకబడ్డ మాట వాస్తవమని, వారి బతుకుల్లో వెలుగులు నింపాలన్న ఆశయంతో 1994 లో ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మొదలైన దండోరా ఉద్యమం నేటికీ 30 సంవత్సరాలు పూర్తి కావస్తున్నదని, ఇప్పటివరకు వేసిన అన్ని కమిషన్లు ఎస్సీ ఎ బి సి డి వర్గీకరణ జరగవలసిందే.



6లో

## గ్రామ ప్రజలకు
# నిరంతర సేవలు

- గ్రామ పంచాయతీల క్లస్టర్ విధానంలో మార్పులు
- ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి సమీక్ష



2లో

గ్రామీణ ప్రజలకు నిరంతరాయంగా పంచాయతీ సేవలు అందేలా చూడాలని, దీని కోసం సిబ్బంది లేమి సమస్యను అధిగమించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ అధికారులకు స్పష్టం చేశారు.

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

# సదరన్ జోనల్ కౌన్సిల్ ముసాయిదా అంశాలపై సిఎస్ సమీక్ష



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జనవరి త్వరలో జరగనున్న సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశానికి సంబంధించిన ముసాయిదా అజెండా అంశాలపై సోమవారం రాష్ట్ర సచివాలయంలో సంబంధిత శాఖల అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్షించారు. ప్రధానంగా రాష్ట్ర విభజన సంబంధించి వివిధ పెండింగ్ అంశాలపై జోనల్ కౌన్సిల్ సమావేశం దృష్టికి తీసుకువెళ్ళి చర్చించేందుకు వీలుగా తీసుకోవాల్సిన చర్యలపై ఆయన అధికారులతో సమీక్షించారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలోని షెడ్యూల్ 13లో పేర్కొన్న విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక కారిడార్, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి విమానాశ్రయాల విస్తరణ,అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అప్ గ్రేడ్ చేయడం, అమరావతి,రాజధానితో ర్యాపిడ్ రైల్ కనక్టవిటీ ఏర్పాటు వంటి అంశాల్లో ఇప్పటి వరకూ జరిగిన అభివృద్ధి తదపరి తీసుకోవాల్సిన చర్యలు వంటి అంశాలపై సమీక్షించారు. అదే విధంగా ఉత్తరాంధ్ర, రాయలసీమకు చెందిన 7 వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కేంద్రం నుండి సాయం ఇప్పటి వరకూ అందిన సహాయం ఇంకా రావాల్సిన నిధులు అంశాలపై చర్చించారు. విభజన చట్టంలో పేర్కొన్న విధంగా ఢిల్లీలోని ఏపి భవన్ విభజన,వివిధ కేంద్ర విద్యా తదితర సంస్థలు ఏర్పాటు, అమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్రం నుండి అందుతున్న సహాయం తదితర అంశాలపై సమీక్షించి పూర్తి స్థాయిలో అప్ డేటెడ్ సమాచారాన్ని అందివ్వాలని సిఎస్ విజయానంద్ అధికారులను ఆదేశించారు. వివిధ అంశాలపై తగిన నివేదికలు సమర్పించాలని సిఎస్ ఆదేశించారు. ఈసమావేశంలో ఎస్ఆర్సి కార్యదర్శి ఎస్.బాల సుబ్రహ్మణ్యం, ఐఅండ్ఐ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్,హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమా ర్ విశ్వజిత్,అదనపు డిజిపి ఆర్కె మీనా,టిఆర్అండ్బి ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే,ఐజి కోఆర్డినేషన్ యం.రవి ప్రకాశ్,న్యాయ శాఖ కార్యదర్శి ప్రతిభా దేవి,విపత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్ ఆర్.కూర్మనాథ్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా సీఎం బాబు దావోస్ పర్యటన

- తొలిరోజే పెట్టుబడిదారులతో వరుస సమావేశాలు
- ఘన స్వాగతం పలికిన ప్రవాసాంధ్రులు
- స్విస్ కంపెనీలతో భేటీ పెట్టుబడులకు ఆహ్వానం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు దావోస్ వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం తొలిరోజు పర్యటనలో వరుసగా పెట్టుబడిదారులతో సమావేశాలు నిర్వహించారు. ముందుగా జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో స్విట్జర్లాండ్‌లోని భారత అంబాసిడర్ మ్యూఎధుల్ కుమార్‌తో సమావేశమై రాష్ట్రానికి స్విట్జర్లాండ్ నుంచి పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. నెస్లే, ఏబీబీ, నోవార్టీస్ వంటి దిగ్గజ కంపెనీలతో సహా ఇప్పటివరకు 350కు పైగా స్విట్జర్లాండ్ కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెట్టాయని, మరిన్ని కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయని మ్యూఎధుల్ కుమార్ వివరించారు. అయితే, ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మాస్యుటికల్స్, మెడికల్ డివైజ్‌లు, టెక్నికల్ టెక్స్‌టైల్స్, రైల్ కాంపోనెంట్ వంటి తయారీ రంగంలో విస్తృతంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఏపీ, స్విట్జర్లాండ్ యూనివర్సిటీలు.. ఏపీలో ఏర్పాటు చేస్తున్న స్కిల్లింగ్, ఏఐ యూనివర్సిటీకి కలిసి పనిచేసేలా చూడాలని మ్యూఎధుల్ కుమార్‌కు ముఖ్యమంత్రి చెప్పారు. వర్క్ ఫ్రం హోం విధానంలో స్విట్జర్లాండ్‌కు కావాల్సిన సేవలను అందించేందుకు అన్నిరంగాలకు చెందిన నైపుణ్య యువత ఏపీలో ఉన్నారని తెలిపారు.

**స్విట్జర్లాండ్ కంపెనీల సీఈవోలతో భేటీ**

తమ భేటీ అనంతరం మ్యూఎధుల్ కుమార్ స్విట్జర్లాండ్‌కు చెందిన నాలుగు ప్రముఖ సంస్థల సీఈవోలు, ఇతర ముఖ్యులను సీఎం చంద్రబాబుతో సమావేశపరిచారు. మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ అయిన స్విస్‌మెన్ సెక్రటరీ జనరల్ రౌల్ కెల్లర్, పాలిమర్ ప్రాసెసింగ్ రంగానికి చెందిన ఓర్లికాన్ సీఈవో మార్కస్ టకే, హై క్వాలిటీ ఇండస్ట్రియల్ కాంపోనెంట్స్ అండ్ కస్టమ్ ఇంజినీర్డ్ సొల్యూషన్స్ సంస్థ అయిన ఆంగ్ట ఫిస్టర్ సీఈవో ఎరిచ్ స్మిడ్, టెక్స్‌టైల్స్ రంగానికి చెందిన స్విస్ టెక్స్‌టైల్స్ హెడ్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ ఎక్స్‌టెర్నల్ ఎఫైర్స్ జార్న్ వాన్ డెర్ క్రోన్‌కు రాష్ట్రంలో పెట్టుబడులకు గల విస్తృత అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. నైపుణ్యం కలిగిన మానవ వనరుల లభ్యతతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ప్రోత్సాహకాలను వినియోగించుకునేందుకు ఏపీకి రావాలని ఆహ్వానించారు.

**ఆంధ్రప్రదేశ్‌లో అంతులేని అవకాశాలు :**

రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు కానీ మాన్యుఫాక్చరింగ్ కోసం సౌకర్యాలు కల్పించడం, కీలక రంగాల్లో ఇన్నోవేషన్ కోసం ఏపీలోని యూనివర్సిటీలతో స్విస్ రీసెర్చ్ సంస్థలు కలిసి పనిచేయడం, ఇన్నోవేషన్ హబ్‌లు – ఇంక్యుబేటర్ల ఏర్పాటు, స్విస్ వెట్ తరహాలో రాష్ట్రంలో ప్లంబింగ్ ల్యాబ్‌ల ఏర్పాటుకు, శిక్షణ కార్యక్రమాలకు స్విస్‌మెన్ కంపెనీ ముందుకురావాలని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలో అడ్వాన్స్ కోటింగ్ సెంటర్ ఆవశ్యకత ఉందని, అలాగే ఆటోమోటివ్, ఏరోస్పేస్, ఎనర్జీ, టూలింగ్ రంగాల్లో అవకాశాలు ఉన్నాయని, పరిశోధన కోసం ఏఎం సెంటర్ నెలకొల్పవచ్చని... వీటిని ఓర్లికాన్ వినియోగించుకోవచ్చని చంద్రబాబు సూచించారు. అడ్వాన్డు సీలింగ్ సొల్యూషన్స్ ప్లాంట్, యాంటీవైబ్రేషన్ సిస్టమ్ ఫెసిలిటీని ఏర్పాటు చేయొచ్చని ఆంగ్ట ఫిస్టర్‌కు తెలిపారు. ఏపీలోని టెక్స్‌టైల్ రంగంలో కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కోసం రావాల్సిందిగా స్విస్ టెక్స్‌టైల్స్‌ను సీఎం ఆహ్వానించారు.

**జ్యూరిచ్‌లో అపూర్వ స్వాగతం :**

దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు హాజరయ్యేందుకు ముందుగా జ్యూరిచ్ వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, అధికారుల బృందానికి జ్యూరిచ్ విమానాశ్రయంలో అపూర్వ స్వాగతం లభించింది. యూరప్ టీడీపీ ఫోరం సభ్యులు, ప్రవాసాంధ్రులు పెద్దఎత్తున తరలివచ్చి ముఖ్యమంత్రి జ్యూరిచ్ రావడంపై తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కాసేపు వారితో ముచ్చటించి ఉత్సాహ పరిచారు.

**కలుసుకున్న ఇరు రాష్ట్రాల సీఎంలు :**

జ్యూరిచ్ విమానాశ్రయంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అనుకోకుండా కలుసుకున్నారు. ఒకరికి ఒకరు ఎదురుపడటంతో కాసేపు ఇరువురు కూర్చుని మాట్లాడుకున్నారు. రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్రాలకు వస్తున్న పెట్టుబడులపై ముఖ్యమంత్రుల మధ్య చర్చ జరిగింది.

# పాడి పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి

- పశుసంవర్ధక శాఖ సేవలను విస్తృత పరచాలి
- పశు వైద్యానికి అధిక ప్రాధాన్యత
- మత్స్య కార్మికులకు చేయూత
- పశు పోషణపై రైతులు దృష్టి పెట్టాలి
- రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి అచ్చెన్న వెల్లడి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యురో : రాష్ట్రంలో పశువుల ఆరోగ్య సంరక్షణ, ఉత్పాదకాలు పెంచటానికి, వ్యాధులు నియంత్రించడానికి, పశుపోషకులకు పశుసంవర్ధక శాఖ సేవలను మరింత చేరువ చేయాలన్నా లక్ష్యంతోనే ప్రతి గ్రామంలో పశుఆరోగ్య శిబిరాలను, అవగాహన సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, గిడ్డంగులు, పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి మత్స్యశాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 20వ తేది నుంచి 31వ తేది వరకు నిర్వహించే పశు ఆరోగ్య శిబిరాలను సోమవారం తాడేపల్లి మండలం చిర్రావూరు గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, గిడ్డంగులు, పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్స్యశాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు , రాష్ట్ర సూక్ష్మ , చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) , గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం , ఎన్నారై సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య శాఖ సెక్రటరీ ఎంఎం నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, రాష్ట్ర పశుగణాభివృద్ధి సీఈఓ ఎం శ్రీనివాసరావు తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పశువైద్య శిబిరంలో వైద్యసేవలను మంత్రులు ప్రారంభించి, గొర్రెలు, గేదెలకు నట్టల నివారణ వాక్సినేషన్ వేసి, న్యూట్రిషన్ మల్టీ మిక్చర్ పశువుల దాణా ప్యాకెట్లను పశుపోషక రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, గిడ్డంగులు, పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్స్యశాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులకు వ్యవసాయంతో పాటు పశు పోషణ చాలా ముఖ్యమని అన్నారు. గతంలో 2014-19 ప్రతి జన్మభూమిలో కార్యక్రమంలో పశువుల సంరక్షణ, పశుగణాభివృద్ధికి పశుసంవర్ధకశాఖ ద్వారా ప్రతి గ్రామంలో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పశువులకు నూరుశాతం వ్యాక్సిన్లు, అవసరమైన వైద్యపరీక్షలు అందించారన్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలుగా వీటిని నిలిపివేసి పశు సంవర్ధక శాఖను నిర్వీర్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పశుపోషకులకు మేలు చేయలన్నా ఉద్దేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12,200 గ్రామాల్లో జనవరి 20వ తేది నుంచి 31వ తేది వరకు పశు వైద్య శిబిరాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. ప్రతిరోజు మండలంలోని రెండు గ్రామాల చొప్పున పశు వైద్య శిబిరాలను నిర్వహించి పశువులకు వ్యాక్సిన్లు వేయటంతో పాటు, పశువులకు పూర్తి స్థాయిలో వైద్యపరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్యచికిత్సలను అందించటం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలను సక్రమంగా నిర్వహించేందుకు జిల్లాకు ఒక రాష్ట్ర స్థాయి అధికారిని పర్యవేక్షణకు నియమించటం జరిగిందన్నారు. దీని వలన 45 లక్షల పశుపోషణ రైతులకు మేలు జరుగుతుందన్నారు. పశుగణాభివృద్ధికి పశుపోషకులను పోత్సహించేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల పాకల నిర్మాణానికి, అధిక పాల ఉత్పత్తికి పశువుల దాణా కోసం శైలేష్ గడ్డి సాగుకు నిధులను అందించటం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడు నెలల్లోనే మరణించిన పశువులకు రూ.108 కోట్ల నష్ట పరిహారంను పశుపోషకులు అందించి ఆదుకోవటం జరిగిందన్నారు. భవిష్యత్తులోను పశుపోషకులకు అవసరమైన అన్ని కార్యక్రమాలు అమలు చేయటం జరుగుతుందన్నారు. దురదృష్టవశాత్తు గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వ పాలనలో వ్యవసాయం, పశుసంవర్ధకతో పాటు నీటిపారుదల, ఆర్ అండ్ బీ వంటి కీలకమైన రంగాలు అస్తవ్యస్తం చేయటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టేనాటికి ప్రభుత్వ పాలన పరిస్థితి వెంటిలేటర్ పై ఉందని, గత ఏడు నెలలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని వ్యవస్థలను చక్కదిద్దటంతో పాటు కేంద్ర ప్రభుత్వం అందించిన సహాయ సహకారంతో ఇప్పుడిప్పుడే ఆక్సిజన్ పీల్చుకునే స్థాయికి వచ్చిందన్నారు. ఇదే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల విశాఖ పట్నం వచ్చిన గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి, విజయవాడ వచ్చిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా కు తెలిపారన్నారు. ఇదే సహకారం కేంద్ర ప్రభుత్వం



అందిస్తే రాష్ట్రాన్ని దేశానికే ఆస్తిగా ముఖ్యమంత్రి తీర్చుదిద్దుతామన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు వలన రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న కూటమి ప్రభుత్వం ఏడు నెలల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు రూ.3000 నుంచి రూ.4000 వేలకు పెంచటంతో పాటు గతంలో కంటే రెండు గంటల ముందుగానే ఇంటి వద్దకే అందించటం జరుగుతుందన్నారు. అన్నా క్యాంటీన్లు ప్రారంభించటంతో పాటు, భూ యజమానలుకు ఇబ్బందిగా ఉన్న ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేయటం జరిగిందన్నారు. రాష్ట్రంలో గుంతలు రహిత రహదారులుగా తీర్చిదిద్దటానికి రూ. 1100 కోట్లు కేటాయించటం జరిగిందని, పల్లె పండుగలో భాగంగా రూ.5000 కోట్లతో గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. ప్రజలందరూ మెచ్చుకునేలా పరిపాలన అందిస్తామన్నారు. మంగళగిరి నియోజకవర్గానికి రాష్ట్ర మానవవనరుల శాఖ మంత్రి యువనాయకులు నారా లోకేష్ శాసన సభ్యులుగా ఉండటం ఇక్కడ ప్రజల అదృష్టం అన్నారు. రాజకీయలకు అతీతంగా ప్రతి ఒక్కరి సమస్యలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించటంతో పాటు నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారన్నారు. మంత్రి నారా లోకేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించిన మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రివర్గం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా చిర్రావూరులో భవనం నిర్మించి పశువుల ఆసుపత్రి మంజూరు చేయలేదని, ఈ అంశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి ఇక్కడ పశువుల ఆసుపత్రి మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## తక్షణమే ప్రజా సమస్యలను పరిష్కరించాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తక్షణమే ప్రజా సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు శ్రీమతి సవితమ్మ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.సోమందేపల్లి మండల కేంద్రంలో సోమవారం తహసీల్దార్ వారి కార్యాలయంలో మంత్రి ప్రజాదర్బార్ ను నిర్వహించారు. ఇందులో భాగంగా పలువురు ప్రజలు, నాయకుల నుంచి పలురకాల అర్జీలను మంత్రి స్వీకరించారు. అక్కడికక్కడే పరిష్కరించాల్సిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత గారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో సుపరిపాలన దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ప్రజాదర్బార్ లో వచ్చిన సమస్యలను ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఆలస్యం చేయకుండా సమస్యలను సకాలంలో పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెవెన్యూ సదస్సులు, పల్లె పండుగలు , పొలం పిలుస్తోంది అంటూ అధికారులు ప్రజల వద్దకే పరిపాలన చేస్తున్నారు ఒకపక్క సంక్షేమంతో పాటు, అభివృద్ధి పనులు పోలవరం అమరావతి పనులు సాగుతున్నాయని మంత్రి తెలిపారు. సచివాలయ ఉద్యోగులు బాధ్యతతో పని చేయాలని విధుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తే సహించేది లేదని ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నాం ఆరు నెలల్లోనే సిసి రోడ్లు డ్రైనేజీలు గోకులం షెడ్లు తో పాటు మరెన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం ఉచిత గ్యాస్ సిలిండర్ ఇచ్చాం ఇచ్చిన మాట ప్రకారం 4000 పెన్షన్లు పెంచాం అన్న క్యాంటీన్లు ఓపెన్ చేసాం త్వరలోనే తల్లికి వందనం ,మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం,రైతు భరోసా , కొత్త రేషన్ కార్డులుతో పాటు ,కొత్త పెన్షన్లు, ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలు మంజూరు చేస్తామని అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చెరువులను నీటితో నింపుతామని తెలియజేసిన మంత్రి సవితమ్మ గారు.. ఈ కార్యక్రమంలో ఆనందరావు, ్రా వెంకటేశ్వర్లు వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి పార్థసారథి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

- మెగా జాబ్ మేళాకు అపూర్వ స్పందన
- ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో రానున్న ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.సోమవారం నూజివీడు నియోజకవర్గ పరిధిలోని యువతి యువ కులకు అమరరాజా కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఆగిరిపల్లి సమీపంలోని గోపాలవురం ఎన్ ఆర్ ఐ కళాశాలలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను జ్యోతి ప్రజ్వలన చేసి రాష్ట్ర మంత్రి పార్థసారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల వద్దకే వచ్చి ప్రముఖ సంస్థలు, కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించే జాబ్ మేళా ఒక గొప్ప అవకాశమని, దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మీ పై ఎన్నో ఆశలు పెట్టుకొని చదివించిన తల్లిదండ్రులకు, ఎంతో కష్టపడి మీరు చదివిన చదువుకు తగిన జాబ్ లభించినప్పుడే విద్యార్థులకు, తల్లిదండ్రులకు మరింత గౌరవం, తృప్తి కలుగు తుందని పేర్కొన్నారు. చదువు పూర్తయిన అనంతరం ఉద్యోగాల కోసం కంపెనీల చుట్టూ తిరిగే అవసరం లేకుండా కళాశాలల్లోనే జాబ్ మేళాలు నిర్వహించి పలు సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పించేలా కృషిచేస్తున్నమన్నారు. ఈ సువర్ణ అవకాశాన్ని యువత సద్విని యోగం చేసుకోవాలన్నారు.



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లో అనేక మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ వస్తుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, అభివృద్ధి పనుల ఫలితంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద పెద్ద సంస్థలు ముందుకొస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో అనువైన పరిస్థితులు ఉండటం,రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చొరవతో పెద్ద ఎత్తున వివిధ రకాల పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయని, లక్షలాది మందికి వాటిల్లో ఉద్యోగ అవకాశాలు లభించునున్నాయన్నారు.

# లోకేష్ డిప్యూటీ సీఎం వివాదానికి బ్రేక్

- సీరియస్ అయిన టీడీపీ అధిష్టానం
- టీడీపీ నేతలకు హై కమాండ్ వార్నింగ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో కూటమి లో డిప్యూటీ సీఎం పదవి రచ్చ పై టీడీపీ హైకమాండ్ సీరియస్ అయింది. రెండు రోజులుగా సాగుతున్న ఈ వివాదానికి బ్రేకు వేసింది. పవన్ కల్యాణ్‌తో పాటుగా లోకేష్ కు డిప్యూటీ సీఎం హోదా కల్పించాలని టీడీపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. దీనికి కౌంటర్‌గా జనసేన నేత లు సైతం స్పందిస్తున్నారు. లోకేష్ ను డిప్యూటీ సీఎం చేస్తే.. పవన్ ను సీఎం చేయాలనేది తమ అభిమతమని చెప్పుకొచ్చారు. దీంతో, ఇప్పుడు టీడీపీ హైకమాండ్ ఈ వ్యవహారం పైన నేతలకు వార్నింగ్ ఇచ్చింది. కూటమిలో చర్చించిన తరువాతనే నిర్ణయం ఉంటుందని తేల్చేసింది. టీడీపీ నాయకత్వం ఆగ్రహం జనసేనాని పవన్ ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్నారు. అయితే, హోం మంత్రి పైన వ్యాఖ్యలు.. తిరుపతి తొక్కిసలాట ఘటనలో పవన్ స్పందించిన తీరుతో కొత్త రాజకీయం మొదలైంది. పవన్ చేస్తున్న వ్యాఖ్యలతో ప్రభుత్వం ఆత్మ రక్షణలో పడుతోందనే అభిప్రాయం టీడీపీ నేతల్లో మొద లైంది. దీంతో, నేరుగా పవన్ ను టార్గెట్ చేయకుండా.. పవన్ తో పాటుగా లోకేష్ కు డిప్యూటీ సీఎం హోదా ఇవ్వాలనే డిమాండ్ వ్యూహాత్మకంగా తెర మీదకు తీసుకొచ్చారు. అయితే, పవన్ హోదా తగ్గకుండా మరెవరికీ డిప్యూటీ సీఎం హోదా ఇవ్వకూడదని గతంలోనే నిర్ణయించారు. అయితే, ఇప్పుడు చంద్రబాబు సమక్షంలోనే పార్టీ నేతలు లోకేష్ ను డిప్యూటీ సీఎం చేయాలని తమ డిమాండ్ తెర మీదకు తీసుకొచ్చారు. సోషల్ మీడియా వార్ తిరుపతిలో తొక్కిసలాట ఘటనలో పవన్ టీటీడీ బోర్డు, అధికారులు క్షమాపణ చెప్పాలని పవన్ డిమాండ్ చేసారు. దీని పైన లోకేష్ స్పందించిన తీరు సైతం చర్చగా మారింది. పవన్ డిమాండ్ తో టీడీపీకి సంబంధం లేదని లోకేష్ వ్యాఖ్యానించారు. ఇక, తాజాగా చంద్రబాబు సమక్షంలోనే టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేసారు. దీని పైన చంద్రబాబు స్పందించ లేదు. డిప్యూటీ సీఎం పదవి పవన్ తో పాటుగా లోకేష్ కు ప్రతిపాదించటం పైన జనసైనికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పవన్ ఏ విధంగా కూటమి అధికారంలోకి రావటానికి కారణమయ్యారో వివరిస్తూ పోస్టింగ్స్ పెడుతున్నారు. దీంతో, సోషల్ మీడియా వేదికగా టీడీపీ – జనసేన మద్దతు దారుల మధ్య వార్ కొనసాగుతోంది. కూటమిలో చర్చించి తాజాగా జనసేన నేతలు సైతం సీరియస్ గా స్పందించారు. లోకేష్ ను డిప్యూటీ సీఎం చేయాలని టీడీపీ నేతలు ఎలా కోరుకుంటున్నారో.. తాము కూడా పవన్ సీఎం కావాలని కోరుకుంటున్నామని చెప్పుకొచ్చారు.

# గ్రామ ప్రజలకు నిరంతర సేవలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గ్రామీణ ప్రజలకు నిరంతరాయంగా పంచాయతీ సేవలు అందేలా చూడాలని, దీని కోసం సిబ్బంది లేమి సమస్యను అధిగమించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ అధికారులకు స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని గ్రామ పంచాయతీల క్లస్టర్ విధానంలో మార్పులు చేపట్టి, కొత్త మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. గతంలో పంచాయతీల ఆదాయాన్ని ప్రాతిపదికగా తీసుకొని మాత్రమే చేపట్టిన క్లస్టర్ గ్రేడ్ల విభజన విధానానికి, నూతనంగా జనాభాను కూడా ప్రాతిపదికగా తీసుకొని పంచాయతీల క్లస్టర్ గ్రేడ్లు విభజించాలని సూచించారు. సిబ్బంది నియామకం విషయంలో హెచ్చుతగ్గులు లేకుండా, గ్రామ పంచాయతీల్లో సేవలు నిరంతరాయంగా ప్రజలకు అందాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ తన క్యాంపు కార్యాలయంలో గ్రామ పంచాయతీల క్లస్టర్ గ్రేడ్ల విభజనపై సమీక్ష చేశారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆదాయం ఎక్కువగా ఉన్న పంచాయతీల్లో జనాభా తక్కువగా ఉండి, ఆదాయం తక్కువగా ఉన్న పంచాయతీల్లో జనాభాగా ఎక్కువగా ఉండే పరిస్థితుల్లో పాత క్లస్టర్ వ్యవస్థ వల్ల సిబ్బంది నియామకం విషయంలో తలెత్తుతున్న ఇబ్బందులు ఈ సమీక్షలో ప్రస్తావనకు వచ్చాయి. గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకొని కొత్త క్లస్టర్ గ్రేడ్ల విభజన విధానంలో సిబ్బందిని నియమించుకోవడంపై చర్చించారు. ఈ విధంగా చేయడం వల్ల మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాలు అమలు, ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణతో పాటు గ్రామ పంచాయతీల ప్రాథమిక బాధ్యత అయిన తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, అంతర్గత రోడ్ల నిర్మాణం, పారిశుద్ధ్య మెరుగుదలకు తగినంత మంది సిబ్బంది ఉంటారని, వీటిపై అధ్యయనం చేసి పంచాయతీల్లో పరిపాలన సులభతరం చేసేందుకు అవసరమైన సిఫార్సులు చేసేందుకు కమిటీ వేయాలని ఉపముఖ్యమంత్రివర్యులు నిర్ణయించారు. కొత్త క్లస్టర్ల విభజన, గ్రేడ్ల కేటాయింపుపై ప్రభుత్వానికి ఈ కమిటీ సిఫార్సులు చేయనుంది. పంచాయతీరాజ్ శాఖ నుంచి నలుగురు ఉన్నతాధికారుల కమిటీ ఏర్పాటవుతుంది. జిల్లా యూనిట్ ప్రాతిపదికన 26 జిల్లాల్లో ఉన్న పంచాయతీల ఆదాయం, జనాభాను ప్రాతిపదికగా తీసుకొని జిల్లా కలెక్టర్లు ఇచ్చే నివేదికలను రాష్ట్ర కమిటీ పరిశీలించిన తర్వాత పంచాయతీల క్లస్టర్ గ్రేడ్లను ప్రభుత్వానికి నివేదిస్తుంది.

## ఇండియన్ అంబాసిడర్ మృదుల్ కుమార్‌తో సీఎం భేటీ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిజీబిజీగా ఉన్నారు. జ్యూరిచ్ విమానాశ్రయం నుంచి హిల్టన్ హోటల్‌కు సీఎం చేరుకున్నారు. హిల్టన్ హోటల్‌లో ఇండియన్ అంబాసిడర్ మ్యూఎదుల్ కుమార్‌తో భేటీ అయ్యారు. అనంతరం పలువురు పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి బృందం సమావేశమైంది. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. తరువాత తెలుగు కమ్యూనిటీ వారితో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో ఏపీ సీఎం పాల్గొననున్నారు. అనంతరం రోడ్డు మార్గంలో జ్యూరిచ్ నుంచి దావోస్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు వెళ్లనున్నారు.

కాగా.. దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు హాజరయ్యేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, అధికారుల బృందం జ్యూరిచ్ వెళ్లారు. జ్యూరిచ్ విమానాశ్రయానికి చేరుకున్న సీఎం, సభ్యుల బృందానికి యూరప్ టీడీపీ ఫోరం సభ్యులు, ప్రవాసాంధ్రులు ఘన స్వాగతం పలికారు. జ్యూరిచ్ విమానాశ్రయంలో దిగిన వెంటనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ( ) చంద్రబాబు కలుసుకున్నారు. రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ పెట్టుబడులపై వీరిద్దరు చర్చించినట్లు తెలుస్తోంది.

నాలుగు రోజుల పాటు చంద్రబాబు విదేశీ పర్యటన సాగనుంది. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం పర్యటన సాగనుంది. ఇప్పటికే ఏపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గూగుల్ వంటి సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. ఈ క్రమంలో అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం, రాష్ట్రంలో ఉన్న పెట్టుబడుల అవకాశాలను తెలియజేయడంతో పాటు ఇటీవల తీసుకొచ్చిన పాలసీలను దావోస్ వేదికగా తెలియజేయాలని సీఎం భావించారు. అందులో భాగంగానే వరుస సమావేశాల్లో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. రోజుకు సుమారు పది సమావేశాల్లో మాట్లాడే విధంగా షెడ్యూల్‌ను సిద్ధం చేశారు.

## జన సంద్రంగా నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 సందర్భంగా మూడవ రోజు సోమవారం కూడా నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం జనసంద్రంగా మారింది, నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం పర్యావరణ సమతుల్యాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా కాపాడదామని, నేలపట్టు పక్షులు అభయారణ్యాన్ని అందరూ సందర్శించి ప్రకృతిని ఆస్వాదించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. సోమవారం తడ మండలం పరిధిలోని నేలపట్టు పక్షుల అభయారణ్యంను కలెక్టర్ సందర్శించి పలువురు విద్యార్థినీ విద్యార్థులు, పర్యాటకులతో మాట్లాడి ఏర్పాట్ల వివరాలు వారి అనుభూతి అడిగి తెలుసుకున్నారు. పలువురు ఏర్పాట్లపై వారి ఆనందాన్ని వ్యక్త పరిచారు. కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పులికాట్ సరస్సు నందు పెలికాన్ పక్షులు చేపలను ఆహారంగా తీసుకొని వాటి సంతతిని పెంపొందించుకొని తిరిగి వాటి సొంత ప్రాంతానికి వెళ్తాయని తెలిపారు. ఈ పులికాట్ పర్యావరణం ఒక విలక్షణమైనటువంటి ఎకలాజికల్ సిస్టమ్ కలిగి ఉంటుందని తెలిపారు. ఈ సరస్సు పర్యావరణం సమతుల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని ప్లాస్టిక్ వాడకాన్ని ఈ పరిసర ప్రాంతాల్లో వినియోగించరాదని కోరారు పర్యాటకుల సందర్శనార్థం వారికి గైడ్లను ఏర్పాటు చేయడంతో పాటు తగినంత భద్రతా ఏర్పాటు మౌలిక వసతులు ఏర్పాట్లు కల్పించడం జరిగింది అని తెలువుతూ ఈ పక్షుల పండుగ మూడవ రోజున కూడా ఇంత అశేష జనసందోహం వచ్చి ప్రకృతిని ఆస్వాదించడం ఎంతో మంచి అనుభూతిని వారికి కల్పిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ బైనాక్యులర్ తో పక్షులని వీక్షించారు. అంతకుమునుపు సూళ్ళూరుపేట ఎంఎల్ఏ నెలవల విజయశ్రీ నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రాన్ని సందర్శించి పర్యాటకులతో మాట్లాడారు. నేలపట్టు పక్షుల పండుగకు స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పర్యావరణ విజ్ఞాన కేంద్రం నందు పాల్గొని అక్కడకు వచ్చినటువంటి సందర్శకులతో మాట్లాడుతూ ఇలాంటి ఫ్లెమింగో ఫెస్టివల్ ఏర్పాటు చేయడం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమం గత నాలుగు సంవత్సరాలుగా చేయలేకపోయారని రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఈ ఫ్లెమింగో ఫెస్టివల్ రాష్ట్ర పండగల ఘనంగా నిర్వహించాలని సూచించారని తెలిపారు అందుకే ఈ సంవత్సరం ఈ పక్షుల పండుగ నిర్వహిస్తున్నామని తెలిపారు ఇంక మీదట ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని తెలిపారు ఇందుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి కి జిల్లా కలెక్టర్ కి అందరికీ ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రంను పలు కళాశాలలో పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పర్యాటకులు ప్రజలు పెద్ద ఎత్తున నేలపట్టు నందలి ఫెలికాన్ తదితర విలక్షణ పక్షులను వీక్షించేందుకు నేలపట్టుకు తరలివచ్చి వారి అనుభూతిని పంచుకున్నారు. పలువురు మాట్లాడుతూ అక్కడ ఏర్పాటు చేసిన ఆట పరికరములతో ఆటలు, ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకించి, పర్యావరణ విజ్ఞాన కేంద్రములో ఫోటో ఎగ్జిబిషన్ ను విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, యువత, ప్రజలు అందరూ కలసి ఉత్సాహంగా పాల్గొని పక్షులను వీక్షించుటకు బారులు తీరారు. నేలపట్టు ప్రాంతం నందు వున్న విదేశాల నుండి వచ్చు రకరకాల పక్షులను చూసేందుకు తిరుపతి నెల్లూరు జిల్లాల నుండి ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి వచ్చారు.



## విద్యా, వైద్య రంగాలకు కృషి : మంత్రి దామోదర రాజనర్సింహ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి; రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గం లోని మునిపల్లి, రాయికోడు మండలాలలో పర్యటన. మునిపల్లి మండలం బుదేరా గ్రామంలోనీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ అండ్ పిజి కాలేజ్ ఫర్ ఉమెన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల లను పరిశీలించారు. కళాశాలలో జరుగుతున్న అదనపు తరగతుల భవన నిర్మాణాలను, డ్రైనేజీ వ్యవస్థను, క్రీడా మైదాన నిర్మాణ పనులను, కళాశాల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను, అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. అనంతరం, తాటిపల్లి గ్రామంలోనీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను పరిశీలించారు.
కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులతో పాఠశాల అభివృఎద్ధిపై చర్చించారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను సిఎస్ఆర్ నిధులతో చేపడతామన్నారు.
కేజీబీవీ పాఠశాలలో వంటగదిని పరిశీలించారు. పాఠశాల విద్యార్థులకు విశాలమైన డైనింగ్ హాల్ నిర్మాణం, డిజిటల్ క్లాస్ రూమ్ లో ఏర్పాటు, ఆర్ ఓ ప్లాంట్ , అదనపు తరగతి గదుల నిర్మాణం, పేరెంట్స్ వెయిటింగ్ హాల్ నిర్మాణ పనులను సిఎస్ఆర్ ఫండ్స్‌తో చేపడుతామన్నారు దామోదర్ రాజనర్సింహ. రాయికోడు మండలంలోని నూతనంగా ఏర్పాటుచేసిన అక్షయ హాస్పిటల్‌ను మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు.
ఆందోల్ నియోజకవర్గం లో విద్య, వైద్య రంగాల బలోపేతానికి అధిక ప్రాధాన్యత. నియోజకవర్గంలో బాలికల విద్య ప్రోత్సాహానికి చర్యలు చేపట్టామని మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.

# దావోస్‌లో సీఎం రేవంత్ బిజీ బీజీ

- మీట్ అండ్ గ్రీట్‌లో పాల్గొన్న సీఎం
- తెలంగాణ ఔన్నత్యాన్ని భావితరాలకు తెలియజేయాలి
- తెలంగాణ ఎన్నారైలు రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- రాష్ట్రంలో ఐటీరంగం అభివృద్ధి గురించి వివరించిన ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు





తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ కల్చరల్ సొసైటీ(సింగపూర్) ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం సింగపూర్లోని వన్ వరల్డ్ ఇంటర్నేషనల్స్కూల్ ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంతడ్డి విచ్చేశారు. ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస రెడ్డి, డీసీసీ ప్రెసిడెంట్ రోహిణ్ కుమార్ రెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ కుందూరు, తెలంగాణ కల్చరల్ సొసైటీ(సింగపూర్) వ్యవస్థాపక అధ్యక్షులు బండ మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని సింగపూర్ తెలుగు ప్రజల సమక్షంలో ఆహ్వానించారు. ముందుగా సీఎం రేవంత్ రెడ్డి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారుల నృఎత్య ప్రదర్శనతో, స్వాగత గీతంతో ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో పలు రంగాలలో చేస్తున్న అభివృఎద్ధిని, తెలంగాణ ఔన్నత్యాన్ని భావితరాలకు అందించే ప్రణాళికను, ప్రపంచ దేశాలు రాష్ట్రం వైపు తలెత్తి చూసే సమయం ఆసన్నమైందని తెలిపారు. దానికి విదేశాలలో నివసిస్తున్న తెలంగాణ, తెలుగు ప్రజల సహాయ సహకారాలు ఉండాలని చెప్పారు. ఆ తర్వాత ఐటీ మంత్రి శ్రీధర్ బాబు డిజిటల్ రంగంలో చేస్తున్న అభివృద్ధిని వివరించారు.సీఎం రేవంత్కు ఘనంగా సత్కారం : ముఖ్యమంత్రి




రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, ఇతర సభ్యులు అతిథులు అందరినీ తెలంగాణ కల్చరల్ సొసైటీ(సింగపూర్) కమిటీ, సాంస్కృతిక కళాసారధి అధ్యక్షుడు కపుటూరు రత్నకుమార్, జీఐఐఎస్ ఛైర్మన్ అతుల్ తెముర్ణికల్ ఘనంగా సత్కరించారు. అంతకు ముందు తెలంగాణ కల్చరల్ సొసైటీ(సింగపూర్) అధ్యక్షులు గడప రమేశ్ స్వాగత ప్రసంగంతో తెలంగాణ కల్చరల్ సొసైటీ స్థాపన, తెలుగు సంప్రదాయాలు, ఆచారాలు, ఆధ్యాత్మిక తత్వాలను భావితరాలకు అందించే కృఎషిలో సొసైటీ నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు.
తెలంగాణ మీద ప్రేమను చూపించడానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ఇతర సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా తెలంగాణ కల్చరల్ సొసైటీ వెన్నంటి ముందుండి నడిపించి, తమ సహాయ సహకారాలను ఎల్లవేళల అందించే వ్యవస్థాపక అధ్యక్షులు బండ మాధవ రెడ్డి, పూర్వ అధ్యక్షులు నీలం మహేందర్, ఎన్ఆర్ఐ సెల్ మంద భీంరెడ్డి, జీఐఏ గ్లోబల్ ఛైర్మన్ కల్వల విశ్వేశ్వర్ రెడ్డి, జీఐఐఎస్ ఛైర్మన్ అతుల్ తెముర్ణికల్, సాంస్కృతిక కళాసారధి అధ్యక్షుడు కపుటూరు రత్నకుమార్, కార్యక్రమానికి సహకరించిన బసిక శ్రీకాంత్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. 2025 క్యాలెండర్( సింగపూర్ కాలమానం ప్రకారం)ను అందరికీ పంపిణీ చేశారు. అనంతరం మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేశారు.

## ప్రజాస్వామ్యానికి మూల స్తంభం మీడియా

**తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రజాస్వామ్యంలో అత్యంత ప్రాధాన్యం గల వ్యవస్థ మీడియా రంగం అని.. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రజాస్వామ్యానికి మూలస్తంభం మీడియా అని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. ప్రజలకు,పాలకులకు వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారం అందించడం గొప్ప విషయం అన్నారు. పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా మీడియా రంగంలో వస్తున్న మార్పులను అందిపుచ్చుకొని రిపోర్టర్లు పనిచేయడం ప్రశంసనీయమన్నారు. కాలంతో పోటీపడి క్షణం క్షణం.. నిమిషం నిమిషం సమాజాన్ని జాగ్రత్త పరుస్తున్న మీడియా రంగానికి ప్రతి ఒక్కరూ రుణపడి ఉంటారన్నారు. సోమవారం రాజ్ భవన్ లో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ 2025 డైరీ ని గవర్నర్ ఆవిష్కరించారు. అనంతరం జర్నలిస్టు స్టేట్ కమిటీతో ప్రత్యేకంగా మాట్లాడారు. అత్యాధునిక టెక్నాలజీని అందుకొని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాను దాటేసి డిజిటల్ రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులను అభినందించారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా సమాజ సేవలో నిరంతరం పనిచేస్తున్న విలేకరులు ఆదర్శప్రాయులని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పేరుపేరునా అందరినీ పలకరించి, మీడియా రంగం లో వస్తున్న మార్పులు.. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పగుడాకుల బాలస్వామి, జాట్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్ పరిగి బిజెపి పట్టణ నాయకులు వార్ల ఆంజనేయులు జూలూరి రమేష్, నాయకులు చిలుకూరి అఖిలేష్, అశోక్ ,అనిల్ ,మోహన్, తిరుమలేష్, గిరిధర చారి, కిషోర్, సత్యం, దుర్గాప్రసాద్ , రామ్మోహన్ రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## దావోస్ సదస్సుకు చంద్రబాబు, రేవంత్ ఎయిర్‌పోర్టులో కలుసుకున్న సీఎంలు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: దావోస్లో ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన తెలుగు రాష్ట్రాల సీఎంలు స్విట్జర్లాండ్లోని జ్యూరిచ్ ఎయిర్పోర్టులో కలుసుకున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంతడ్డి అక్కడ కాసేపు ముచ్చటించుకున్నారు. రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ పెట్టుబడులపై ముఖ్యమంత్రుల మధ్య చర్చ జరిగింది. రేవంత్‌రెడ్డి వెంట తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు ఉన్నారు. మరోవైపు జ్యూరిచ్ చేరుకున్న సీఎం చంద్రబాబు బృందానికి ఎయిర్పోర్టులో యూరప్ తెదేపా ఫోరం సభ్యులు, ఎన్ఆర్ఐలు ఘనస్వాగతం పలికారు. చంద్రబాబు వెంట కేంద్రమంత్రి రామ్మోహన్నాయుడు, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, అధికారులు ఉన్నారు. చంద్రబాబు, లోకేశ్తో ఎన్ఆర్ఐ తెదేపా నేతలు ఫొటోలు దిగారు. నేడు జ్యూరిచ్లో పెట్టుబడిదారులతో సీఎం చంద్రబాబు బృందం సమావేశం కానుంది.

# మార్చి నుంచి నైని బ్లాక్‌లో బొగ్గు ఉత్పత్తి


- గత సంవత్సరం జూలై 24న జరిగిన చర్చలు ఫలించాయి
- విద్యుత్ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించేందుకు నైని బొగ్గు బ్లాక్ దగ్గరే 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టు
- అందుకు అవసరమైన స్థలాన్ని కేటాయించండి
- ఒరిస్సా సీఎం మోహన్ చరణ్ మాంజితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః నైని బొగ్గు గనుల ద్వారా ఈ సంవత్సరం మార్చి నుంచి బొగ్గు ఉత్పత్తి చేస్తామని డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఒరిస్సా రాష్ట్రంలోని కోణార్క్ లో జరుగుతున్న మూడవ జాతీయ మైనింగ్ మంత్రుల సదస్సు సందర్భంగా ఒరిస్సా రాష్ట్ర సీఎం మోహన్ చరణ్ మాంజీ తో డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ సందర్భంగా ఓ లేఖను ఆయనకు అందజేశారు. ఒరిస్సా రాష్ట్రంలోని అంగూల్ జిల్లాలో నైని బొగ్గు గనిని స్థాపించేందుకు ఒడిస్సా సీఎం కార్యాలయం నుంచి అద్భుతమైన మద్దతు అందించినందుకు రాష్ట్ర ప్రభుత్వ పక్షాన ప్రగాఢ కృతజ్ఞత తెలియజేస్తున్నానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లేఖలో పేర్కొన్నారు. గత సంవత్సరం జూలై 24న మీతో జరిగిన సమావేశాన్ని ఎప్పటికీ మర్చిపోలేను, ఆ చర్చలు ఫలవంతం అయ్యాయని తెలిపారు.
నైని క్యాప్టివ్ బ్లాక్ అయినందున బొగ్గు గని నుంచి ఉత్పత్తి చేసిన బొగ్గును తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లా జైపూర్ లోని 800 మెగావాట్ల సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కు సరఫరా చేయాలి. జైపూర్ విద్యుత్ ప్లాంట్ నైనీ గని నుంచి దాదాపు 1000 కిలోమీటర్ల దూరంలో ఉంది, లాజిస్టిక్స్ లో చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సింగరేణి ఒడిశాలోని నైనా బొగ్గు గని సమీపంలో పిట్ హెడ్ ఓవర్ ప్లాంట్ గా 1600 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని భావిస్తోంది, దీని ద్వారా ఉత్పత్తి వ్యయం తగ్గడంతో పాటు, ఉత్పత్తి అయిన బొగ్గు లాభదాయకంగా ఉపయోగించే అవకాశం ఉంటుందని భావిస్తున్నామని ఒరిస్సా సీఎంకు అందించిన లేఖలో తెలిపారు. 20వ (ఎలక్ట్రికల్ పవర్ సర్వే) నివేదిక ప్రకారం రాబోయే మూడు దశాబ్దాల పాటు థర్మల్ విద్యుత్కు భారీ డిమాండ్ ఉంటుంది. 1.5.2024 న కార్యదర్శి రాసిన లేఖ ద్వారా గనులకు దగ్గరగా కొత్త థర్మల్ విద్యుత్ ప్లాంట్లను స్థాపించాల్సిన అవసరం ఉంది. రవాణా ఖర్చును తగ్గించడం, నాణ్యమైన విద్యుత్ సరఫరా, పర్యావరణాన్ని పరిరక్షించడం వంటి అంశాల నేపథ్యంలో గని నుంచి విద్యుత్తు ఉత్పత్తి లాభదాయకంగా ఉంటుందని లేఖలో పేర్కొన్నారు. సింగరేణి అధికారుల బృందం, ఒడిస్సా అధికారుల బృఎందంతో జరిగిన చర్చల్లో భాగంగా జరపాద/తుకుడ హండప్ప/బని నాలిని సైట్లు రెండు రాష్ట్రాలకు చాలా ప్రయోజనకరమైనవి, ఇవి ఉపాధి అవకాశాలను సృష్టించడంతోపాటు సానుకూల మౌలిక సదుపాయాల అభివృద్ధిని అందిస్తాయని లేఖలో పేర్కొన్నారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని నైని బొగ్గు గని సమీపంలో సింగరేణి ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టును స్థాపించడానికి తగిన భూమిని కేటాయించేందుకు, ఏర్పాట్లచేసేందుకుకు సంబంధిత అధికారులను ఆదేశించాలని కోరుతున్నట్టు డిప్యూటీ సీఎం తన లేఖలో పేర్కొన్నారు.

## సంస్కారాన్ని నేర్పేది విద్య

**గ్రంథాలయాల్లో మహనీయుల పుస్తకాలు ఉండాలన్న మంత్రి జూపల్లి**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్లో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణ రావ్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ మధుసూదన్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. మంత్రి జూపల్లి కృష్ణా రావు మాట్లాడుతూ నేటి సమాజంలో, ప్రస్తుత పరిస్థితుల్లో సంస్కారం నేర్పేది విద్య మాత్రమే అన్నారు. గ్రంథాలయాల్లో మహనీయుల పుస్తకాలు ఉండాలన్నారు. అభివృద్ధికి నిధులు కేటాయించినప్పుడు అందులో నుండి 10% గ్రంథాలయాలకు ఉపయోగించాలన్నారు. ప్రతి గ్రామములో గ్రంథాలయాలు ఏర్పాటు దిశగా పని చేయాలన్నారు.
యువత చెడు అలవాట్లకు, మొబైల్స్‌లో సమయం వృధా చేయడం మానేసి గ్రంథాలయాల్లో పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. కోట్ల ఖర్చుతో విగ్రహాల ఏర్పాట్లపై శ్రద్ధ కన్నా విద్య పై, గ్రంథాలయాలపై శ్రద్ధ పెట్టాలన్నారు. సాంస్కృతిక శాఖ తరవున గ్రంథాలయానికి 5 లక్షలు మంజూరు చేస్తున్నట్లు అయన ప్రకటించారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ గ్రంథాలయంలో విద్యార్థులకు పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను ఏర్పాటు చేయాలన్నారు. పుస్తకాలు కొనుక్కోవడం వీలు కానీ పేద విద్యార్థులకు గ్రంథాలయాలు ఆసరాగా ఉండాలన్నారు. వర్తమాన అంశాలపై గ్రంథాలయంలో విద్యార్థులకు లెక్చర్లు ఏర్పటు చేయాలన్నారు.

## బీసీలు కేవలం ఓటు బ్యాంకేనా..?
# మనది ప్రజాస్వామ్య దేశమేనా?


- రాజ్యాధికారంలో వాటా ఎందుకు ఇవ్వరు
- దేశానికి స్వాతంత్రం వచ్చి 7 దశాబ్దాలు గడిచినా..విద్య, ఉద్యోగ, రాజకీయ, పారిశ్రామిక రంగాల్లో తీవ్ర అన్యాయం
- దేశంలో 70 ఓట్లకు పైగా ఉన్న బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఉండదా?
- ఫిబ్రవరి 6న ఛలో ఢిల్లీ..ఓబీసీ జాతీయ సెమినార్లు
- చట్టసభల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరోప్రతినిధిః దేశానికి స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచిపోయినా..బీసీలకు రాజ్యాధికారంలో వాటా ఎందుకు కల్పించడం లేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. దేశంలో 70 కోట్లకు పైగా ఉన్న బీసీలకు ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం మన దౌర్భాగ్యం అన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే పరిగణిస్తున్న రాజకీయ పార్టీలకు త్వరలో గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. బి.సి లకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి డిమాండ్ చేస్తూ ఓబీసీ జాతీయ సెమినార్లు జరపాలని ఫిబ్రవరి 6 మరియు 7న చలో ఢిల్లీ కార్యక్రమం ఏర్పాటు చేసి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, ఒరిస్సా రాష్ట్రాల నుండి పెద్ద యెత్తున పోల్గొంటారని తెలిపారు. ఈ ఛలో ఢిల్లీ కార్యక్రమానికి సంబందించిన వాల్ పోస్టర్ ను సోమవారం కాచిగూడలోని హోటల్ అభినందన్లో ఆర్. కృఎష్ణయ్య విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి బోను దుర్గా నరేశ్, గుజ్జ కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సెమినార్ లో వివిద పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు బి సి లను ఓటు బ్యాంకు గా వాడుకుంటున్నారు. రాజ్యాధికారంలో వాట ఇవ్వకుండా 75 సం.లుగా అన్యాయం చేస్తూన్నారు. జెండాలు మోసుకుంటు, జిందాబాద్ ల నినాదాలు ఇస్తూ బిసిలను వాడుకుంటున్నారని అన్నారు. బిజెపి పార్టీ బీసీ వర్గానికి చెందిన నరేంద్ర మోడీని ప్రధానమంత్రిగా చేశారు. ఇటీవల నలుగురు గవర్నర్లు బి.సి వర్గానికి చెందిన వారిని నియమించారు. జాతీయ బీసీ కమిషన్ కు రాజ్యాంగ బద్ధమైన హోదా ఇచ్చారు. కేంద్రంలో బి.సి రిజర్వేషన్లను వర్గీకరించడానికి కమిషన్ ను నియమించాలి. ఇంకా మిగిలింది బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీలకు సామాజిక న్యాయం కల్పించామన్నారు. కేంద్రంలో బి.సి.లకు ప్రత్యక మంత్రిత్వ శాఖ పెట్టాలి అని డిమాండ్ చేశారు. మనది ప్రజాస్వామ్య దేశం. ఈ దేశం లో ని ప్రతి కులానికి, సామాజిక వర్గానికి వారి వారి జనాభా ప్రకారం విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో ప్రాతినిధ్యం కల్పించడం ప్రజాస్వామ్య మౌలిక లక్షణం. బీసీలకు విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించారు. కానీ రాజకీయ రంగంలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించలేదు. రాజ్యాంగ రచన సమయంలోనే బి.సి లకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి. కానీ కల్పించలకుండ అన్యాయ చేశారు. 75 సంవత్సరాల కాలంలో 121 సార్లు రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో పెట్టారు కానీ బీసీలకు రాజ్యాధికారం లో వాటా కల్పించడానికి పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టలేదన్నారు. ఇప్పటికైనా బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలు నందగోపాల్, రఘుపతి, సుగుణ, మోడీ, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎం రాములుపై దాడి చేసిన దుండగులను శిక్షించాలి

**టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని రాష్ట్రంలోని ఉపాధ్యాయ సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా హైదరాబాద్ జిల్లాలోని గవర్నమెంట్ హై స్కూల్ చాదర్ఘాట్ లో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి పాఠశాల ముందు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న కంబాలపల్లి రాములు పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడి జరిగిన తర్వాత విద్యాశాఖ గాని , పోలీసులు గాని సరైన పద్ధతిలో స్పందించకపోవడం సరైనది కాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులకు రక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలను , ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు ఏం ప్రకాష్ రావు టి పి టి ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పి వెంకట ప్రసాద్ వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పాఠశాల హెడ్ మాస్టర్ ఉపాధ్యాయ బృఎందం పాల్గొన్నారు.

## లక్ష డప్పులు... వేల గొంతులు

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ తో కలిసి హన్మకొండ వేయి స్తంభాల గుడిలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం డప్పు వాయిద్యాలతో, కళాకారులతో కలిసి సకల జనుల సంఘీభావ ర్యాలీలో వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, గాయకులు మిట్టపల్లి సురేందర్, ఏపూరి సోమన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 26 నుండి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు

- త్వరలో నల్గొండ జిల్లాలో 900 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు
- రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నల్గొండ జిల్లా, కనగల్ మండలం, ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని రాష్ట్ర రోడ్లు ,భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన దర్వేశిపురం రేణుక ఎల్లమ్మ దేవాలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాలకవర్గం చైర్మన్, డైరెక్టర్లు వారికి లభించిన పదవిని పదవిగా కాకుండా బాధ్యతగా పనిచేయాలని, దేవునికి సేవ చేస్తూనే భక్తులకు సౌకర్యాలు కల్పించాలని, పాలకవర్గం దేవునికి భక్తులకు అనుసంధానంగా ఉండాలని, దేవాలయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. దేవాలయానికి నల్గొండ నుండే కాకుండా, హైదరాబాద్ నుండి కూడా భక్తులు వచ్చే విధంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రేణుక ఎల్లమ్మ దేవాలయం అభివృద్ధిలో భాగంగా 15 రోజుల్లో చుట్టుపక్కల అంతర్గత రహదారులు మంజూరు చేయడమే కాకుండా పూర్తి చేస్తామని తెలిపారు. దేవాలయ ఫంక్షన్ హాల్ కళ్యాణ మండపం ఎత్తు పెంచేలా కృషి చేస్తామని, దేవాలయ సౌకర్యాల కోసం 4 కోట్ల బడ్జెట్ అవుతుందని , ఇందుకు ప్రభుత్వం తో పాటు , పాలకవర్గ సభ్యులు సైతం ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని కోరారు. కనగల్ మండలం లో రహదారుల అభివృఎద్ధికి గాను రోడ్లు, భవనాల శాఖ ద్వారా సుమారు 100 కోట్ల రూపాయలను ఇది వరకే మంజూరు చేసామని,దోరేపల్లి నుండి పగిడిమర్రి, గుర్రంపల్లి వరకు 50 కోట్లు, పగిడిమర్రి నుండి సోమన్నవాగు ,సాగర్ రోడ్డు వరకు 40 కోట్లు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈనెల 26 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అందరికీ అందజేస్తామని మంత్రి తెలిపారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధుల తో మాట్లాడుతూ అర్వపల్లి –దానం చెర్ల రహదారిపై అర్వపల్లి వద్ద ఫ్లైఓవర్ కోసం భూములు పోతున్నాయని అపోహలను సృష్టిస్తున్నారని ,ఇది ఎంత మాత్రం నిజం కాదని తెలిపారు. కనగల్ జంక్షన్ అభివృద్ధి చేసినట్లుగానే అర్వ పల్లి జంక్షన్ వద్ద ప్రమాదాల నివారణకు జంక్షన్ అభివృద్ధి పనులు మాత్రమే చేపట్టేందుకు సర్వే నిర్వహిస్తున్నామని, అక్కడ ఎలాంటి ఫ్లై ఓవర్ నిర్మాణం జరగడంలేదని, ఇందుకోసం ప్రజలకు సంబంధించి ఒక్క ఇంచు భూమిని కూడా తీసుకోవటం లేదని మంత్రి స్పష్టం చేశారు.

సువిశాల భారతం విభిన్న సంస్కృతులు, సాంప్రదాయాల సమ్మేళనం, భిన్నత్వంలో ఏకత్వమే భరతమాత విలక్షణత. భాషలు, యాసలు, కులమతాలు, జీవన విధానాలు, సామాజిక ఒడుదుడుకులు, సంస్కృతికి విలక్షణతలు వేరైనా ఒకే దేశంగా సగర్వంగా నిలబడిన ప్రపంచంలోనే అత్యంత పెద్ద ప్రజాస్వామిక దేశం నా సుందర హిందూస్థానం. బ్రిటీష్ వలస పాలన నుంచి 1947లో విముక్తమై, స్వతంత్ర భారతంగా ఊపిరి పీల్చుకున్న సమయంలో నాడు 565 రాజరిక రాష్ట్రాలు లేదా ప్రిన్స్లీ స్టేట్స్తో పాటు 14 రాష్ట్రాలు, 7 ప్రావిన్సులు, 6 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉండేవి. నేటి భారత దేశం 28 రాష్ట్రాలు, 8 కేంద్రకాల్తో ప్రాంతాలుగా తన మనుగడను కొనసాగిస్తున్నది. గత 78 ఏండ్లలో సమయానుకూలంగా, స్థానిక అవసరాలు, భాష ప్రాతిపదికలు, పాలన సౌలభ్యాలు, ప్రజా భిప్రాయాలను బట్టి ప్రిన్స్లీ స్టేట్స్, ప్రావిన్సులను విలీనం చేసుకొని, మరో 14 రాష్ట్రాలు, రెండు కేంద్రకాలకి ప్రాంతాలుగా విభజించడం లేదా విస్తరించడం జరిగింది. ఇదే క్రమంలో 21 జనవరి 1972న ఈశాన్య ప్రాంతాలైన త్రిపుర, మణిపూర్, మేఘాలయాలను రాష్ట్రాలుగా ఏర్పాటు చేయడానికి "ఈశాన్య ప్రాంతాల పునర్వ్యవస్థీకరణ చట్టం, 1971" చేయడం, 27వ రాజ్యాంగ సవరణ చేయడంతో ఈ మూడు రాష్ట్రాలు ఆవిర్భవించాయి. 1947లో మహారాజా ఆఫ్ మణిపూర్ పాలనలో ఉన్న మణిపూర్, స్వతంత్రం రాగానే భారత్లో విలీనం కావడానికి అంగీకరించడం, 1948లో రాజ్యాంగ

## ఈశాన్య భారతంలో మూడు రాష్ట్రాల అవతరణ !

రాచరికంలో ఏలుబడి జరిగి, 1949లో భారత్లో విలీనం అయ్యింది. 1956లో కేంద్ర పాలిట ప్రాంతంగా గుర్తించబడి, 1972లో ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయబడింది. ఇంఫాల్ రాజధానిగా 37.56 లక్షల జనాభా కలిగిన మణిపూర్ నేడు కొండ ప్రాంత కుకీలు, లోయ ప్రాంత మైథీల మధ్య విభేదాలతో ఉద్రిక్తతల నడుమ ఒకే రాష్ట్రంగా కొనసాగుతున్నది. తనకంటూ ఒక ప్రత్యేక సంస్కృతి వారసత్వ సంపదలతో మణిపురీ నాట్యం, విలక్షణ పండుగలతో విరాజిల్లుతున్నది.

1947లో రాచరిక పాలనలో ఉన్న త్రిపుర ప్రాంతం కంచన్ ప్రభ రాణి చొరవతో 1949లో భారత్లో విలీనం అయ్యింది. ఒకప్పుడు మనీషా రాజవంశం పాలించిన త్రిపుర ప్రాంతం 1956లో కేంద్ర పాలిట ప్రాంతంగా, 1972లో రాష్ట్రంగా పునర్వ్యవస్థీకరించబడింది. అగర్తలా కేంద్రంగా పాలన కొనసాగుతున్న త్రిపుర రాష్ట్ర జనాభా నేడు దాదాపు 43 లక్షలు ఉన్నది.

1947లో మేఘాలయా ప్రాంతం 'ఘోర - ఖాసీ'ల ఏలుబడిలో ఉన్నది. 1970లో ఈ ప్రాంతం అస్సాంలో భాగంగా ఉన్నప్పటికీ 1972లో ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి తన ప్రత్యేకతను నిలుపుకుంది. "మేఘాల నిలయం"గా పేరొందిన మేఘాలయా ప్రాంత సహజ ప్రకృతి అందాలు, ప్రత్యేక సాంస్కృతిక సంపదలతో తన విలక్షణతలు నిలుపుకుంటున్నది. 'స్కాట్లాండ్ ఆఫ్ ఈస్ట్'గా పిలువబడే షిల్లాంగ్ కేంద్రంగా పాలన కొనసాగుతున్న మేఘాలయాలో నేడు 39.2 లక్షల జనాభా ఉన్నది. ఈశాన్య భారతంలో ప్రకృతి అందాలు, కొండలు కోనలు, లోయల సహజ సంపదలతో విరాజిల్లుతున్న త్రిపుర, మణిపూర్, మేఘాలయా రాష్ట్రాలు 21 జనవరి 2025న తమ 53ల రాష్ట్ర అవతరణ దినోత్సవాలను ఘనంగా జరుపుకొని ఆయా ప్రాంతాల అభివృద్ధికి మరోసారి ప్రజలు పునరంకితులు కావాలని కోరుకుందాం. ఈశాన్య భారత అందాలను ఇనుమడింపజేస్తున్న ఈ రాష్ట్రాల్లో శాంతి, సంపదలు రాజ్యమేలాలని ఆశిద్దాం.

# హిందువులపై ఉగ్రబురద?

- ఏళ్లతరబడి యత్నాలు
- నాడు కసబ్.. నేడు ఇస్లాం షాజాద్
- ముంబై దాడుల్లో పాకిస్తానీ
- సైఫ్ అలీఖాన్ పై దాడిలో బంగ్లాదేశీ

**హేమసుందర్**
**సీనియర్ జర్నలిస్ట్. 94400 21108**



కాషాయ ఉగ్రవాదమన్నాడో కాంగ్రెస్ హోం మంత్రి.. హిందువులను ఉగ్రవాదులని పదిహేనేళ్ల కింద కూసిన ఆ కాంగ్రెస్ నాయకుడి మాటలను నిజమని ప్రజలను నమ్మించడానికి విశ్వప్రయత్నాలు జరుగుతున్నాయి. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే అన్యమతస్తులను హిందూ పేర్లతో ప్రచారం చేసి హిందువులు ఉగ్రవాదులని, అసాంఘిక శక్తులని చూపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొండొకచో, పనికిమాలిన మీడియా అందుకు సహకరిస్తోంది. దేశాన్ని కుదిపేసిన 26/11 ముంబై ఉగ్రదాడులు, తాజాగా బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్పై దాడిలో నిందితులను హిందువుగా చూపేందుకు ప్రయత్నించినా, వారు విదేశీ ముస్లింలుగా వెల్లడయింది.

**విజయ్ దాస్గా ఇస్లాం షాజాద్**

బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ అలీఖాన్పై ఈనెల 16న అర్ధరాత్రి అగంతకుడు కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన సైఫ్ను వెంటనే నగరంలోని లీలావతి ఆసుపత్రికి తరలించి వైద్యసేవలం దించడంతో ప్రాణాపాయ తప్పింది. 12 అంతస్తులో సీసీ కెమెరాల నిఘాలో భారీ భద్రత మధ్య ఉండే సినీనటుడిపై జరిగిన దాడిని రాజకీయంగా వాడుకునేందుకు మహారాష్ట్రలోని విపక్షాలు ప్రయత్నించాయి. ఈ ఘటనను సీరియస్గా తీసుకున్న పోలీసులు దాడికి పాల్పడిన నిందితుడిని ముంబై పోలీసులు ఆదివారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. నిందితుడు విజయ్ దాస్గా పోలీసులు గుర్తించారు. పోలీసుల విచారణలో విజయ్దాస్ పెట్టుడు పేరని, అసలు పేరు మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షాజాద్ అని వెల్లడైంది. పశ్చిమ బెంగాల్ నుంచి వచ్చి నట్లు చెబుతున్నా, బంగ్లా దేశీయుడని జోన్- డిప్యూటీ పోలీస్ కమిషనర్ దీక్షిత్ గెడమ్ పేర్కొన్నారు. షెహజాద్ 4 నెలల క్రితమే ముంబైకి వచ్చాడని, నగరంపరిసర ప్రాంతాల్లోనే నివసిస్తూ చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తున్నాడని చెప్పారు. అతను ఓ రెస్టారెంట్ లో వెయిటర్ గా పని చేస్తున్నాడన్నారు.

**ఆర్ఎస్ఎస్పై దుష్ప్రచారం**

బాలీవుడ్ నటుడిపై దుండగుడి దాడిని కూడా హిందువులపై రుద్దేందుకు సోషల్ మీడియాలో ప్రయత్నించారు. దుండగుడు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్తో సంబంధం కలిగి ఉన్నాడన్న ప్రచారం సాగింది. 'ముస్లిం బాలీవుడ్ నటుడు, సైఫ్ అలీ ఖాన్ను ఆర్ఎస్ఎస్ సభ్యుడు 6 సార్లు కత్తితో పొడిచాడు. అతను ఆసుపత్రిలో చేరాడు. భారతదేశంలో ముస్లింల పరిస్థితి!' అంటూ ఫేస్బుక్లో పోస్టు చేశారు. ఈ పోస్టు సైఫ్ అలీ ఖాన్ ఫోటోతో పాటు కొందరు వ్యక్తులు కుంకుమపువ్వు ధరించి, కత్తులు పట్టుకుని ఉన్న చిత్రంతో షేర్ చేశారు. ఫ్యాక్ట్ చెక్లో ఇది అవాస్తవమని వెల్లడైంది.

2008 నాటి ముంబై దాడులను హిందూ ఉగ్రదాడిగా చిత్రీకరించేందుకు లష్కరే తొయిబా కుట్ర పన్నిందని ముంబై మాజీ పోలీసు కమిషన్ రాకేశ్ మరియా వెల్లడిరచారు. 26/11 ముంబై ఉగ్రదాడిని హిందూ ఉగ్రవాద చర్యగా అభివర్ణించేందుకు పాకిస్థాన్ గూఢచార సంస్థ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ) కుట్రను ఆయన రాసిన 'లెట్ మీ సే ఇట్ నౌ' అనే పుస్తకంలో పొందుపర్చారు. హిందువులను ఉగ్రవాదులుగా చూపేందుకు లష్కరే తొయిబా కుట్రను వివరించారు. పాకిస్తాన్కు చెందిన మహ్మద్ అజ్మల్ అమీర్ కసబ్కు బెంగళూరులోని అరుణోదయ డిగ్రీ కళాశాల విద్యార్థిగా పేర్కొంటూ ఓ గుర్తింపు కార్డు సృష్టించారు. బెంగళూరుకు చెందిన దినేష్ చౌదరి కుమారుడు సమీర్ చౌదరిగా గుర్తింపు కార్డుల్లో పేర్కొన్నారు. ముంబై పేలుళ్ల తర్వాత భుజాన బ్యాగ్తో తుపాకీ పట్టుకున్న కసబ్ చేతికి ఎర్రదారం కనిపించేలా ఉన్న ఒక ఫొటో వెలుగులోకి తెచ్చారు. లష్కరే తోయిబా పథకం సఫలమై ఉంటే, కసబ్ను హిందువుగా పేర్కొంటూ మీడియా బురద జల్లేదని ఆ పోలీస్ అధికారి పేర్కొన్నారు. కసబ్, తోటి రిక్రూట్ ఇస్మాయిల్ ఖాన్తో కలిసి ముంబై దాడుల్లో 72 మందిని హతమార్చాడు. కసబ్ సజీవంగా దొరకడంతో అసలు విషయాలు వెలుగు చూసినట్టుగా ఆయన చెప్పారు.

కసబ్ ఉదంతంలో ఓ వాస్తవం వెల్లడైంది. భారతదేశంలో ముస్లింలకు నమాజ్ చేయడానికి అనుమతి లేదన్న ప్రచారం కసబ్ నమ్మాడు. భారత్లో మసీదులకు అధికారులు తాళాలు వేశారని భావనలో ఉన్నాడు. అదే విషయాన్ని నాటి ముంబై పోలీసు కమిషన్ రాకేశ్ మరియాతో చెప్పాడు. దీంతో కసబ్ను సమీపంలోని మసీదుకు తీసుకెళ్లమని విచారణ అధికారి రమేష్ మహాలేకు చెప్పారు. ఆ మసీదులో కసబ్ నమాజ్ కూడా చేశాడు.

**కాంగ్రెస్ దుష్ప్రచారం**

తొలినుంచి హిందూ వ్యతిరేకత కనబర్చే కాంగ్రెస్ పార్టీ ప్రతి అంశాన్నీ అందుకు వాడుకోవాలని ప్రయత్నించింది. 2010 ఆగస్టు 25న నిర్వహించిన డీజీపీలు, ఐజీపీల వార్షిక సదస్సులో నాటి కేంద్ర హోంమంత్రి చిదంబరం మాట్లాడుతూ 'కాషాయ ఉగ్రవాదం' పదాన్ని వాడారు. గతంలో జరిగిన అనేక బాంబు పేలుళ్లలో 'కాషాయ ఉగ్రవాదం' ప్రమేయం ఉందన్నారు. దీనిపై పార్లమెంట్లో శివసేన నాయకుడు మనోహర్ జోషి నిలదీశారు. చిదంబరం తర్వాత కేంద్ర హోంమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సుశీల్ కుమార్ షిండే 'కాషాయ ఉగ్రవాదం' అంటూ కూశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్లు "కాషాయ ఉగ్రవాదాన్ని" వ్యాప్తి చేయడానికి "ఉగ్ర వాద శిక్షణ" శిబిరాలను నిర్వహిస్తున్నాయని ఆరోపించాడు. దీనిపై దేశవ్యాప్తంగా హిందువుల నుంచి ఆగ్రహం వ్యక్తమవడంతో చివరికి క్షమాపణ చెప్పాడు. హిందువుల ఆగ్రహాన్ని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ వివరణ ఇచ్చే ప్రయత్నం చేసింది. చిదంబరం, షిండేల వ్యాఖ్యలు పార్టీకి సంబంధం లేవని చెప్పుకునేందుకు తంటాలు పడిరది. కాషాయరంగు స్వాతంత్రోద్యమంతో ముడిపడి ఉందని, ఉగ్ర వాదానికి రంగుతో సంబంధం లేదని నాటి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మీడియా సెల్ హెడ్ జనార్ధన్ ద్వివేది వివరణ ఇచ్చుకున్నారు. నాటి కాంగ్రెస్ నేతల 'కాషాయ ఉగ్రవాదం'పై నేటికీ ప్రధాని మోదీ, ఇతర బీజేపీ నేతలు సందర్భం వచ్చిన ప్రతిసారీ విమర్శలు చేస్తూనే ఉన్నారు. హిందూద్వేషం వెళ్లగక్కడంలో కమ్యూనిస్టులూ తక్కు వేం కాదు. కేరళలోని అయ్యప్ప స్వామి ఆలయంలో బలవంతంగా మహిళలను పంపే ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ హిందువులు ఆందోళన చేశారు. అధిక సంఖ్యలో మహిళలు ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా నాటి కేరళ మంత్రి, సీపీఎం నాయకుడు థామస్ ఐజాక్ అయ్యప్ప భక్తులందరినీ ఉగ్రవాదులుగా అభివర్ణిస్తూ ట్వీట్ చేశారు.

**మీడియాదీ అదే ధోరణి..**

నటుడు సైఫ్ అలీఖాన్పై దాడి చేసిన వాడు బంగ్లాదేశీయుడని, అతని పేరు మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షాజాద్ అని పోలీసు అధికారులు స్పష్టం చేసిన తర్వాత కూడా, విజయ్ దాస్గా వామపక్ష పత్రికల్లో వార్తల్లో కనిపిస్తోంది. బంగ్లాదేశీయుడిగా గుర్తించామన్న మాటే ఆ వార్తల్లో లేకపోవడం వారి దృష్టిలోపానికి నిదర్శనం. సైఫ్పై దాడికి పాల్పడిన వ్యక్తి తరపున వాదించడానికి వచ్చిన న్యాయవాదుల వ్యవహారంపైనా నేషనల్ మీడియాలో వచ్చిన వార్తలు ఆసక్తికరంగా ఉన్నాయి. ఐదారు నెలల కిందటే ముంబై వచ్చాడని, చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తున్నాడని పోలీసులు చెబుతుంటే, ఆ నిందితుడి తరపున వాదించడానికి ఇద్దరు లాయర్లు పోటీపడడం విచిత్రంగా కనిపించింది. నిందితుడి తరపున తాను వాదిస్తానని ఒక లాయర్ చెబితే, వకల్తానామా తాను తీసుకుంటానంటూ మరో లాయర్ వచ్చాడు. నిరుపేదల తరపున ఉచిత న్యాయసాయం అందించేందుకు ఓ ప్రక్రియ ఉంది. కానీ, వారిద్దరూ వాదిస్తామంటూ వాదించుకుంటుంటే, బాంద్రా మేజిస్ట్రేట్ ఇద్దరికీ అవకాశమిచ్చినట్లు హిందూస్థాన్ టైమ్స్ పేర్కొంది. కాగా, దాడికి పాల్పడిన షాజాద్ బంగ్లాదేశ్లో జాతీయ స్థాయి రెజ్లర్ పోటీల్లో పాల్గొన్నట్లు పోలీసుల మాట!

# చేనేత శంఖారావంవైపు అడుగులు

- చేనేత కులాలన్నీ ఏకమవుతున్న వేళ
- ఉద్యమిస్తున్న చేనేత కులాలు
- చేనేత వర్గాలు రాజకీయంగా బలపడేయత్నాలు
- చేనేత వర్గాల యువతకు ప్రాధాన్యం
- ఫిబ్రవరి 2న గన్నవరంలో చేనేత కులాల సమావేశం



**- శిరందాసు నాగార్జున,**
**సీనియర్ జర్నలిస్ట్- 9440222914**

చేనేత వర్గానికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉన్నప్పటికీ, రాజకీయంగా తగిన ప్రాధాన్యత లేదు. రాష్ట్రంలో వ్యవసాయం తరువాత అత్యధిక మంది చేనేత, దాని అనుబంధ రంగాలపైనే ఆధారపడి జీవిస్తున్నారు. రాజకీయంగా బలపడటం కోసం, శాసనసభా స్థానాల్లో తమ వాటా కోసం రాష్ట్రంలోని చేనేత కులాలు ఏకమవుతున్నాయి. దేశంలో తరతరాలుగా చేనేత వృత్తిపైనే జీవించే కులాలు అనేకం ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి పద్మశాలి, దేవాంగ, జాండ్ర, పట్టుసాలి, తొగటవీరక్షత్రియ, స్వకులశాలి, కుర్మినసెట్టి (కుర్ణి) (నెస్సి), సేనాపతులు, కైకాల, కర్ణభక్తులు,కరికాల భక్తులు, సాధనా సూరులు, బావసార క్షత్రియ, ఖత్రి, నీలి, నీలకంఠి, కోస్టి, ముదలియార్ మొత్తం 18 చేనేత కులాలు ఆంధ్రప్రదేశ్లో ఉన్నాయి. ఇవి అంత్యంత వెనుకబడిన కులాల(ఎంబీసీ) జాబితాలో ఉన్నాయి. జాతీయ స్థాయిలో చేనేత పరిశ్రమ ప్రాధాన్యతను గుర్తించి ప్రతి ఏడాది ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం (నేషనల్ హ్యాండ్లూమ్-డే) నిర్వహించాలని 2015లో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇంతటి ప్రాశస్త్యం కలిగిన ఈ రంగానికి చెందిన కులాల నుంచి రాష్ట్ర శాసనసభలో ఒక్కరు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గత శాసనసభలో ఆ ఒక్కరు కూడా లేరు. చేనేత కులాల మధ్య ఐక్యత లేకపోవడం, నాయకత్వం లోపమే దీనికి ప్రధాన కారణం. ఇతర కులాలు, రంగాల నుంచి శాసనసభ్యులుగా ఎన్నికవుతున్నారు. మంత్రులు అవుతున్నారు. ఆయా రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అయితే, చేనేత రంగం విషయానికి వచ్చేసరికి రాష్ట్ర జనాభాలో దాదాపు 13 శాతం మంది ఉన్నా, రాజకీయ పార్టీలు వారికి ప్రాధాన్యత ఇవ్వడంలేదు. రాష్ట్రంలోని 175 మంది శాసనసభ్యుల్లో చేనేత కులాల నుంచి ఒక్కరంటే ఒక్కరే కదిరి శాసనసభ్యుడు కందికుంట వెంకట ప్రసాద్ ఉన్నారు. ఈ రంగానికి చెందినవారికి మంత్రి పదవి కూడా ఇవ్వలేదు.

ప్రభుత్వ వద్ద అందుబాటులో ఉన్న లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్లో 1,77,447 మంది చేనేత కార్మికులు ఉన్నారు. ప్రస్తుతం మూడు లక్షల మంది ప్రత్యక్షంగా, 8 లక్షల మంది పరోక్షంగా ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. దీర్ఘకాలంగా చేనేత కులాలకు చెందిన వారికి మంత్రి పదవి ఇవ్వకపోవడం వల్ల వారి సమస్యలను ఇతర కులాలు, వృత్తులకు చెందిన మంత్రులకు చెప్పుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. వారికి ఈ రంగం పట్ల తగినంత అవగాహన లేకపోవడ వల్ల వీరి సమస్యల పరిష్కారం పట్ల వారు ఆసక్తి చూపించే అవకాశాలు తక్కువ. చేనేత వృత్తికి సంబంధించిన నూలు, సిల్క్, రంగులు, రసాయనాలు ముడిసరుకులు వంటి వాటి ధరలు, చేనేత ఉత్పత్తులు, అమ్మకాలు, ఎగుమతులు, పన్నులు, సబ్సిడీలు, ఇతర సౌకర్యాలు.... వంటి సమస్యలు సమగ్రంగా తెలుసుకోవడానికి వారికి సమయం ఉండదు. ఈ కారణంగా కూడా చేనేత సమస్యలు రోజురోజుకు పేరుకుపోతున్నాయి. ఆ సమస్యల పరిష్కారం దిశగా కూడా అడుగులు పడటంలేదు. అవగాహనా లోపం వల్ల నిజమైన చేనేత కార్మికులకు ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు అందడంలేదు. చేనేత కార్మికులకు ఏడాదికి రూ.24వేలు ఇచ్చే పథకం ఇంట్లో చేనేత మగ్గం ఉన్నవారికే వర్తిస్తుంది.

మగ్గం పట్టే ఇల్లు అద్దెకు తీసుకునే స్తోమతలేని కార్మికులు బయట షెడ్లలో నేత నేస్తారు. జీవితాంతం షెడ్లలోనే నేతనేసే కార్మికులు వేలల్లో ఉన్నారు.వాస్తవానికి ఈ పథకం వారికి వర్తించాలి. ప్రభుత్వానికి, మంత్రులకు, అధికారులకు చేనేత కార్మికుని బతుకుచిత్రం తెలియ కపోవడం ఇలా జరుగుతోంది. రాష్ట్రంలోని చేనేత కార్మికుల స్థితిగతులను, వృత్తిపరంగా వారు ఎదుర్కొనే సమస్యలను ప్రభుత్వానికి అర్థమయ్యేరీతిలో వివరించవలసి ఉంది. అందుకు చేనేత వర్గాల నుంచి, చేనేత రంగంపై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తులు నేతలుగా ఎదగవలసి ఉంది. గతంలో మాచాని సోమప్ప, ప్రగడ కోటయ్య, పుచ్చల సత్యనారాయణ, కుందా రామయ్య, అగిశం వీరప్ప, దామర్ల రమాకాంతరావు, గోలి వీరాంజనేయులు వంటివారు మరణించిన తరువాత ఈ రంగం నుంచి రాజకీయంగా నాయకత్వం లోపం కొట్టవచ్చినట్లు కనిపిస్తోంది. వారు చేనేత కార్మికుల మధ్యే తిరిగేవారు. వారికి చేనేత సమస్యలపై పూర్తి అవగాహన ఉండేది. అందువల్ల వారి హయాంలో ఈ రంగానికి ఎంతో మేలు జరిగింది. ఆ తరువాత ఈ కులాల వారు రాజకీయంగా బలహీనమవడం వల్ల చేనేత రంగానికి తీవ్ర నష్టం జరుగుతూ వస్తోంది. ఈ కులాల వారికి, కార్మికులకు న్యాయం జరగడంలేదు. చేనేత వర్గాల వారు దాదాపు 65 లక్షల మంది, అంటే రాష్ట్ర జనాభాలో 12శాతం మంది ఉన్నా ఒక్క మంత్రి పదవి కూడా లేదు. చేనేత మంత్రిత్వ శాఖ ఈ వృత్తి గురించి తెలియని, మరోకులం వారు నిర్వహించడం వల్ల వారి కి చేనేత సమస్యలపై అవగాహన ఉండదు. నేరుగా చేనేత రంగంతో సంబంధం ఉన్న, చేనేతవృత్తి, ఆ రంగంలోని సమస్యలపై పూర్తి అవగాహన ఉన్నవారు శాసనసభలో, మంత్రి మండలిలో ఉండవలసిన అవసరం ఉంది. ఆ దిశగా, రాజకీయం లక్ష్యంతో ఉద్యమించాలని చేనేత కులాల వారు నిర్ణయించుకున్నారు. అందరూ ఐక్యంగా ఉండి శాసనసభ్యులను గెలిపించుకోకపోతే పరిస్థితి ఇంకా దిగజారుతుందని గ్రహించారు. ఈ నేపథ్యంలో చేనేత కుల సంఘాల పునరేకీకరణ అవసరాన్ని గుర్తించారు. గతంలో క్రియాశీలకంగా ఉన్న కొన్ని సంఘాలు వివిధ కారణాల వల్ల ప్రస్తుతం యాక్టివ్ గా లేవు. అందువల్ల కూడా ఈ రంగానికి నష్టం జరిగింది. దాదాపు 8 ఏళ్ల క్రితం ఏర్పడిన ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళుతోంది. ఫెడరేషన్ ని బలోపేతం చేయడంతోపాటు చేనేత వర్గాలు రాజకీయంగా ఎదగడానికి ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అన్ని చేనేత కులాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. చేనేత రంగానికి ప్రసిద్ధి చెందిన గుంటూరు జిల్లా మంగళగిరిలో ఇటీవల ఫెడరేషన్ ఈ 18 కులాలలోని ముఖ్యులతో సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో చేనేత వర్గానికి చెందిన అన్ని రాజకీయ పార్టీల నేతలు, ఆయా కులాల పెద్దలు పాల్గొన్నారు. అందరూ కలసికట్టుగా రాజకీయంగా తమకు రావలసిన వాటాను రాబట్టుకోవాలన్న నిర్ణ యానికి వచ్చారు. అయితే, ఇందుకు చేనేత కులాల ఐక్యతతోపాటు యువతను ప్రోత్సహించవలసిన అవసరం ఉందని, చాలా శ్రమించవలసి ఉందని గుర్తించారు. రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేయాలని తీర్మానించారు.రాష్ట్రంలోని చేనేత కులాలతోపాటు, చేనేత సంఘాలను కూడా కలుపుకుపోవాలని నిర్ణయించారు. రాష్ట్రంలో 45 శాసనసభ నియోజకవర్గాల్లో గెలుపుపై ప్రభావం చూపగల స్థాయిలో చేనేత కులాలు ఉన్నట్లు నిర్ధారణకు వచ్చారు. అంటే, అంత మంది ఎమ్మెల్యేలను నిర్ణయించగల స్థితిలో వారు ఉన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా, నిరంతరం చేనేత వర్గాలు రాజకీయంగా ఎదగడానికి కృషిచేయాలని భావిస్తున్నారు. చేనేత కులాలలో ఐక్యత, బల ప్రదర్శన కోసం రాష్ట్ర స్థాయిలో భారీఎత్తున 'చేనేత శంఖారావం సభ' నిర్వహించాలని నిర్ణయించారు. అయితే, ఈ భారీ బహిరంగ సభ ఒకేసారి రాష్ట్ర స్థాయిలో నిర్వహించాలా? లేక ముందుగా జిల్లాల స్థాయిలో సభలు నిర్వహించి, ఆ తర్వాత ఒకేసారి చేనేత శంఖారావం సభ నిర్వహించాలా? అనే విషయంలో ఇంకా ఏకాభిప్రాయం కుదరలేదు. పలువురు పలురకాల అభిప్రాయాలు చెప్పారు. ఈ విషయమై ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2వ తేదీ ఆదివారం కృష్ణా జిల్లా గన్నవరంలో చేనేత కులాలకు చెందిన కొంతమంది ముఖ్యులు సమావేశం కావాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఒక నిర్ణయం తీసుకుంటారు. చేనేత శంఖారావం సభ నిర్వహించాలన్న నిర్ణయానికి వస్తే, సభ నిర్వహించే ప్రదేశం, తేదీ, జనసమీకరణ, జిల్లాల వారీ గా బాధ్యతల అప్పగింత... తదితర అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

# బహుజనులు రాజకీయ బానిసలేనా!

భరతావనికి స్వాతంత్ర్య వచ్చి 76 ఏళ్లు గడిచిన ఎన్నో విషయాలలో మార్పు కానరాకుండానే ఉంది. కాలంతో పాటు శాస్త్ర, సాంకేతికపరమైన అంశాలలో అనేక వినూత్నమైన సంస్కరణలు జరుగుతున్నాయి. కానీ జనాభాలో దిక్సూచిగా,అనేక కులవృత్తులకు పునాదిగా,అన్ని వర్గాలను ఆదరించే జనక్షేత్రమైన బహుజనుల జీవితాలలో మాత్రం ఎలాంటి నూతన మార్పులు చోటుచేసుకోవడంలేదు.తరాలు మారుతున్న బహుజన జాతుల తలరాతల్లో మాత్రం ఎలాంటి కొత్త సంస్కరణలకు బీజం పడటం లేదు.వందల సంవత్సరాల క్రితం నుండి వంశపారంపర్యంగా వస్తున్న కులవృత్తులనే నమ్ముకుని తమ జీవితాలను వెల్లబుచ్చుతున్నారు.బహుజనుల జాతులు ఎన్నో సంవత్సరాలుగా సామాజికంగా,రాజకీయంగా,ఆర్థికంగా చతికలపడి సతమతమవుతున్న విషయం గ్రహించిన పాలక పక్షాలు నిమ్మకునిరెత్తినట్లు ఉంటున్నాయి.దాదాపు 300సంవత్సరాల క్రితమే బహుజన కులాలు అగ్రవర్ణాల ఆగడాలకు,అఘాయిత్యాలకు ఆగంమవుతుంటే అందరిని ఏకతాటి పై సంఘటితం చేసి భూస్వాముల,పెత్తందారుల అధిపత్యాన్ని బద్దలు కొట్టి,నిజాం పాలకుల గుండెల్లో రైలు పరిగెత్తించిన సర్వాయిపాపన్న గౌడ్ ఆత్మవిశ్వాసం, బహుజనుల బతుకుల్లో మార్పుకై యుద్ధం చేసిన వీరుడు బత్తిని మొగిలయ్యగౌడ ధీరత్వం ఇలా ఎంతో మంది బహుజనయోధుల చరిత్రలు ఉన్న ఈ అణగారిన వర్గాలకు ఐక్యత రాకుండానేఉంది. దీనికి కారణం ఎవరూ అనేది అంతుచిక్కని ప్రశ్నగానే మిగులుతుంది!బహుజన జాతి అంటే గౌడ,మంగళి,కుమ్మరి,కమ్మరి,ముదిరాజులు,రజకులు ఇలా చెప్పుకుంటే దాదాపు వందకు పైగా కులాల క్షేత్రం.కులవృత్తిలో తమ బతుకుదెరువును వెతుక్కుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్న నిరుపేదల సమూహం.జ్యోతిరావు పూలే,పెరియార్ ఇలాఎంతో మంది మేధావులు,విజ్ఞానవంతులు ఎన్నో సామాజిక,సిద్ధాంతపరమైన పోరాటాలు చేసిన బహుజనుల బతుకుల్లో వెలుగులు పూర్తి స్థాయిలో రాలేదు.జనాభాలో 25శాతానికి పైగా ఉన్న బహుజనుల ఉనికి ఏ చోట పూర్తి స్థాయిలో ఉండకపోవడం చాలా బాధాకరం. కేవలం ఓట్ల,సీట్ల ప్రాతిపదికనే బహుజన వర్గాలను బానిసలుగా మర్చి అవసరానికి వాడుకొని అగ్రవర్ణాలు తమ అధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు.ఎన్నికల వేళ వందల హామీలు ఇస్తూ బహుజన జాతుల మద్దతును కూడగట్టుకొని ఆతర్వాత హామీల ఆచూకీ లేకుండా చేస్తున్నారు. బహుజనులను కేవలం అగ్రవర్ణాల అధిపత్యానికి బాటలు వేసే ఓట్ల బానిసలుగా చూస్తున్నారే తప్పా వారి తరాల ఉన్నతికి ,సంక్షేమానికై ఎవరూ ప్రణాళికలు చేయడంలేదు. బహుజనుల ఒక్కో కులానికి ఒక్కో కులసంఘం ఉంది అవన్నీ ఏకతాటిపైకి వచ్చి సమిష్టి కృషితో పోరాటాలు చేస్తేనే బహుజనుల్లో మార్పు తథ్యమని బిసి మేధావుల అభిప్రాయం.అగ్రవర్ణాలు తమ రాజకీయ భవిష్యత్తుకు బిసిలను బలగాలుగా చూస్తున్నారు. ఆ బలగాలు రాజ్యాధికార బావుటాను ఎగరవేయడంలో సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందాని బహుజన విజ్ఞానవంతులు ఆలోచన.అగ్రవర్ణాలు ఉన్నతమైన శాసించే పదవుల్లో ఉంటూ బిసిలను ఆశించే క్రింది స్థాయి పదవులకే పరిమితం చేసి అవమానపరుస్తూ,మానోవేదనకు గురి చేసే మాటలు మాట్లాడుతున్నా తీరు నేటి పరిస్థితుల్లో మనందరం చూస్తూనే ఉన్నాం.ఇప్పటికే స్వార్థపూరితమైన ఆలోచనాలకు స్వస్తి పలికి,నిస్వార్థంగా అన్ని సంఘాలు సమిష్టిగా శ్రమిస్తే బహుజన రాజ్యాధికారం సాధించేదిశగా అడుగులు వేయచ్చాని పలు సంఘాలు కోరుకుంటున్నాయి.ప్రలోభాలకు,మోసపూరిత మాటలకు బానిసలు కాకుండా భవిష్యత్ బిసి తరాల ఉన్నతికై ఆలోచనాలు చేయాల్సిన అవసరం ఉంది.కనుమరుగుఅవుతున్న బహుజన జాతుల కులవృత్తుల పరిరక్షణకై సమగ్రమైన ,పటిష్టమైన సంస్కరణలు చేసేలా పోరాటలు చేయాల్సిఉంది.చట్టసభల్లో కూడా బహుజనులకై సముచిత స్థానం కల్పించేదిశగా నూతన సంస్కరణలు చేయాల్సిన అవసరం ఉంది.

**బండి.వంశీకృష్ణ గౌడ్. 9550837962**

# రాష్ట్ర బిజేపి పగ్గాలు ఎవరికి?

గత కొన్ని నెలలుగా రాష్ట్ర బిజేపి పగ్గాలు ఎవరికి అనే విషయంలో తీవ్ర సంగ్ధితట నెలకొన్నది. ప్రస్తుత అధ్యక్షుడు కేంద్ర బొగ్గు గనుల మంత్రివర్యులు అయిన కిషన్ రెడ్డి అదిగో ఇదిగో అని ఆశావహులను ఉరిస్తున్నారు. తెలంగాణా లో అటు బిజేపి తీవ్ర ఉత్కంఠ నెలకొంది. కాంగ్రెస్ కు ధీటుగా సమాధానం ఇవ్వగల సత్త దమ్ము ఉన్నవారినే అధ్యక్షుడి గా ఎన్నుకుంటే రాష్ట్రంలో బీజేపీ మరింత బలపడుతుంది. అయితే ఈ బలమైన నాయకుడి కోసం గత కొంత కాలంగా బిజేపి వెతుకులాట లో ఉంది. కిషన్ రెడ్డి అధ్యక్ష పదవి పూర్తీ అవ్వుతున్న సందర్భంలో కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరగాల్సిన అవసరం ఉంది.ప్రస్తుతం కిషన్ రెడ్డి అధ్యక్ష తన బిజేపి దూసుకుపోతుంది అనే చెప్పాలి. కానీ ఆయనకు కేంద్రంతో కీలక పదవి వల్ల పూర్తి సమయం పార్టీ కి కేటాయించే అవకాశం ఉండడం లేదు. ఈ తరుణంలోనే కొత్త అధ్యక్షుడి కోసం అయన కూడా ప్రత్యేక శ్రద్ధ దృష్టి చూపుతున్నారు.

రాష్ట్రంలో బీజేపీ ప్రస్తుతం మంచి ఊపులో ఉన్న తరుణంలో రాబోయే అధ్యక్షుడు పార్టీని మరింత బలోపేతం చేయగల సత్తా ఉన్నవాడై ఉండాలి. మరో నాలుగేళ్లు పార్టీని రాష్ట్రంలో అన్ని జిల్లాలలో బలోపేతం చేయాలి. ఈ పనిలో కిషన్ రెడ్డి కొంత వరకు కృషి చేశారు అనే చెప్పవచ్చు. గత పార్లమెంటు ఎన్నికలలో బీజేపీ నుండి సికింద్రాబాద్ లోకసభ అభ్యర్థి కిషన్ రెడ్డి ఘన విజయంతో ఆ పార్టీ సత్తా ఎంత బామైనదో చాటుకుంది. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు ఏం ఎల్ సి ఎన్నికలు మరియు కార్పొరేషన్ ఎన్నికలు అన్నీ కొత్త అధ్యక్షుడి సత్తా మీద ఆధార పడి ఉన్నాయి.

ఈ సారి అధ్యక్ష పదవి ఎవరికి దక్కేనో అని అటు పార్టీ నేతలు ఇటు తెలంగాణా ప్రజలు సైతం ఆశగా ఎదురుచూస్తున్నారు. గత కొన్ని నెలలుగా కొందరి పేర్లు మాత్రము తెరపైకి వస్తున్నాయి. వారిలో మల్కాజిగిరి పార్లమెంట్ మెంబర్ ఈటెల రాజేందర్, ధర్మపురి అర్వింద్. శ్రీమతి డికె అరుణ మరియు ఎన్ రామచందర్ రావు లు . అయితే వీరిలో నుండి కిషన్ రెడ్డి ఎవరిని ఎన్నుకుంటారు అని పార్టీ నేతలు తీవ్ర ఉత్కంఠ మధ్య ఎదురు చూస్తున్నారు.

బీజేపీ అధ్యక్షులు కావాలంటే గతంలో ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు భావజాలం కూడా ఉండాలి అనే రూల్ ఉండేది. కానీ అటువంటిది ఏమి అవసరం లేదని మొన్న కిషన్ రెడ్డి తెలుపడం కొంత కొత్తవారికి మెసులు బాటు ఇచ్చింది. బారస లో నుండి బయట కొచ్చిన ఈటెల రాజేందర్ బిజేపి లో చేరి తనదైన శైలిలో ముందుకు పోయి అటు పార్టీ ఇమెజీను తన ఇమెజీని పెంచి గత పార్లమెంటు ఎన్నికలో ఘన విజయంతో. ప్రధాని మరియు బీజేపీ జాతీయ నేతల ప్రశంశలు అందుకున్నారు. కాగా ధర్మ పురి అర్వింది కూడా నిజామాబాద్ జిల్లా పసుపు బోర్డు ను తేవడంలో తీవ్ర స్తాయిలో కృషి చేశారు. అందులో విజయం సాధించాడు. ప్రజల విశ్వాసాన్ని బీజేపీ అధిస్థానాన్ని చూరగొన్నారు. ఇప్పుడు ఈ ఇద్దరిలో ఎవరు అధ్యక్షుడైనా మిగితా నేతలు వారికి సంపూర్ణ మద్దతు సహాయ సహకారం అందించాలి. అప్పుడే పార్టీ బలోపేతం అవుతుంది

.ప్రస్తుతం తెలంగాణాలో అధికారంలో లేకున్నా. ప్రధాన ప్రతిపక్ష బారాస ను అధికార కాంగ్రెస్ పార్టీని సూటిగా ధీటుగా ఎదుర్కనే బలమైన విశ్వాసంతొ ముందుకు పోతుంది. ముఖ్యంగా సికింద్రాబాద్ నుండి పార్టీకి బలమైన నేతలు వెన్ను దన్నుగా ఉన్నారు. అలాగే కిషన్ రెడ్డి కూడా తన నియోజకవర్గం అయిన సికింద్రాబాద్ పై ఎప్పటి కప్పుడు పూర్తి స్తాయిలో సమీక్షిస్తూ ఆయా నేతలతో కలిసి మెలిసి పార్టీని మరింత బలోపేతం చేయడానికి అవసరమైన చర్యలు చేపడుతున్నారు. ఇక కిషన్ రెడ్డి నిర్ణయం పై రాష్ట్ర బీజేపీ నేతల ఆశలన్నీ. మరి కొన్ని రోజులలో ఆ ఉత్కంఠ తొలగి నూతన అధ్యకషుడిగా రాబోయే వారి కోసం వేచి చూడాలి.

**శ్రిష్టి శేషగిరి**
**9290652632**

# బిజినెస్

## ఐపీవో కోసం సెబీకి డీ ఆర్‌హెచ్‌పీ సమర్పించిన విద్యా వైర్స్

కీలక పరిశ్రమలు, అప్లికేషన్స్ ఉపయోగించే వైండింగ్, కండక్టివిటీ ఉత్పత్తుల తయారీకి సంబంధించిన అతి పెద్ద సంస్థల్లో ఒకటైన విద్యా వైర్స్ లిమిటెడ్ తమ ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో) కోసం ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను సెబీకి సమర్పించింది. దీని ప్రకారం రూ. 320 కోట్ల విలువ చేసే ఈక్విటీ షేర్లను కంపెనీ తాజాగా జారీ చేయనుండగా, ప్రమోటర్ సెల్లింగ్ షేర్‌హోల్డర్లు 1,00,00,000 వరకు షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో విక్రయించనున్నారు. ఒక్కో షేరు ముఖవిలువ రూ. 1 గా ఉంటుంది. శ్యాంసుందర్ రాఠీ, శైలేష్ రాఠీ, శిల్పా రాఠీ ఈ సంస్థకు ప్రమోటర్లుగా ఉన్నారు. శ్యాంసుందర్ రాఠీ 50,00,000 వరకు షేర్లను శైలేష్ రాఠీ 50,00,000 వరకు షేర్లను ఓఎఫ్ఎస్ కింద విక్రయించనున్నారు. ఐపీవో ద్వారా సమీకరించిన నిధులను కొత్త ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు అనుబంధ సంస్థ ఏఎల్‌పిఎల్ కు కావాల్సిన నిధులను సమకూర్చేందుకు, నిర్దిష్ట రుణాలను పూర్తిగా లేదా పాక్షికంగా చెల్లించివేసేందుకు మరియు సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం కంపెనీ వినియోగించుకోనుంది. కేర్‌ఎడ్జ్ నివేదిక ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో స్థాపిత సామర్థ్యపరంగా 5.9 శాతం మార్కెట్ వాటాతో విద్యా వైర్స్ లిమిటెడ్ పరిశ్రమలో 4వ అతి పెద్ద తయారీ సంస్థగా ఉంది. ప్రస్తుతం కంపెనీ పోర్ట్‌ఫోలియోలో ప్రెసిషన్-ఇంజినీర్డ్ వైర్లు, ఎనామెల్డ్ కాపర్ రెక్టాంగులర్ స్ట్రిప్స్ మొదలైనవి ఉన్నాయి.

VIDYA WIRES LTD.
(An ISO 9001:2015 Certified Company)
Formerly known as Vidya Wires Private Limited

## సెబీకి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన వినిర్ ఇంజినీరింగ్ లిమిటెడ్

A Green Forging Company
VINIR ENGINEERING

సమగ్ర ఇంజినీరింగ్ సొల్యూషన్స్ సంస్థ వినిర్ ఇంజినీరింగ్ లిమిటెడ్ తమ ముసాయిదా ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ) మార్కెట్ల నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాకి (సెబీ) సమర్పించింది. దీని ప్రకారం ఐపీవో ద్వారా ఒక్కొక్కటి రూ. 2 ముఖ విలువ చేసే 5,33,00,000 ఈక్విటీ షేర్లను ప్రమోటర్ సెల్లింగ్ షేర్‌హోల్డర్ నితేష్ గుప్తా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో విక్రయించనున్నారు. వినిర్ ఇంజినీరింగ్ లిమిటెడ్ సంస్థ డిఫెన్స్, ఏరోస్పేస్, రక్షణ, రైల్వేస్ తదితర వివిధ పరిశ్రమలు, అవసరాల కోసం స్పెషలైజ్డ్, కీలకమైన మరియు భారీ, ప్రెసిషన్ ఫోర్జ్డ్ ఉత్పత్తులను తయారు చేస్తోంది. సాయుధ వాహనాలు, పోరాట పరికరాలు, మిలిటరీ హార్డ్‌వేర్, క్రయోజెనిక్ సిస్టమ్స్, పవర్ ట్రైన్స్, గ్యాస్ టర్బైన్స్ మొదలైన వాటిల్లో వీటిని ఉపయోగిస్తారు. 20 కేజీల నుండి 6,000 కేజీల వరకు బరువుండే ఉత్పత్తులను తయారు చేసే సామర్థ్యాలు కంపెనీకి ఉన్నాయి. మూడు తయారీ యూనిట్ల స్థాపిత సామర్థ్యం 38,000 ఎంటీపీఏగా ఉంది. కర్ణాటకలోని బెంగళూరులో ఒకటి, తమిళనాడు లోని హోసూర్, కెలుకొండనపల్లిలో రెండు ప్లాంట్లు ఉన్నాయి. అమెరికా, మెక్సికో, స్పెయిన్, మలేషియా తదితర దేశాల్లో కార్యకలాపాలు ఉన్నాయి. గత 3 ఆర్థిక సంవత్సరాల్లో, 2024 సెప్టెంబర్ 30తో ముగిసిన ఆరు నెలల వ్యవధిలో కంపెనీ మొత్తం 150 పైచిలుకు కస్టమర్లకు సేవలు అందించింది. 2023లో అంతర్జాతీయంగా నాన్-ఆటోమోటివ్ ఫోర్జింగ్స్ మార్కెట్ విలువ 33.16 బిలియన్ డాలర్లుగా ఉంది. మొత్తం ఫోర్జింగ్స్ డిమాండ్లో దీని వాటా 35 శాతంగా ఉంది. ఇది 2023 నుంచి 2030 నాటికి ఏటా 7.4 శాతం వార్షిక వృద్ధి రేటుతో 2030 నాటికి 54.54 బిలియన్ డాలర్ల స్థాయికి ఎదుగుతుందనే అంచనాలు ఉన్నాయి.

ఈ ఇష్యూకి పాంటోమత్ క్యాపిటల్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్గా వ్యవహరిస్తుండగా, కేఎఫ్ఐఎన్ టెక్నాలజీస్ లిమిటెడ్ సంస్థ రిజిస్ట్రార్గా వ్యవహరిస్తోంది.

## దేశంలో ఫెడెక్స్ సరౌండ్ ప్రారంభం




హైదరాబాద్ : ప్రపంచంలోనే అతిపెద్ద ఎక్స్ప్రెస్ రవాణా సంస్థ అయిన ఫెడరల్ ఎక్స్ప్రెస్ కార్పొరేషన్ ("ఫెడెక్స్"), సరఫరా గొలుసు నిర్వహణను పునర్నిర్వచించడానికి రూపొందించబడిన అధునాతన పర్యవేక్షణ మరియు జోక్య పరిష్కారం అయిన ఫెడెక్స్ సరౌండ్‌ను దేశం లో ప్రారంభించింది. సమీప-నిజ-సమయ దృశ్యమానత, ఏఐ ఆధారిత ప్రిడిక్టివ్ అనలిటిక్స్ మరియు అధునాతన నిర్వహణ సామర్థ్యాలపై నిర్మించబడిన ఫెడెక్స్ సరౌండ్ వ్యాపారాలకు సాటిలేని షిప్మెంట్ దృశ్యమానత, నియంత్రణ మరియు విశ్వసనీయతను అందిస్తుంది.

ఫెడెక్స్ సరౌండ్ పర్యవేక్షణ మరియు ఇంటర్వెన్షన్ సూట్ ఆరోగ్య సంరక్షణ, ఏరోస్పేస్, హై-టెక్ ఉత్పత్తులు వంటి విస్తృత శ్రేణి పరిశ్రమలను తీర్చడానికి మూడు సేవా స్థాయిలను అందిస్తుందిఎంచుకోండి, ఇష్టపడేది మరియు ప్రీమియయసున్నితమైన షిప్మెంట్ల సమగ్రత మరియు సకాలంలో డెలివరీని నిర్ధారించే క్లిష్టమైన నవీకరణలు మరియు జోక్యాలను అందిస్తుంది.

"ఫెడెక్స్లో, ఆవిష్కరణ అంటే ధైర్యమైన పరిష్కారాలతో వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడం" అని ఫెడెక్స్లోని మార్కెటింగ్ మరియు ఎయిర్ నెట్వర్క్, మిడిల్ ఈస్ట్, ఇండియన్ సబ్కాంటినెంట్ మరియు ఆఫ్రికా వైస్ ప్రెసిడెంట్ నితిన్ నవనీత్ తటివాలా అన్నా రు. "ఏఐ, మెషిన్ లెర్నింగ్ మరియు డేటాను ఉపయోగించుకుంటూ, వ్యాపారాలు తమ సరఫరా గొలుసులను నావిగేట్ చేసే విధానాన్ని మేము మారుస్తున్నాము, వాటిని సజావుగా, సమర్థవంతంగా మరియు స్థితిస్థాపకంగా మారుస్తాము. ఫెడెక్స్ సరౌండ్ వ్యాపారాలు సంభావ్య అంతరాయాలను ముందుగానే పరిష్కరించడానికి, నిర్ణయం తీసుకోవడాన్ని మెరుగుపరచడానికి మరియు ప్రతి అడుగులో మనశ్శాంతిని నిర్ధారించడానికి అధికారం ఇస్తుందన్నరు.

## ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ సరికొత్త ఫస్ట్ ఎర్న్ రూపే క్రెడిట్ కార్డు

RuPay

ముంబై: దేశం నుండి గ్లోబల్ కార్డ్ చెల్లింపు నెట్వర్క్ అయిన రూ పే తో భాగస్వామ్యంతో ఐ డి ఎఫ్ సి ఫస్ట్ బ్యాంక్, ఫస్ట్ ఎర్న్ అని పిలువబడే యుపిఐ ఆధారిత రూ పే క్రెడిట్ కార్డ్ను ప్రారంభించినట్లు గర్వంగా ప్రకటించింది. ఈ క్రెడిట్ కార్డ్కు ఫిక్స్ డిపాజిట్ మద్దతు ఉంది మరియు అందువల్ల ప్రతి ఒక్కరూ ఈ ప్రత్యేకమైన క్రెడిట్ కార్డ్ను ఆన్లైన్లో తక్షణమే పొందేందుకు అర్హులు. ఇది యుపిఐ చెల్లింపులపై క్యాష్బ్యాక్ను కూడా అందిస్తుంది, తద్వారా ఉత్పత్తి వినియోగదారులకు బహుమతిగా ఉంటుంది. ఫిక్స్ డిపాజిట్ సృష్టి అన్ని కస్టమర్ల కోసం క్రెడిట్ కార్డ్ అప్లికేషన్లో సజావుగా విలీనం చేయబడి ఉండటం దీని ప్రత్యేకత. అందువల్ల కస్టమర్లు యుపిఐ లో క్రెడిట్ను పొందడానికి, రివార్డులను సంపాదించడానికి మరియు ఫిక్స్ డిపాజిట్లపై ఆకర్షణీయ-మైన వడ్డీ రేట్లను ఏకకాలంలో సంపాదించడానికి సాటిలేని అవకాశాన్ని పొందుతారు. దాని సమగ్ర విధానంతో పాటు, యుపిఐ తో కార్డ్ యొక్క సజావుగా అనుసంధానం అవకాశాల ప్రపంచాన్ని తెరుస్తుంది, భారతదేశం అంతటా 60 మిలియన్లకు పైగా యుపిఐ -ప్రారంభించబడిన వ్యాపారులకు సార్వత్రిక ప్రాప్యతను అందిస్తుంది. ప్రతి యుపిఐ ఖర్చుతో, కస్టమర్లు 1% వరకు క్యాష్బ్యాక్ పొందుతారు, ప్రతి లావాదేవీని బహుమతిగా ఇస్తుంది.

"ఫైనాన్షియల్ సర్వీసెస్ వరల్డ్కు గేట్వే ఉత్పత్తిగా మొదటిసారి క్రెడిట్ కార్డ్ వినియోగదారుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడినఫస్ట్ ఎర్న్ రూ పే క్రెడిట్ కార్డ్ను ప్రారంభించినట్లు ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము,ఐ డి ఎఫ్ సి ఫస్ట్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్లు, ఫాస్టాగ్ మరియు లాయల్టీ హెడ్ శ్రీ శిరీష్ భండారి అన్నారు".

## హైదరాబాద్‌లో పెరుగుతున్న ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్



కొలెస్ట్రాల్ అనేది సెల్యులార్ పనితీరుకు అవసరమైన కీలకమైన కొవ్వు అయినప్పటికీ, ఇప్పుడు ఇది భారతదేశంలో సంక్రమించని వ్యాధులపై పోరాటం లో ప్రధానమైన ఆందోళనగా మారుతోంది. భారతదేశంలో సగటు కొలెస్ట్రాల్ స్థాయిలు క్రమంగా పెరుగుతున్నాయని, ఇది గుండె జబ్బులకు దోహదం చేస్తుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. భారతదేశంలో మొత్తం మరణాలలో 28%కు పైగా గుండె జబ్బులు కారణమని నివేదికలు తెలుపుతున్నాయి, ఇది మధుమేహం మరియు అధిక రక్తపోటు వల్ల సంభవించే మరణాలను అధిగమించింది. కొలెస్ట్రాల్ యొక్క భాగాలలో, ఎల్డిఎల్ కొలెస్ట్రాల్ ( ఎల్డిఎల్), 'చెడు కొలెస్ట్రాల్' అని కూడా పిలుస్తారు, అత్యంత ఆందోళన కలిగించే అంశంగా నిలుస్తుంది. రక్తంలో దాని పెరుగుతున్న స్థాయిలు గుర్తించదగిన లక్షణాలను ప్రదర్శించవు కాబట్టి దీనిని తరచుగా 'సైలెంట్ కిల్లర్' అని పిలుస్తారు. ఇది నిశ్శబ్దంగా ధమనులను అడ్డుకోవడం ప్రారంభిస్తుంది మరియు రక్త ప్రవాహానికి అడ్డంకిని ఏర్పరు స్తుంది, ఇది ధమనులకు నష్టం కలిగించి గుండెపోటు మరియు స్ట్రోక్లకు దారితీస్తుంది.

అధిక ఎల్డిఎల్ కొలెస్ట్రాల్ స్థాయిలు భారతదేశం ఉత్తర మరియు దక్షిణ ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తున్నాయి. తాజా సర్వే ప్రకారం, 31% మంది భారతీయులలో కొలెస్ట్రాల్ స్థాయిలు అధికంగా ఉన్నట్లు గుర్తించబడింది, హైదరాబాద్తో సహా కొన్ని ప్రాంతాలలో ఈ ప్రాబల్యం 27.4% వరకు ఉందని తెలుపుతుంది. ఇంకా, యువతలో 18 సంవత్సరాల వయస్సు నుంచే గుండె సంబంధిత సమస్యలు కనిపించడం ఆందోళన కలిగించే అంశం. అందుకే ప్రతి వ్యక్తి తన లిపిడ్ ప్రొఫైల్ను సమయానికి పరీక్షించుకోవడం తప్పనిసరి. సాధారణంగా నిర్వహించే పరీక్షలు మరియు వ్యక్తిగతమైన చికిత్స ప్రణాళికలు, దీర్ఘకాలిక ఆరోగ్య ప్రమాదాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. నిశ్చల జీవనశైలి, ఒత్తిడితో కూడిన వాతావరణం, మరియు ప్రాసెస్ చేయబడిన, కొవ్వు పదార్థాల అధిక వినియోగం దేశవ్యాప్తంగా ఎల్డిఎల్ పెరుగుదలకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. డాక్టర్. పిఎల్ఎన్ కపరాథి, క్యాథ్ ల్యాబ్ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్, కార్డియాలజిస్ట్, కేర్ హాస్పిటల్ బంజారాహిల్స్, హైదరాబాద్ ఇలా అన్నారు, "హృద్రో గ సవాళ్లను ఎదుర్కోవడానికి రోగులకు అవగాహన కల్పించడం, ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడం మరియు సమయానికి మందులు తీసుకోవడంపై దృష్టి పెట్టడం అవసరం. సురక్షితమైన మరియు సమర్థవంతమైన కొలెస్ట్రాల్-తగ్గించే చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఎల్డిఎల్ ఫిర్యాదులతో వచ్చే రోగుల్లో సాధారణంగా 30 నుండి 55 సంవత్సరాల వయస్సు గలవారు ఉన్నారు. భారతదేశంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగడానికి అండర్ డయాగ్నోసిస్ అనేది ప్రాథమిక అంశం. రెగ్యులర్ లిపిడ్ ప్రొఫైల్ తనిఖీలు సాధారణ ఆరోగ్య తనిఖీలలో భాగంగా ఉండాలి మరియు అధిక ఎల్డిఎల్ స్థాయిలను ముందస్తుగా గుర్తించడంలో మరియు సమర్థవంతమైన చికిత్స మరియు నిర్వహణలో సహాయపడతాయన్నారు.

## హ్యుందాయ్ మోటార్ తో టీవీఎస్ మోటా భాగస్వామ్యం




న్యూఢిల్లీ హ్యుందాయ్ మోటార్ కంపెనీ (హ్యుందాయ్ మోటార్) ఈరోజు భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్పో 2025లో అధునాతన ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ మరియు మైక్రో ఫోర్-వీలర్ యొక్క కాన్సెప్ట్ మోడళ్లను ఆవిష్కరించింది. టీవీఎస్ మోటార్ కంపెనీ లిమిటెడ్ (టీవీఎస్ మోటార్)తో కలిసి, హ్యుందాయ్ మోటార్ భారతదేశంలో చివరి-మైల్ మొబిలిటీ మార్కెట్కు సహకారాలను అన్వేషిస్తోంది.

భారతదేశ డైనమిక్ రవాణా రంగంలో భాగంగా సౌలభ్యం, స్థిరత్వం మరియు అనుకూలతకు ప్రాధాన్యతనిచ్చే మొబిలిటీ సొల్యూషన్లను తిరిగి ఊహించుకోవడం ద్వారా 'మానవత్వం కోసం పురోగతి' అనే దాని దార్శనికతకు హ్యుందాయ్ మోటార్ యొక్క అచంచలమైన నిబద్ధతను ఈ వినూత్న భావనలు నొక్కి చెబుతున్నాయి. ఎటువంటి బైండింగ్ ఒప్పందాలు అన్వేషించబడలేదు లేదా అమలు చేయబడలేదు, హ్యుందాయ్ మోటార్ డిజైన్, ఇంజనీరింగ్ మరియు సాంకేతికతను అందించే సామర్థ్యాన్ని అన్వేషిస్తోంది, అయితే TVS మోటార్ వాహనాల తయారీ మరియు మార్కెటింగ్ను అన్వేషిస్తుంది.

"హ్యుందాయ్ మోటార్ కస్టమర్-కేంద్రీకృత బ్రాండ్, మరియు భారతదేశంలో ప్రజలను చూసుకోవడం మా మొదటి లక్ష్యం. ఈ నిబద్ధత భారతదేశ ప్రత్యేక వాతావరణానికి అనుగుణంగా మైక్రో-మొబిలిటీ సొల్యూషన్లను రూపొందించడాన్ని అన్వేషించడానికి, ఆలోచనాత్మకమైన డిజైన్ ద్వారా మొబిలిటీ అనుభవాలను మెరుగుపరచడానికి ఐకానిక్ త్రీ-వీలర్ను తిరిగి ఊహించుకోవడానికి మమ్మల్ని ప్రేరేపించింది, "అని హ్యుందాయ్ మరియు జెనెసిస్ గ్లోబల్ డిజైన్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ మరియు హెడ్ సంగ్యూప్ లీ అన్నారు. 'TVS మోటార్తో కలిసి పనిచేస్తూ, నాలుగు చక్రాల వాహనాలకు ప్రపంచ అవకాశాలను అన్వేషిస్తూ, వేగంగా ఆవిష్కరణలు సాధిస్తున్న దేశం యొక్క సహజమైన కార్యాచరణను మిళితం చేస్తూ స్థానికంగా ఈ త్రీ-వీలర్ను ఉత్పత్తి చేయాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు

## ఉన్నతమైన రిస్క్-రివార్డ్ చెల్లింపుల కోసం బహుళ-కారకాల విధానం



పెట్టుబడిదారులు తమ పెట్టుబడి ఎంపికలను నియంత్రించగల యాంకర్ లేదా శైలి కోసం నిరంతరం వెతుకుతారు. నిష్క్రియాత్మక మార్గం ద్వారా స్మార్ట్-బీటా లేదా ఫ్యాక్టర్ పెట్టుబడి పెట్టడం వలన పెట్టుబడిదారులు అనేక కీలకమైన ప్రమాణాలను పరిశీలిస్తారు, గత కొన్ని సంవత్సరాలుగా బలమైన పనితీరు కీలక అంశంగా మారింది. అక్టోబర్ 2024 నాటికి, ఫ్యాక్టర్-ఆధారిత నిధులు రూ. 35,782 కోట్ల ఏయుఎం (నిర్వహణలో ఉన్న ఆస్తులు)ని కలిగి ఉన్నాయి, ఇది అక్టోబర్ 2020లో కేవలం రూ. 405 కోట్ల నుండి 88 రెట్లు ఎక్కువగా ఉందని ACE MF% డేటా తెలిపింది, ఇది పెట్టుబడిదారులలో ఈ విభాగంపై ఆసక్తిని సూచిస్తుంది అని బంధన్ ఏఎంసి హెడ్ - ప్రొడక్ట్స్, సిర్షేందు బసు అన్నారు. ఇప్పుడు, ఫ్యాక్టర్స్ ఫిల్టర్ చేయడానికి మరియు పెట్టుబడి నిర్ణ యాలు తీసుకోవడానికి ఉపయోగించే ప్రమాణాలుగా మారాయి. జనాదరణ పొందిన అంశాలు మొమెంటం/ఆల్ఫా, తక్కువ అస్థిరత, నాణ్యత, విలువ మరియు పరిమాణం (తక్కువ మార్కెట్ క్యాప్ ఆధారంగా) వున్నాయి. ఇన్వెస్టింగ్ శైలి పరిశోధన-ఆధారితమైనది, పెట్టుబడి ప్రవేశం మరియు నిష్క్రమణ సమయంలో సవాళ్లు మరియు స్టాక్/రంగం ఏకాగ్రత ఉన్నాయి అని బసు అన్నారు ఈ ప్రతికూలతలను మరొక విధానాన్ని అనుసరించడం ద్వారా అధిగమించవచ్చు. మల్టీ-ఫాక్టర్ విధానంలో బహుళ కారకాలు లేదా శైలులను కలపడం ఉంటుంది, ఇది మెరుగైన ఫలితాలకు దారితీస్తుంది. ఈ మల్టీ-ఫాక్టర్ పోర్ట్ఫోలియోను టాప్-డౌన్ విధానాన్ని ఉపయోగించి నిర్మించవచ్చు.

ఇండెక్స్లో గణనీయమైన భాగం - దాదాపు 85% - లార్జ్-క్యాప్ స్టాక్లకు కేటాయించబడింది. లార్జ్ క్యాప్లు ప్రస్తుతం మార్కెట్లోని ఆకర్షణీయమైన విలువలను కలిగి ఉన్న కొన్ని విభాగాలలో ఒకటిగా నిలిచాయి. వివిధ మార్కెట్ పరిస్థితులలో భిన్నంగా పనిచేసే అంశాలను కలపడం ద్వారా పోర్ట్ఫోలియో వైవిధ్యతను మెరుగుపరచడానికి మరియు రిస్క్-సర్దుబాటు రాబడిని మెరుగుపరచడానికి బహుళ-కారకాల వ్యూహం ఒక శక్తివంతమైన విధానాన్ని అందిస్తుంది అని బసు వెల్లడించారు.

## రియల్ మీ 14 ప్రో సిరీస్ వైర్లెస్ 5 ఏఎన్‌సి బడ్స్



న్యూ ఢిల్లీ :రియల్ మీ అనేది భారత యువత లో ఒక పేరుగాంచిన స్మార్ట్ఫోన్ బ్రాండ్. అది ఈరోజు వారి స్మార్ట్ఫోన్ - ఏ ఐ ఓ టి పోర్ట్ఫోలియో ని ఎక్కడా చూడని ఉత్పత్తులలో ప్రవేశపెట్టింది. అత్యంత మెరుగైన రియల్ మీ 14 ప్రో సిరీస్ 5 జి మరియు రియల్ మీ బడ్స్ వైర్ లెస్ 5 ని అందిస్తుంది. రియల్ మీ 14 సిరీస్ 5 జి లో రియల్ మీ 14 ప్రో 5 జి మరియు రియల్ మీ 14 ప్రో 5 జి అనే రెండు రకాలు అందుబాటులో ఉన్నాయి. రెండు ఫోన్లుప్రఖ్యాత డానిష్డిజై న్స్టూడియో, వాలూర్డిజైనర్ల సహకారంతో చాలా సూక్ష్మంగా రూపొందిం చబడ్డాయి, ఇదిప్రపంచంలోనిమొట్టమొదటిచల్లని-సెన్సిటివ్రంగు-మారుతున్నస్మార్ట్ఫోన ప్రారంభానికిగుర్తుగాఉంది. కొత్తగా పునరుద్ధరించబడిన రియల్మీనంబర్సి స్ప్రారంభసమర్పణగా, రియల్మే14ప్రోసిరీస్5 మధ్య-శ్రేణిస్మార్ట్ఫోన్లలోఫ్లాగ్మ షిప్ఫ చర్లనుప్రాచుర్యంపొందడం, డిజైన్, ఇమేజింగ్ రియుపనితీరులో విశేషమైనపురోగతులనుసాధించడంలక్ష్యంగాపెట్టుకుంది.

రియల్ మీ 14 ప్రో సిరీస్ 5 జి అనేది ఒక మెరుగైన పరికరం. అది వివిధ పారిశ్రామిక మొదళ్ళను మెరుగుపరుస్తుంది. అది ప్రపంచంలో మొదటి కోల్డ్ సెన్సిటివ్ రంగులను మార్చే ఫోన్ ఫీచర్స్ తో వస్తుంది. రెండు ఫోన్ 16 కన్నా తక్కువ ఉష్ణోగ్రత కి గురైనప్పుడు రంగును మార్చుకుంటాయి. అవి పెరల్ వైట్ నుంచి ఆకర్షణీయమైన బ్లూ కి రంగు మార్చుకుంటాయి. ఈ విభిన్నమైన ఫీచర్ పర్యావరణ ఉష్ణోగ్రతలను తిరిగి పెంచుతాయి. ఈ బ్రాండ్ చర్మానికి మంచి టచ్ ని అందిస్తూ సాలిడ్ మరియు సుకార్యవంతమైన ఉపరితలాన్ని కూడా అందిస్తుంది. స్మార్ట్ఫోన్ ల తో పాటు రియల్ మీ రియల్ మీ బడ్స్ వైర్లెస్ 5 ఏ ఎన్ సి ని కూడా ప్రవేశపెట్టింది. ఈ వైర్లెస్ యియర్ బడ్స్ మెరుగైన శబ్ద నాణ్యతా తో పాటు ఎలాంటి ఇబ్బంది లేని వినియోగదారుని అనుభవాన్ని అందిస్తూ మెరుగైన బ్రాండ్ రేంజ్ ని అత్యధిక నాణ్యత ఉన్న ఆడియో పరికరాలకు అందిస్తుంది.

## బరోడా పరిబాస్ ఎనర్జీ ఆపర్చునిటీస్ ఫండ్ ప్రారంభం

Baroda BNP PARIBAS MUTUAL FUND

ముంబై : బరోడాబిఎన్‌పి పరిబాస్ మ్యూచువల్ ఫండ్ తన బరోడా పరిబాస్ ఎనర్జీ ఆపర్చునిటీస్ ఫండ్ యొక్క కొత్త ఫండ్ ఆఫర్ (%చీఖీూ%)ని ప్రారంభించింది, ఇది జనవరి 21, 2025 నుండి ఫిబ్రవరి 4, 2025 వరకు సభ్యత్వం కోసం తెరవబడుతుంది. భారతదేశం అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ నుండి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థకు మారుతున్నందున, విస్తరిస్తున్న ఇంధన రంగం నుండి పెట్టుబడిదారులు ప్రయోజనం పొందడానికి ఈ పథకం వీలు కల్పిస్తుంది."శ్రేయస్సుకు శక్తి కీలకం" అని అంటారు. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల నుండి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలకు మారుతున్నప్పుడు దేశాల ఇంధన డిమాండ్లు పెరుగుతాయని చరిత్ర సూచిస్తుంది. "భారతదేశ జిడిపి రాబోయే 5 సంవత్సరాలలో 1.9 రెట్లు పెరుగుతుందని అంచనా వేయడంతో, భారతదేశ ఇంధన డిమాండ్ కూడా 1.7 రెట్లులి పెరగడానికి సిద్ధంగా ఉంది. మా బరోడా %దీపూ% పరిబాస్ ఎనర్జీ ఆపర్చునిటీస్ ఫండ్ భారతదేశ ఎనర్జీ సెక్టార్‌లోని పరిణామాల నుండి పెట్టుబడిదారులకు లాభదాయకమైన పెట్టుబడి అవకాశాలను అన్‌లాక్ చేయగలదు," అని మిస్టర్ సురేష్ సోని, సిఈఓ, బరోడా బిఎన్‌పి పరిబాస్ అసెట్ మేనేజ్‌మెంట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అన్నారు.

### భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో
## యాంఫెనాల్ సొల్యూషన్ విడుదల




న్యూఢిల్లీ : కమ్యూనికేషన్స్, మొబైల్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్, ఆర్ఎఫ్ , ఆప్టికల్, బ్రాడ్‌బ్యాండ్ మరియు కమర్షియల్ ఎలక్ట్రానిక్స్ మార్కెట్‌ల కోసం ఇంటర్‌కనెక్ట్ సొల్యూషన్స్‌లో ప్రపంచ అగ్రగామి అయిన యాంఫెనాల్, నేడు భారతదేశంలో రూపొందించబడిన మరియు తయారు చేయబడిన డ్యూరాస్వాప్ ౼ కాన్సెంట్రిక్ కనెక్టర్లు మరియు టైప్ 6 ఛార్జింగ్ గన్ సొల్యూషన్‌ను భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన దేశంలోని ప్రీమియర్ బ్యాటరీ టెక్నాలజీ షోకేస్, భారత్ బ్యాటరీ షో 2025లో విడుదల చేయటంతో స్థిరమైన సాంకేతిక పరిష్కారాల తదుపరి యుగానికి నాంది పలికింది. ఈ ఆవిష్కరణ వేడుకలో డిఎస్‌టి సైంటిఫిక్ డివిజన్స్ హెడ్ డాక్టర్ శ్రీమతి అనితా గుప్తాబీ డిఎస్‌టి సైంటిస్ట్ ఈ/డైరెక్టర్ శ్రీ సురేష్ బాబుబీ మరియు యాంఫెనాల్‌లోని ఈ-మొబిలిటీ గ్లోబల్ ప్రొడక్ట్ మార్కెటింగ్ మేనేజర్ శ్రీ టోనీ పీటర్ పాల్, నాయకత్వ బృందం మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## లాభాల్లో ముగిసిన సూచీలు

### సెన్సెక్స్ 454, నిఫ్టీ 141 పాయింట్లు చొప్పున లాభం




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలకు తోడు.. బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో బెంచ్‌మార్క్ సూచీలు రాణించాయి. ఇంట్రాడేలో దాదాపు 700 పాయింట్ల మేర సెన్సెక్స్ లాభపడగా.. నిఫ్టీ 23,300 ఎగువన స్థిరపడింది.సెన్సెక్స్ ఉదయం 76,978.53 (క్రితం ముగింపు 76,619.33) పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 76,584.84- 77,318.94 మధ్య కదలాడింది. చివరికి 454.11 పాయింట్ల లాభంతో 77,073.44 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 141.55 పాయింట్ల లాభంతో 23,344.75 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 5 పైసలు బలపడి 86.55 వద్ద స్థిరపడింది.

సెన్సెక్స్ 30 సూచీలో కోటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్టీపీసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు లాభపడ్డాయి. జొమాటో, అదానీ పోర్ట్స్, టీసీఎస్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ సుజుకీ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 80 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2760 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

**బిట్‌కాయిన్ ర్యాలీ :** ట్రంప్ అధికార పగ్గాలు చేపట్టనున్న వేళ బిట్ కాయిన్ దూసుకెళ్లింది. సోమవారం ఉదయం తొలిసారి 1,09,000 డాలర్ల మార్కు దాటింది. ప్రస్తుతం 107,000 డాలర్ల ఎగువన ట్రేడవుతోంది. క్రిప్టో కరెన్సీకి ట్రంప్ అనుకూలంగా ఉండడం బిట్‌కాయిన్ ర్యాలీకి కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. రెండేళ్ల క్రితం బిట్‌కాయిన్ విలువ 20 వేల డాలర్లుగా ఉండేది.

## రా మ్యాంగో టైంలెస్ డ్రెస్‌లో కరిష్మా కపూర్



రాజ్ కపూర్ శతాబ్ది ఉత్సవాన్ని పురస్కరించుకుని, నటి కరిష్మా కపూర్ రా మ్యాంగో అద్భుతమైన క్రియేషన్స్క లకాలం అందాలను ప్రదర్శించింది. ఈవెంట్ కోసం, ఆమె సిల్క్ స్లిప్‌తో సిల్క్ స్లిప్‌తో జతగా, నక్షితో వెండి మరియు బంగారం రెండింటిలోనూ గోమతి కుర్తా ధరించింది. తన రూపాన్ని పూర్తి చేస్తూ, కరిష్మా పూరబ్రత్ సిల్క్ ఆర్గాన్జా ఒఢానిని కప్పి, అంతటా పూల బూటాలతో అలంకరించింది మరియు దానిని కలాభ అపారదర్శక ఆర్గాన్జా ప్యాంట్‌తో స్టైల్ చేసింది, శుద్ధి చేసిన సంప్రదాయం మరియు ఆధునిక గాంభీర్యంతో అద్భుతమైన ప్రకటన చేసింది. ఈ సొగసైన రూపం రా మ్యాంగోస్ హైదరాబాద్ బంజారా హిల్స్ లో ఉంది.

## ఆర్‌బిఐ ఎగువ లేయర్ జాబితాలో ముత్తూట్ ఫైనాన్స్

Muthoot Finance

లోన్ పోర్ట్‌ఫోలియో పరంగా భారతదేశపు అతిపెద్ద గోల్డ్ ఫైనాన్సింగ్ కంపెనీ అయిన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆర్‌బిఐ 'అప్పర్ లేయర్' జాబితాలో వరుసగా మూడు సంవత్సరాలుగా పేరుపొందిన ఏకైక గోల్డ్ లోన్ ఎన్‌బిఎఫ్‌సిగా తన పరంపరను కొనసాగించింది 23 ఆర్థిక ఏడదాది లో కంపెనీ మొదటిసారిగా అప్పర్ లేయర్ హోదాను అందుకుంది. 25 ఆర్థిక ఏడాది రెండో త్రైమాసికం లో, కంపెనీ నిర్వహణలో ఉన్న ఏకీకృత రుణ ఆస్తులలో ₹1 లక్ష కోట్ల చారిత్రక మైలురాయిని అధిగమిం చింది. 25 ఆర్థిక ఏడాది రెండో త్రైమాసికం లో, ఇది ₹1,321 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది, సంవత్సరానికి 21% వృద్ధిని నమోదు చేసింది మరియు కార్యకలాపాల ద్వారా దాని మొత్తం ఆదాయం 36.7% పెరిగి ₹4,928.8 కోట్లకు చేరుకుంది.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్కేల్ బేస్డ్ రెగ్యులేషన్ ఫ్రేమ్‌వర్క్ కింద నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలను వాటి పరిమాణం (బేస్ లేయర్, మిడిల్ లేయర్ మరియు ఎగువ పొర), కార్యకలాపాలు మరియు ప్రమాద స్థాయిల ఆధారంగా వివిధ పొరలుగా వర్గీకరిస్తుంది. . ఎగువ పొర అనేది నిర్దిష్ట పారామితులు మరియు స్కోరింగ్ మెథడాలజీ ఆధారంగా మెరుగైన నియంత్రణ అవసరాలకు హామీ ఇచ్చేలా రిజర్వ్ బ్యాంక్చే ప్రత్యేకంగా గుర్తించబడిన ఎన్‌బిఎఫ్‌సి లను కలిగి ఉంటుంది.

ముత్తూట్ ఫైనాన్స్ మేనేజింగ్ డైరెక్టర్ జార్జ్ అలెగ్జాండర్ ముత్తూట్ మాట్లాడుతూ: "రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూచించిన విధంగా మేము రెగ్యులేటరీ సమ్మతి యొక్క అత్యున్నత ప్రమాణాలకు కట్టుబడి ఉండటమే కాకుండా కలిగి ఉండటం మాకు చాలా గర్వకారణం. స్థిరంగా బలమైన వ్యాపార వృద్ధిని కూడా అందించింది. మేము ముందుకు సాగుతున్నప్పుడు, ముత్తూట్ ఫైనాన్స్ గోల్డ్ లోన్ పరిశ్రమలో మా నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి కట్టుబడి ఉంది, అదే సమయంలో మా కస్టమర్‌ల విభిన్న ఆర్థిక అవసరాలను తీర్చడానికి కొత్త ఉత్పత్తులు మరియు సేవలతో మా పోర్ట్‌ఫోలియోను విస్తృతం చేస్తుంది. ఎన్‌బిఎఫ్‌సిలు దేశ వృద్ధికి చాలా ముఖ్యమైనవి ఎందుకంటే అవి పెద్ద జనాభాకు ఆర్థిక చేరికను ఎనేబుల్ చేస్తాయి, లేకపోతే సులభంగా క్రెడిట్ యాక్సెస్ ఉండదు. విభిన్న ఉత్పత్తుల సమర్పణల ద్వారా ఎంఎస్‌ఎంఈ సెగ్మెంట్ అవసరాలను తీర్చడంపై మేము దృష్టి సారించాము. 66% మంది మహిళలు బంగారు రుణాలు తీసుకునేవారు తమ చిన్న లేదా సూక్ష్మ వ్యాపారాలకు మద్దతు ఇవ్వడానికి నిధులను ఉపయోగిస్తున్నారు, ఇది ఆర్థికాభివృద్ధిని నడపడంలో కీలక పాత్ర పోషిస్తుంది. మేము మా బలమైన వృద్ధి వేగాన్ని కొనసాగించగలమని మరియు ఒక దశాబ్దం లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు 'అప్పర్ లేయర్ ఎన్‌బిఎఫ్‌సి 'గా స్థిరంగా ఉండగలమని మేము విశ్వసిస్తున్నామన్నారు.

## ఎంఐసి ఎలక్ట్రానిక్స్ బడ్జెట్ లక్ష్యాలు

న్యూఢిల్లీ/హైదరాబాద్ : ఎల్ఈడి డిస్ప్లే మరియు లైటింగ్ సొల్యూషన్స్‌లో అగ్రగామిగా ఉన్న ఎంఐసి ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ రాబోయే కేంద్ర బడ్జెట్ 2025 పురస్కరించుకుని తమ అంచనాలను వివరించింది, ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో వృద్ధి మరియు ఆవిష్కరణలను పెంపొందించడానికి పరిశ్రమ-స్నేహపూర్వక విధానాల అవసరాన్ని నొక్కి చెప్పింది.కంపెనీ అంచనాల గురించి ఎంఐసి ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సీఈఓ రక్షిత్ మాథుర్ మాట్లాడుతూ, "భారతీయ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమకు 2025 కేంద్ర బడ్జెట్ కీలకమైన సమయంలో వస్తుంది. పర్యావరణ అనుకూలమైన మరియు ఇంధన-సమర్థవంతమైన పరిష్కారాల దిశగా ప్రపంచం ప్రయాణిస్తోన్న వేళ, దేశీయ తయారీని బలోపేతం చేసే మరియు ఆర్%డ%డి కార్యక్రమాలను ప్రోత్సహించే రీతిలో ప్రోత్సాహకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టడం చాలా అవసరం. అవి ప్రపంచవ్యాప్తంగా పోటీ పడటానికి వీలు కల్పిస్తాయి" అని అన్నారు

# భయపెడుతోన్న మౌంట్ ఇబు

● 20 రోజుల్లో వెయ్యిసార్లు ఇండోనేసియాలో అగ్నిపర్వతం విస్ఫోటం

ఇండోనేసియా: ఇండోనేసియా ప్రజలను మౌంట్ ఇబు అగ్నిపర్వతం వణికిస్తోంది. ఒక్క జనవరి నెలలోనే వెయ్యి సార్లు విస్ఫోటం చెందిందని ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. రానున్న రోజుల్లో దీని తీవ్రత మరింత ఎక్కువగా ఉండొచ్చన్న హెచ్చరికల నేపథ్యంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలను తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. నార్త్ మలుకు ప్రావిన్స్‌లోని హల్మహేరా ద్వీపంలోని మౌంట్ ఇబు జనవరి నుంచి విస్ఫోటం చెందుతూనే ఉంది. ఇప్పటివరకు దానినుంచి గాలిలోకి 0.3 కి.మీ. నుంచి 4 కి.మీ. వరకు బూడిద ఎగసిపడింది. తాజాగా ఆదివారం 1.5 కి.మీ. మేర పైవరకు బూడిద కనిపించింది. మౌంట్ ఇబు అబ్జర్వేషన్ పోస్ట్ వరకు శబ్దం వినిపించిందని ఇండోనేసియా జియోలాజికల్ ఏజెన్సీ వెల్లడించింది. ఇక ఒక్క ఆదివారమే 17సార్లు అగ్నిపర్వతం బద్దలైందని తెలిపింది. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా చుట్టుపక్కల ఆరు గ్రామాల్లోని మూడు వేల మంది గ్రామస్థులు ఖాళీ చేయాలని అధికారులు ఆదేశాలు ఇచ్చారు. ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే పలువురు గ్రామస్థులు అధికారుల హెచ్చరికలను పాటించేందుకు నిరాకరిస్తున్నారు. తమ పంటలను మధ్యలో వదిలి వచ్చేయడానికి వారు సిద్ధంగా లేరు. అయితే అధికారులు మాత్రం వారికి నచ్చజెబుతున్నారు. ఇండోనేసియాలోని క్రియాశీలక అగ్ని పర్వతాల్లో మౌంట్ ఇబు కూడా ఒకటి. అది గత జూన్ నుంచి మరింత క్రియాశీలకంగా మారింది.



# మూడో ప్రపంచ యుద్ధం జరగనివ్వను

● మధ్యప్రాచ్యంలో గందరగోళాన్ని అంతం చేస్తా ● అమెరికా నుండి అక్రమ వలసదారులను బహిష్కరిస్తా ● అమెరికా బలాన్ని, గర్వాన్ని పునరుద్ధరిస్తా ● నాకు టిక్‌టాక్ అంటే ఇష్టం ● విక్టరీ ర్యాలీలో డోనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షు డిగా డొనాల్డ్ ట్రంప్ సోమవారం రెండోసారి బాధ్యతలు చేపట్టారు. మరోసారి వైట్ హౌస్‌లోకి తిరిగి వస్తున్న ట్రంప్ అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మారుద్దాం అన్న తన నినాదాన్ని వినిపించారు ఆయన మద్దతుదారులు . ఈసారి ఈ ప్రమాణ వేడుకకు ప్రపంచ దేశాల ప్రముఖులు హాజరయ్యారు. , విపరీతమైన చలి కారణంగా వేడుకను బయట కాకుండా క్యాపిటల్ భవంతి లోపలే నిర్వ హించారు. భారతదేశం తరపున ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి కేంద్ర విదే శాంగ మంత్రి జైశంకర్ పాల్గొన్నారు. అంతకు ముందు జరిగిన విక్టరీ ర్యాలీలో పాల్గొన్న ట్రంప్ ప్రసంగించారు. ఈ ర్యాలీలో టిక్‌టాక్ నుండి ఉక్రెయిన్ , రష్యా మధ్య యుద్ధం వరకు ప్రతిదానిపై తన వైఖరి ఏమిటో ట్రంప్ స్పష్టం చేశారు. మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ (మాగా) ర్యాలీలో అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ " దేశ బాధ్యతలు చేపట్టకముందే, ఎవరూ ఊహించని విషయాలను మీరు చూస్తున్నారు" అని అన్నారు. అందరూ దీనిని 'ట్రంప్ ఎఫెక్ట్' అని పిలుస్తున్నారు. టిక్‌టాక్ తిరిగి వచ్చింది. టిక్‌టాక్‌ను కాపాడుకోవాలి ఎందుకంటే మనం చాలా ఉద్యోగాలను కాపాడాలన్నారు. ట్రంప్ ప్రసంగంలోని 10 ముఖ్య విషయాల గురించి తెలుసుకుందాం. మధ్యప్రాచ్యంలో గందరగోళాన్ని అంతం చేస్తామని, మూడవ ప్రపంచ యుద్ధం జరగకుండా నివారిస్తామని అన్నారు. అమెరికా నుండి అక్రమ వలసదారులను బహిష్కరిస్తాం. సరిహద్దులపై కఠినమైన నియంత్రణను విధిస్తాము. మా వ్యాపారాన్ని చైనాకు ఇవ్వడం ఇష్టం లేదు.

చాలా ఉద్యోగాలను ఆదా చేయాలి. అమెరికాను మళ్ళీ గొప్పగా చేయాలి. అమెరికా బలాన్ని, గర్వాన్ని పునరుద్ధరించాలి. ఇజ్రాయెల్-హమాస్ కాల్పుల విరమణ అమెరికాకు చారిత్రాత్మక విజయం. ఈ ఒప్పందం మన వల్లే కుదిరింది. మేము టిక్‌టాక్‌ను ప్రేమిస్తున్నాము. దానిని కాపాడుకోవాలి. టిక్‌టాక్ మళ్ళీ యుఎస్‌లో ప్రారంభమైంది.

అమెరికా టిక్‌టాక్‌లో 50శాతం వాటాను కలిగి ఉండాలనే షరతుపై నేను టిక్‌టాక్‌ను ఆమోదించడానికి అంగీకరించానని ఆయన అన్నారు. మేము మా పాఠశాలల్లో దేశభక్తిని పునరుద్ధరించబోతున్నాం. రాడికల్ వామపక్షవాదులను తరిమివేస్తాం. ఎన్నికల్లో తన విజయం గురించి ట్రంప్ మాట్లాడుతూ .. ఇది అమెరికా చరిత్రలో అతిపెద్ద రాజకీయ ఉద్యమం అని, 75 రోజుల క్రితం మన దేశంలో ఇప్పటివరకు అతిపెద్ద రాజకీయ విజయాన్ని సాధించామని అన్నారు. దీనికి ముందు ఎవరూ బహిరంగ సరిహద్దులు, జైళ్లు, మానసిక సంస్థలు, పురుషులు మహిళల క్రీడలు ఆడే విధానం, లింగమార్పిడి వ్యక్తుల గురించి కూడా ఆలోచించలేకపోయారని ట్రంప్ అన్నారు.

## కోల్‌కత్తా ట్రైనీ డాక్టర్ హత్యాచార కేసు
# దోషికి జీవిత ఖైదు

● అత్యంత అరుదైన కేసు కాదన్న కోర్టు ● భారతీయ న్యాయసంహితలోని పలు సెక్షన్ల కింద శిక్ష ఖరారు చేసిన సీల్దా కోర్టు ● బాధితురాలి కుటుంబానికి రూ. 17 లక్షల పరిహారం ఇవ్వాలని బంగాల్ ప్రభుత్వానికి ఆదేశం ● ఉరితీయాలన్న పశ్చిమబెంగాల్ సిఎం మమత ● నన్ను ఉద్దేశపూర్వకంగా ఇరికించారన్న దోషి సంజయ్ రాయ్



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా పెను సంచలనం రేపిన కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచారం కేసులో దోషి సంజయ్ రాయ్‌కు సీల్దా కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఈ కేసులో నిందితుడు సివిక్ వాలంటీర్ సంజయ్‌రాయ్‌ను భారతీయ న్యాయసంహితలోని 64, 66, 103/1 సెక్షన్ల కింద శనివారం దోషిగా తేల్చిన అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి అనిర్బన్ దాస్ సోమవారం మధ్యాహ్నం ఈమేరకు తీర్పు ఇచ్చారు. రూ.50 వేల జరిమానా కూడా విధించారు. అలాగే బాధితురాలి కుటుంబానికి రూ. 17 లక్షల పరిహారం చెల్లించాలని బంగాల్ ప్రభుత్వానికి ఆదేశించారు.

**'కావాలనే ఇరికించారు'** : కట్టుదిట్టమైన భద్రత మధ్య దోషి సంజయ్‌రాయ్‌ను సీల్దా కోర్టుకు తరలించారు. 500 మంది పోలీసులను మోహరించారు. శిక్ష ఖరారు చేయడానికి ముందు తన వాదనను వినిపించుకోవడానికి జడ్జి అతడికి అవకాశం కల్పించారు. తాను ఏ నేరమూ చేయలేదని ఈ సందర్భంగా సంజయ్ కోర్టులో చెప్పాడు. ఏ కారణం లేకుండానే తనను ఇందులో ఇరికించినట్లు వాపోయాడు. తనతో బలవంతంగా కాగితాలపై సంతకాలు చేయించారని, తాను అమాయకుడినని వాదించాడు. ఈ కేసుకు సంబంధించి పలు ఆధారాలు ధ్వంసమయ్యాయని తాను విన్నట్లు తెలిపాడు. మరోవైపు సీబీఐ తరపు న్యాయవాది మాట్లాడుతూ ఇది చాలా అరుదైన కేసని, ఈ ఘటన పౌర సమాజాన్ని ఎంతగానో కలచి వేసిందని గుర్తు చేశారు. దోషి సంజయ్‌రాయ్‌కు ఉరిశిక్ష విధించాలని కోరారు. వైద్యులకే రక్షణ లేకపోతే ఇంకేం చేయాలని, మరణశిక్ష మాత్రమే సమాజంలో విశ్వాసాన్ని పునరుద్ధరించగలదని వాదించారు. ఇరు పక్షాల వాదనలు జడ్జి ఇది అరుదైన కేసు కాదని పేర్కొంటూ, చివరకు జీవిత ఖైదు విధించారు. మరోవైపు పరిహారం తీసుకునేందుకు బాధితురాలి తల్లిదండ్రులు నిరాకరించారు. తమకు పరిహారం వద్దని, న్యాయం మాత్రమే కావాలని పేర్కొన్నారు. సంజయ్ రాయ్‌కు కోర్టు జీవిత ఖైదు విధించడంపై బంగాల్ సీఎం మమతా బెనర్జీ స్పందించారు.

# ముగిసిన అయ్యప్ప దర్శనం

● శబరిమల గుడి మూసివేత
● అయ్యప్పను దర్శించుకున్న 53లక్షల మంది
● రాజు చేతికి ఆలయ తాళాలు!

శబరిమల: కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలో మండలపూజ, మకరవిలక్కు సీజన్ వైభవంగా ముగిసింది. దీంతో ఆలయాన్ని సోమవారం ఉదయం మూసివేసినట్లు ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు(టీడీబీ) అధికారులు తెలిపారు. 2024-25 తీర్థయాత్ర సీజన్‌లో భక్తులు భారీ సంఖ్యలో అయ్యప్పను దర్శించుకున్నారని వెల్లడించారు. పందలం రాజకుటుంబ ప్రతినిధి త్రికేత్తనాల్ రాజరాజ వర్మ అయ్యప్ప దర్శనం చేసుకున్న తర్వాత సోమవారం ఉదయం 6.30 గంటలకు ఆలయాన్ని మూసివేశామని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు.

**ఆలయానికి పోటెత్తిన భక్తులు** : శబరిమలలోని అయ్యప్ప ఆలయానికి ఈ సీజన్‌లో భక్తులు పోటెత్తారు. రోజుకు లక్షలాది మంది భక్తులు అయ్యప్పను దర్శించుకున్నారు. మొత్తం 53 లక్షల మందికిపైగా భక్తులు అయ్యప్ప దర్శనం చేసుకున్నట్లు ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు తెలిపింది. సోమవారం ఉదయం 5 గంటలకు ఆలయాన్ని తెరిచి, తూర్పు మండపంలో గణపతి హోమం చేశామని వెల్లడించింది. ఆ తర్వాత మేల్శాంతి అరుణ్ కుమార్ నంబూద్రి అయ్యప్ప విగ్రహానికి విభూతాభిషేకం నిర్వహించి, దానిని రుద్రాక్షలతో అలంకరించారని ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు పేర్కొంది. 'హరివరాసనం' పారాయణం తర్వాత మేల్శాంతి ఆలయ దీపాలను ఆర్పి గర్భగుడిని అధికారికంగా మూసివేశారని టీడీబీ ప్రకటించింది. ఆపై ఆలయ తాళాలను రాజకుటుంబ సభ్యుడికి అప్పగించినట్లు వెల్లడించింది. "18 పవిత్ర మెట్లు దిగిన తర్వాత సంప్రదాయ వేడుకలు పూర్తయ్యాయి. పందలం రాజకుటుంబ సభ్యుడు, దేవస్వమ్ ప్రతినిధులు, మేల్శాంతి సమక్షంలో ఆలయ తాళాలను శబరిమల పరిపాలనాధికారి బిజు వీ నాథ్‌కు ఇచ్చారు. ఆ తర్వాత రాజ ప్రతినిధి, అయన పరివారం పందలం ప్యాలెస్‌కు బయలుదేరారు. తిరువాభరణం ఊరేగింపు జనవరి 23న పందలం చేరుకోనుంది" అని టీడీబీ పేర్కొంది.

**శబరిమలలో సోలార్ విద్యుత్ ప్లాంట్** : అలాగే శబరిమలలో సౌర విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుంది. ప్రపంచంలోనే పూర్తిగా సౌరశక్తితో నడిచే మొదటి విమానాశ్రయంగా ప్రసిద్ధి చెందిన కొచ్చి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (సీఐఏఎల్) సాంకేతిక సహకారంతో ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ విషయంపై టీడీబీ అధికారులు ఆదివారం సన్నిధానంలో సీఐఏఎల్ ఎండీ సుహాస్ చర్చించారు. శబరిమలలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుపై ప్రాథమిక చర్చలు జరిపామని టీడీబీ అధ్యక్షుడు పీఎస్ ప్రశాంత్ తెలిపారు. సీఎస్ఆర్ నిధులను ఉపయోగించి సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని టీడీబీ యోచిస్తోందని పేర్కొన్నారు.



## బాబా రామ్‌దేవ్‌పై
# అరెస్ట్ వారెంట్

న్యూఢిల్లీ: బాబా రామ్ దేవ్, పతంజలి ఎండీ ఆచార్య బాలకృష్ణపై కేరళ కోర్టు బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. పతంజలి ఆయుర్వేద అనుబంధ సంస్థ దివ్య ఫార్మసీ తప్పుదారి పట్టించే ప్రకటనలకు సంబంధించిన కేసులో అరెస్ట్ చేయాలని ఆదేశించింది. మందులు, వ్యాధుల నివారణపై దివ్య ఫార్మసీ తప్పుడు ప్రకటనలు ఇస్తున్నట్లు ఆ రాష్ట్రంలో పలు కేసులు నమోదయ్యాయి. వీటికి సంబంధించి కోర్టు ముందు హాజరు కాకపోవడంతో అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. దివ్య ఫార్మసీ తప్పుడు ఆరోగ్య ప్రకటనల వల్ల కేరళ రాష్ట్రంలో పలు కేసులు నమోదు చేయడానికి కారణమయ్యాయి.ఈ కేసుకు సంబంధించి బాబా రామ్‌దేవ్, బాలకృష్ణ కోర్టు ముందుకు హాజరుకాకపోవడంతో, కోర్టు వారిపై అరెస్టు వారెంట్ జారీ చేసింది.

మూడేళ్ల క్రితం కేరళ రాష్ట్రానికి చెందిన ఆప్తమాలజిస్ట్ వైద్యుడు కేవీ బాబు ఈ ఫిర్యాదుతో కేరళలో పది కేసులు, ఉత్తరాఖండ్‌లో ఒక కేసు నమోదయ్యాయి. పతంజలికి సంబంధించిన కార్యాలయాన్నింటికీ ఆదేశాలు జారీ చేసింది. అలాగే 1954 డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమిడీస్ (అభ్యంతకర యాడ్స్) చట్టాన్ని ఉల్లంఘించినందుకు పతంజలిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచనలు చేసింది. ఇదిలాఉండగా పతంజలి ఆయుర్వేద ప్రొడక్ట్స్ బీపీ, షుగర్ లాంటి వ్యాధులతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలను నయం చేస్తాయని గతంలో యాడ్స్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై సుప్రీంకోర్టు కూడా వీళ్లకు మొట్టికాయలు వేసింది.

# కుంభమేళాతో.. 12లక్షల మందికి తాత్కాలిక ఉపాధి

● పుణ్యస్నానాలకు 40కోట్ల మందికిపైగా భక్తులు వచ్చేఅవకాశం ● తాత్కాలిక వైద్య శిబిరాలలో 1.5 లక్షల మంది నర్సులు, పారామెడిక్స్ స్టాఫ్ ● 2 లక్షల మంది ఐటీ రంగ నిపుణులకు డిమాండ్ ● ఆహార ఉత్పత్తులు, ప్రసాదాల తదితరాలతో లక్షమందికి ఉపాధి



ప్రయాగ్‌రాజ్: ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా తో ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ కళకళలాడుతోంది. జనవరి 13న మొదలై ఫిబ్రవరి 26 వరకు మొత్తంగా 45 రోజుల పాటు జరగనున్న ఈ కార్యక్రమానికి 40కోట్ల మందికిపైగా భక్తులు వచ్చి, పుణ్యస్నానాలు ఆచరించనున్నారని అంచనా. ఈ స్థాయిలో భక్తజనసంద్రమైన ప్రయాగ్‌రాజ్.. లక్షలాదిమందికి ఉపాధి కల్పిస్తోంది. 12 లక్షల తాత్కాలిక ఉద్యోగాల సృష్టి జరిగిందని గ్లోబల్ టెక్నాలజీ అండ్ డిజిటల్ టాలెంట్ సొల్యూషన్స్ ప్రొవైడర్ ఎన్ఎల్‌బీ సర్వీసెస్ అంచనావేసింది. వివిధ రంగాల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఆ సంస్థ సీఈఓ సచిన్ అలగ్ ఈ లెక్కలు వేశారు. ఈ సుప్రసిద్ధ ఆధ్యాత్మిక కార్యక్రమంతో ఉత్తర్‌ప్రదేశ్‌లో ఆర్థికవృద్ధి, తాత్కాలిక ఉపాధి కల్పన జరుగుతుందని సచిన్ అభిప్రాయపడ్డారు.

ఆ ప్రభావం పలు రంగాలపై కనిపిస్తుందన్నారు. ఒక్క పర్యాటక, ఆతిథ్య రంగాల్లోనే సుమారు 4.5 లక్షల మందికి ఉపాధి లభించొచ్చని అన్నారు. హోటల్ స్టాఫ్, టూర్ గైడ్, పోర్టర్లు, ట్రావెల్ కన్సల్టెంట్లు, ఈవెంట్ కోఆర్డినేటర్లుగా పలువురికి పనిదొరుకుతుందని అన్నారు. ఇక రవాణా రంగంలో డ్రైవర్లు, సప్లై చైన్ మేనేజర్లు, ఇతర సేవలు అందించేందుకు 3 లక్షల మంది అవసరం ఉండొచ్చన్నారు. తాత్కాలిక వైద్య శిబిరాలతో 1.5 లక్షల మంది నర్సులు, పారామెడిక్స్, ఇతర వైద్య సిబ్బందికి అవకాశాలు దక్కుతాయని అన్నారు. దర్శన్ యాప్స్, రియల్ టైం ఈవెంట్ అప్‌డేట్ ప్లాట్‌ఫామ్స్, సైబర్ సెక్యూరిటీ వంటి విభాగాల్లో సేవలు అందించడానికి సుమారు 2 లక్షల మంది అవసరం ఉండటంతో ఐటీ రంగ నిపుణులకు డిమాండ్ ఏర్పడుతుందని ఆయన తెలిపారు. ఆహార ఉత్పత్తులు, ప్రసాదాలు కొనేవారి సంఖ్య భారీగా పెరగడంతో సుమారు లక్షమంది ఉపాధి లభించిందని వెల్లడించారు.

## ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి
# బీసీ కళాకారుల మద్దతు

● రాష్ట్ర వ్యాప్తంగా ప్రదర్శనలు ● జనగామ నుండి మొదలు వరంగల్ కరీంనగర్‌లలో దూం దాంలు ● ఒకవైపు కళా బృందాల చైతన్య కార్యక్రమాలు ● మరోవైపు రెండో రోజు గా కొనసాగుతున్న సైకిల్ యాత్ర ● సైకిల్ యాత్రకు సంఘీభావ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ● మాదిగల మహా ప్రదర్శనకు బీసీలుగా మద్దతిద్దాం ● బీసీ నేత దరువు అంజన్న



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఈ దేశ మూలవాసులైన మాదిగలు వెనుకబడ్డ మాట వాస్తవమని, వారి బతుకుల్లో వెలుగులు నింపాలన్న ఆశయంతో 1994 లో ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మొదలైన దండోరా ఉద్యమం నేటికీ 30 సంవత్సరాలు పూర్తి కావస్తున్నదని, ఇప్పటివరకు వేసిన అన్ని కమిషన్లు ఎస్సీ ఎ బి సి డి వర్గీకరణ జరగవలసిందే అని చెప్పినప్పటికీ, సుప్రీంకోర్టు సైతం ఆగస్టు ఒకటో తారీఖున ఎస్సీ వర్గీకరణ జరగవలసిందని చెప్పినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా ఇప్పటికీ అమలు చేయాలేదని అందుకే ఫిబ్రవరి ఏడవ తారీఖున హైదరాబాద్ మహానగరంలో మందకృష్ణ మాదిగ జరపతల పెట్టిన లక్ష డప్పులు వేల గొంతుల మహాప్రదర్శనకు బీసీలుగా తరలిరావాలని బీసీ కవులు కళాకారులు మేధావుల ఐక్యవేదిక కన్వీనర్ దరువు అంజన్న పిలుపునిచ్చారు. ఉద్యమకారులు,కవి మోహన్ బైరాగి మాట్లాడుతూ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ప్రజాస్వామికమైన డిమాండ్ అని దానిని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు, ఈ మహా ప్రదర్శనకు ఎస్టీ,బీసీలు, ఓసీలు సైతం మద్దతు ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. మహా ఆది జాంబవంతు వారసులైనలైన మాదిగలు ఎంతో వెనుక బాటుతనానికి గురవుతున్నారని అందుకే ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేసి దళితవాడ బతుకుల్లో వెలుగులు నింపాలని దరువు అంజన్న ఆశాభావం వ సిరిసిల్ల పట్టణంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో బీసీ కవులు కళాకారులు మేధావుల ఐక్యవేదిక కన్వీనర్ దరువు అంజన్న మాట్లాడుతూ, గత 30 సంవత్సరాలుగా జరుగుతున్న మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఒక నిరంతర పోరాటమని, ఈ పోరాటంలో ఎందరో వీర మరణం చెందారని వారి మరణం వృధా కాదని త్వరలో జరగబోయే ఎస్సీ వర్గీకరణ దానికి తార్కానమని పేర్కొన్నారు, పోరాటంలో ఒదిన సురేందర్ మాదిగ భారతి మాదిగకు జోహార్ జోహార్లు అర్పించారు, సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ చేయడం సమంజసం అని చెప్పిన, కమీషన్లు సైతం ఎస్సీ వర్గీకరణ జరగాలని పేర్కొన్న, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా ప్రకటించడం లేదని అందుకే తప్పక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి ఎస్సీ వర్గీకరణను అధికారికంగా ప్రకటించాలని ఆయన కోరారు. ప్రముఖ రచయిత మోహన్ బైరాగి మాట్లాడుతూ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ నూటికి నూరుపాళ్ళు ప్రజాస్వామిక హక్కుని కనుక దానిని అమలు చేయాలని కోరారు, మందకృష్ణ మాదిగ అన్న అలుపెరుగని సూర్యుని వలె పోరాటం కొనసాగిస్తున్నారని పోరాటం చివరి దశకు వచ్చిందని దానిని ప్రభుత్వాలు అధికారికంగా అమలు చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కవి గాయకులు జగిత్యాల సతీష్ పాల్గొన్నారు.

# ప్రపంచ ఆర్థిక సదస్సుకు స్మృతి ఇరానీ

● అలయన్స్ ఫర్ గ్లోబల్ గుడ్ చైర్‌పర్సన్‌గా హాజరు ● వర్చువల్‌గా ప్రసంగించనున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ● ప్రపంచ ఆర్థిక సదస్సును ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వర్చువల్‌గా ప్రసంగించనున్నారు ● ఈసారి ప్రత్యేకత ఏమిటంటే, బిజెపి నాయకురాలు, కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ ప్రభుత్వ ప్రతినిధిగా కాకుండా సిఐఐ ఫోరమ్ ప్రతినిధిగా, అలయన్స్ ఫర్ గ్లోబల్ గుడ్ చైర్‌పర్సన్‌గా ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరుకానున్నారు ● మొత్తం మూడు సెషన్లలో స్మృతి ఇరానీ ప్రసంగం



స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సుకి ఇవాళ ప్రారంభం కానుంది.. ప్రపంచ ఆర్థిక సదస్సు సోమవారం శుక్రవారం వరకు ఐదు రోజులపాటు జరుగుతుంది. ఈ ప్రపంచ ఆర్థిక సదస్సు లో ప్రపంచంలోని వ్యాపార, రాజకీయ దిగ్గజాలు, పారిశ్రామిక వేత్తలు, ప్రజాప్రతినిధులు, పలు దేశాల ప్రతినిధులు హాజరుకానున్నారు. అయితే.. ఈ ప్రపంచ సదస్సులో పెట్టుబడులు పెట్టేందుకు తాము ఎలాంటి అవకాశాలు కల్పిస్తున్నాం.. పెట్టుబడులు పెట్టడానికి సౌకర్యాలు, తదితర అంశాలను ప్రతినిధులు.. వివరించనున్నారు.. మొత్తంగా ప్రపంచంలోని 70 ముఖ్యమైన, శక్తివంతమైన దేశాలకు చెందిన రాజకీయ నాయకులు, ఆర్థికవేత్తలు ఈ సమావేశంలో పాల్గొంటారు. ఈ ప్రపంచ ఆర్థిక సదస్సును ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వర్చువల్‌గా ప్రసంగించనున్నారు. ఈసారి ప్రత్యేకత ఏమిటంటే, బిజెపి నాయకురాలు, కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ ప్రభుత్వ ప్రతినిధిగా కాకుండా ఫోరమ్ ప్రతినిధిగా, అలయన్స్ ఫర్ గ్లోబల్ గుడ్ చైర్‌పర్సన్‌గా ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరుకానున్నారు. బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో సెంటర్ ఫర్ ఉమెన్ లీడర్‌షిప్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే.. అయితే.. అలయన్స్ ఫర్ గ్లోబల్ గుడ్ చైర్‌పర్సన్‌గా స్మృతి ఇరానీ ప్రపంచ వేదికపై తన అభిప్రాయాలను పంచుకోనున్నారు. 5 రోజుల పాటు జరిగే ప్రపంచ ఆర్థిక వేదిక చర్చల్లో మూడు సెషన్లలో స్మృతి ఇరానీ వక్తగా ప్రసంగించనున్నారు.

జనవరి 22న 2 సెషన్లలో, జనవరి 23న 1 సెషన్‌లో స్మృతి ఇరానీ ఈ ప్రపంచ వేదికపై భారత్ లో అవకాశాలు, మహిళల పాత్ర గురించి తన అభిప్రాయాలను పంచుకుంటారు.జనవరి 22న, ఆమె ప్రపంచ ఆర్థిక వేదికలో ఒక సెషన్‌ను మోడరేట్ చేస్తారు. తన మొదటి సెషన్‌లో, స్మృతి ఇరానీ విద్యా సంస్కరణలు, లింగ సమానత్వం, స్కేలబుల్ ఆర్థిక విధానాలకు మద్దతు ఇవ్వడం వంటి అంశాలపై మాట్లాడుతారు.ప్రపంచ ఆర్థిక వేదిక రెండవ సెషన్‌లో వ్యవస్థాగత సంస్కరణలపై స్మృతి ఇరానీ.. శక్తి లింగ సమానత్వం అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తంచేస్తారు. జనవరి 23న, స్మృతి ఇరానీ తన మూడవ ప్రసంగంలో మహిళా శిశు అభివృద్ధి మంత్రిగా పోషకాహారంలో మార్పు తీసుకురావడానికి నాయకత్వం వహించిన తీరు, అనుభవాలను పంచుకుంటారు. భారత ప్రతినిధి బృందంలో ఐదుగురు కేంద్ర మంత్రులు, ముగ్గురు ముఖ్యమంత్రులు, అనేక రాష్ట్రాల మంత్రులు, అలాగే దాదాపు 100 మంది ముఖ్య కార్యనిర్వాహక అధికారులు , ప్రభుత్వ, పౌర సమాజం, కళలు, సంస్కృతి రంగాలకు చెందిన ప్రముఖ వ్యక్తులు ఉన్నారు.

కేంద్ర సమాచార, ప్రసార మంత్రి అశ్విని వైష్ణవ్ భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తారు. ఈ సమావేశానికి మరో నలుగురు కేంద్ర మంత్రులు సిఆర్ పాటిల్, చిరాగ్ పాశ్వాన్, జయంత్ చౌదరి, కె రామ్ మోహన్ నాయుడు కూడా హాజరుకానున్నారు.వీరితో పాటు మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడ్నవీస్, ఎన్ చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి కూడా ఈ సమావేశానికి హాజరు కానున్నారు. కేంద్ర మంత్రిగా స్మృతి ఇరానీ గత ప్రపంచ ఆర్థిక వేదికలో భారత ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహించిన బృందంలో ప్రముఖ పాత్ర పోషించడం గమనార్హం.

# అమల్లోకి 'సీజ్ ఫైర్' డీల్

● హమాస్ చెర నుంచి ముగ్గురు ఇజ్రాయెల్ బందీలు విడుదల
● గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం అమలు ● ఎట్టకేలకు శాంతి!




గాజా : గాజాలో ఎట్టకేలకు కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. స్థానిక కాలమానం ప్రకారం 8.30 గంటలకే ఇది అమల్లోకి రావాల్సి ఉండగా దాదాపు మూడు గంటలు ఆలస్యమైంది. ఇజ్రాయెల్‌కు చెందిన ముగ్గురు బందీలను హమాస్ విడుదల చేసింది. గాజాకు చేరుకున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులకు వారిని అప్పగించింది. అనంతరం బందీలతో కలిసి పయనమైన రెడ్‌క్రాస్ ప్రతినిధులు వారిని ఇజ్రాయెల్ సైన్యం చెంతకు చేర్చారు. రోమి గోనెన్ (24), ఎమిలీ దమారీ (28), డోరాన్ స్టెయిన్‌బ్రేచర్ (31)లు విడుదలైన వారిలో ఉన్నారు. ఈ పరిణామంతో ఇజ్రాయెల్ పౌరుల్లో ఆనందం నెలకొంది.

**గాజాలో ఎట్టకేలకు శాంతి** : అంతకుముందు మూడు గంటలు ఆలస్యంగా గాజాలో శాంతి ఒప్పందం అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. హమాస్ నుంచి ఇజ్రాయెలీ బందీల జాబితా విడుదలలో జాప్యం కారణంగా ఒప్పందం అమలులో ఆలస్యమైంది. చివరకు నేడు విడుదల చేయనున్న ముగ్గురు బందీల వివరాలను హమాస్ సోషల్ మీడియా వేదికగా విడుదల చేసింది. దీన్ని ఇజ్రాయెల్ అంగీకరించడంతో ఎట్టకేలకు ఒప్పందం అమలుకు మార్గం సుగమమైంది. శాంతిస్థాపన చర్యలపై గాజాలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. పెద్దఎత్తున పాలస్తీనీయులు స్వస్థలాలకు పయనమయ్యారు.

పదిహేను నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలుకుతూ ఇజ్రాయెల్- హమాస్ ఇటీవల ఓ అంగీకారానికి వచ్చాయి. అయితే హమాస్ చెర నుంచి విడుదల కావాల్సిన బందీల జాబితా అందేవరకు ఒప్పందం అమలుకు ముందుకొచ్చే ప్రస్తకే లేదని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో హమాస్ ఒప్పందాన్ని ఆలస్యం చేస్తోందని ఇజ్రాయెల్ సైన్యం ఆరోపించింది. అందుకే తమ సైన్యం గాజాలో దాడులు కొనసాగిస్తోందని ఐడీఎఫ్ అధికార ప్రతినిధి డేనియల్ హగారీ చెప్పారు. ముగ్గురు బందీల పేర్లను హమాస్ విడుదల చేసేంత వరకూ ఒప్పందం అమల్లోకి రాదని హగారీ కూడా చెప్పారు. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ సేనలు గాజాపై దాడులు చేసినట్లు గాజా ఆరోగ్యశాఖ తెలిపింది. ఈ దాడుల్లో ఎనిమిది మంది మృతి చెందగా, 25 మంది గాయపడినట్లు వెల్లడించింది. సాంకేతిక కారణాలతో బందీల వివరాలు అందజేయడంలో ఆలస్యమయ్యిందని హమాస్ చెప్పింది.

ఎట్టకేలకు వివరాలు వెల్లడించడం వల్ల కాల్పుల విరమణ అమలుకు మార్గం సుగమమైంది. మూడు దశల్లో ఒప్పందం సాగనుండగా, తొలి దశలో 42 రోజులు తాత్కాలిక కాల్పుల విరమణ జరుగుతుంది. ఈక్రమంలో తమ చెరలో ఉన్న 33 మంది బందీలను హమాస్ విడుదల చేయనుంది. ఇందుకు ప్రతిగా తమ కారాగారాల్లో ఉన్న 737 మంది పాలస్తీనా ఖైదీలకు ఇజ్రాయెల్ విడుదల చేయనుంది. ఖైదీలతో పాటు 2023 అక్టోబరు 7న హమాస్ చేసిన దాడులతో సంబంధం లేని 1,167 మంది గాజా వాసులకు కూడా స్వేచ్ఛ లభించనుంది. తొలి దశలో జనావాస ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ దళాలు వైదొలగనున్నాయి. భారీస్థాయిలో మానవతా సాయం కూడా గాజాలోకి ప్రవేశించనుంది. రెండో దశలో మిగిలిన బందీలను హమాస్ విడుదల చేస్తుంది.

# మత విద్వేషాలు సృష్టించే ప్రయత్నాలు

● ఎట్టిపరిస్థితిలోనూ సహించబోమన్న మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ● లౌకిక రాజకీయాలకు మా పార్టీ కట్టుబడి ఉందని స్పష్టీకరణ

జల్నా: లౌకిక రాజకీయాలకు తమ పార్టీ కట్టుబడి ఉందని.. రాష్ట్రంలో మతపరమైన విద్వేషాలను వ్యాప్తి చేసే ప్రయత్నాలను సహించబోమని మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ అన్నారు. సోమవారం ఆయన జాల్నాలో జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తన సారథ్యంలోని ఎన్సీపీలో కళంకిత వ్యక్తులకు చోటు ఉండదని తేల్చి చెప్పారు. "మహారాష్ట్ర ఎప్పుడూ ప్రగతిశీల ఆలోచనలు, సామాజిక సామరస్యానికి నిలయం. ఎన్సీపీ ఐక్యమత్యం, లౌకికవాదం వైపే నిలబడుతుంది. వివిధ వర్గాల్లో విద్వేష బీజాలను నాటే వారిని, విభజన రాజకీయాల్లో పాల్గొనేవారిని మేం సహించం. కళంకిత వ్యక్తులను మన పార్టీలో చేర్చుకోవద్దు" అని పార్టీ శ్రేణులను కోరారు. "రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న మాఝీ లడ్కీ బెహన్ యోజన ఆర్థికంగా వెనుకబడిన మహిళల కోసమే. ఆదాయపు పన్ను చెల్లించే వారు సైతం నెలవారీ నగదు బదిలీ పథకం ప్రయోజనాలను పొందుతున్నారు. తమకు తాముగా వారంతా ఆ ప్రయోజనాన్ని వదులుకోవాలి. అర్హులైన లబ్ధిదారులు వచ్చే నెల నుంచి రూ.1500 చొప్పున అందుకుంటారు" అన్నారు. ఈవీఎంలపై విపక్షాల ఆరోపణలు అర్థంలేనివని కొట్టిపారేసిన అజిత్ పవార్.. స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# హస్తిన పీఠం కోసం అంతా

# ఫ్రీ... ఫ్రీ... ఫ్రీ....

## అనుచితాలు మరచి ఉచితాలు

## అన్ని పార్టీలదీ అదే వరుస

దేశ రాజధాని ఢిల్లీలో ఎన్నికల హీట్ తారాస్థాయికి చేరింది. నామినేషన్ల దాఖలు ప్రక్రియ పూర్తికావడంతో పార్టీల అభ్యర్థులు పూర్తిస్థాయిలో ప్రజల్లోకి వెళ్తూ ప్రచార పర్వంలో వేగం పెంచారు. మొత్తం 70 అసెంబ్లీ నియోజకవర్గాలకుగాను 981 మంది అభ్యర్థులు 1,521 నామినేషన్లు దాఖలు చేశారు. ఫిబ్రవరి 5న ఎన్నికల పోలింగ్ జరగనుండగా.. ఫిబ్రవరి 8న ఫలితాలు వెల్లడికానున్నాయి. అయితే, ప్రధాన పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు మహిళా ఓటర్లను టార్గెట్ చేశాయి. ఈ క్రమంలో వారిని ఆకర్షించేందుకు హామీల వర్షం కురిపిస్తున్నాయి.

**ఢిల్లీలో మరోసారి అధికార పీఠాన్ని దక్కించుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రయత్నాలు చేస్తుంది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలుసైతం అధికారమే లక్ష్యంగా వ్యూహాలను అమలు చేస్తున్నాయి. ఈ ఎన్నికల్లో విజయం సాధించాలంటే మహిళా ఓటర్ల పాత్ర కీలకమని మూడు ప్రధాన పార్టీలు భావిస్తున్నాయి. ఢిల్లీలో నమోదైన ఓటర్లలో 46శాతం అంటే సుమారు 71లక్షల మంది మహిళా ఓటర్లే ఉన్నారు. అయితే, ప్రస్తుతం ఎన్నికల సంఘం పేర్కొన్న వివరాల ప్రకారం.. సగానికిపైగా మహిళా ఓటర్లే ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఎన్నికల బరిలో నిలిచిన మూడు ప్రధాన పార్టీలు మహిళా ఓటర్లే టార్గెట్ గా హామీల వర్షం కురిపిస్తున్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ మహిళలకు నెలకు రూ.2,100 అందజేస్తామని ప్రకటించగా.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మరో అడుగు ముందుకేసి రూ.2,500 ఇస్తామని ప్రకటించాయి. గర్భిణీలకు ఆర్థి సహాయం, ప్రభుత్వ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం.. ఇలా అనేక హామీలను ఇచ్చాయి.**



## భారతీయ జనతా పార్టీ

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో భారతీయ జనతా పార్టీ (బిజెపి) మహిళలకు రూ. 2,500 మరియు గర్భిణీ స్త్రీలకు రూ. 21,000 నెలవారీ సాయం అందజేస్తామని హామీ ఇచ్చింది.

కేంద్ర ఆరోగ్య మంత్రి, పార్టీ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా ఆవిష్కరించిన బీజేపీ మేనిఫెస్టో ఢిల్లీలోని నిరుపేద మహిళలకు రూ.500కే ఎల్‌పీజీ సిలిండర్లు అందజేస్తామని హామీ ఇచ్చింది. సంక్షేమం, సుపరిపాలన, అభివృద్ధి, మహిళా సాధికారత, రైతుల ప్రగతిపైనే బీజేపీ ప్రధాన దృష్టి అని ఆయన నొక్కి చెప్పారు. అభివృద్ధి చెందిన ఢిల్లీకి మా 'సంకల్ప్ పత్ర' పునాది" అని ఆయన అన్నారు. 60 నుంచి 70 ఏళ్లలోపు ఉన్న వృద్ధులకు రూ.2,500, 70 ఏళ్లు నిండిన వారికి రూ.3,000 అధిక పెన్షన్ అందజేస్తామని బీజేపీ హామీ ఇచ్చింది.

హెూలీ మరియు దీపావళి రోజున ఒక్కో సిలిండర్ ఉచితంగా ఇవ్వబడుతుంది. 5 రూపాయలకే పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో జుగ్గీ-ఝోప్డి (జెజె) క్లస్టర్లలో అటల్ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తామని బిజెపి హామీ ఇచ్చింది . "తిరిగి 2020లో, మేము 500 వాగ్దానాలు చేసాము మరియు మేము 499ని అందించాము99.99 శాతం పూర్తి చేసాము. 2019లో, మేము 235 వాగ్దానాలకు హామీ ఇచ్చాము మరియు 225 నెరవేర్చాము, మిగిలినవి అమలు దశలో ఉన్నాయి, 95.5 శాతానికి చేరుకున్నాయి" అని నడ్డా చెప్పారు.

బీజేపీ అధికారంలోకి వస్తే అరవింద్ కేజ్రీవాల్ ప్రారంభించిన సంక్షేమ పథకాలన్నింటికీ స్వస్తి పలుకుతుందని ఆప్ ద్వారా పుకార్లు వ్యాపించడం గమనార్హం. ఈ విషయంపై నడ్డా వివరణ ఇస్తూ.. ప్రస్తుతం ఉన్న సంక్షేమ పథకాలన్నీ కొనసాగుతాయని నేతలు హామీలు ఇస్తున్నరు.

ముఖ్యంగా ప్రతిపక్ష కాంగ్రెస్ కూడా మహిళలకు నెలవారీ రూ.2,500 అందజేస్తామని, అధికార ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రతి నెలా మహిళలకు రూ.2,100 ఇస్తామని హామీ ఇచ్చింది.ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించి, ఫిబ్రవరి 8న ఫలితాలు వెల్లడికానున్నాయి. చివరిసారి 2020లో బీజేపీ కేవలం 8 సీట్లు గెలుచుకోగా, ఆప్ 62 సీట్లు గెలుచుకుంది.

## కాంగ్రెస్ హామీలు వరద

దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీలన్నీ అభ్యర్థుల లిస్ట్, మేనిఫెస్టోలపై కసరత్తును ముమ్మరం చేస్తున్నాయి. ఈసారి ఎలగైనా దిల్లీలో అధికారంలోకి రావాలన్న లక్ష్యంతో.. ప్రజలపై హామీల వర్షం కురిపిస్తోంది కాంగ్రెస్ పార్టీ. ఇప్పటివరకు ఐదు హామీలను ఫైనలైజ్ చేసింది. అవేంటంటే.. ఉచిత విద్యుత్, వంట కోసం సబ్సిడీ ఎల్పీజీ సిలిండర్లు- ఉచిత రేషన్ కిట్లు వంటి హామీలను కాంగ్రెస్ ప్రకటించింది. దిల్లీలో తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే హామీలను కచ్చితంగా నెరవేరుస్తామని స్పష్టం చేసింది. మహిళలకు నెలవారీ భృతి, నివాసితులకు ఆరోగ్య బీమా, నిరుద్యోగ యువతకు గతంలో ప్రకటించిన స్టైఫండ్లకు ఇవి అదనం అని పార్టీ వర్గాలు తెలిపాయి.దిల్లీలో అధికారంలోకి వచ్చిన తొలి కేబినెట్ సమావేశంలోనే ఈ హామీలను నెరవేరుస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన 13 నెలల్లోనే కాంగ్రెస్ అన్ని హామీలను నెరవేర్చిందంటూ.. "దిల్లీ ప్రజలు అరవింద్ కేజ్రీవాల్ను మూడుసార్లు సీఎంగా, నరేంద్ర మోదీని మూడుసార్లు ప్రధానిగా చూశారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, ఉద్యోగాలు కల్పించడం, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో అటు దిల్లీ, ఇటు కేంద్ర ప్రభుత్వం విఫలమయ్యాయి. షీలా దీక్షిత్ సీఎంగా ఉన్న సమయంలో కాంగ్రెస్ మూడు పర్యాయాలు అధికారంలో ఉన్న కాలాన్ని ప్రజలు ఇప్పుడు మిస్ అవుతున్నారు. దేశంలోనే అతిపెద్ద నెట్వర్క్ ఉన్న దిల్లీ మెట్రోను తీసుకొచ్చారు. దిల్లీలో అభివృద్ధి పనులన్నీ కాంగ్రెస్ చేసినవే," అని అన్నారు. 300 యూనిట్ల ఉచిత విద్యుత్, గృహ వినియోగదారులకు రూ.500కే ఎల్పీజీ సిలిండర్లు, రేషన్ కిట్లు, "ప్యారీ దీదీ యోజన" కింద మహిళలకు రూ.2,500 భృతి, ప్రతి నివాసికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా, విద్యావంతులు, నిరుద్యోగ యువతందరికీ నెలకు రూ.8,500 స్టైఫండ్ ఇస్తామని కాంగ్రెస్ తరఫున రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర, దేవేందర్ యాదవ్ దిల్లీ న్యాయ్ యాత్ర సందర్భంగా ఈ హామీలను ఖరారు చేసినట్లు కిషన్ రెడ్డి తెలిపారు. కేజ్రీవాల్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకంలో కుంభకోణం జరిగిందని, పంపిణీ సంస్థల ఖాతాలను ఆడిట్ చేయడానికి కేజ్రీవాల్ నిరాకరించారని దిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన 300 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీని డైరెక్ట్ బ్యాంక్ ట్రాన్స్ఫర్స్ (డీబీటీ) ద్వారా పారదర్శకంగా అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఉచిత రేషన్ కిట్లో ఐదు కిలోల బియ్యం, 2 కిలోల చక్కెర, 6 కిలోల పప్పులు, 250 గ్రాముల టీ ఆకులు, ఒక లీటరు వంట నూనె ఉంటాయని ఆయన చెప్పారు.70 మంది సభ్యులు ఉండే దిల్లీ అసెంబ్లీకి 2025 ఫిబ్రవరి 5న ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఈసారి కూడా అధికారాన్ని నిలబెట్టుకోవాలని అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ ప్రయత్నిస్తోంది. మరోవైపు కేజ్రీవాల్ని గద్దె దించేందుకు బీజేపీ తీవ్రస్థాయిలో కృషిచేస్తోంది. వీటి మధ్య కాంగ్రెస్ కూడా తన బలాన్ని పెంచుకోవాలని ఆశిస్తోంది.




## ఆమ్ ఆద్మీ పార్టీ హామీలు..




ఆమ్ ఆద్మీ పార్టీ కేజ్రీవాల్ గ్యారంటీ పేరుతో ఎన్నికలకు సిద్ధమైంది. ఉన్న హామీలకు తోడుగా మరిన్ని ఉచితాలు ప్రకటించనుంది. ఆప్ మేనిఫెస్టోలో 8-10 హామీలు ఉండనున్నాయి. మహిళలకు ఉచిత విద్యుత్, నీరు, ఆరోగ్యం, విద్య, తీర్థయాత్రలు, బస్సు యాత్రతో పాటు మౌళిక సదుపాయాల కల్పన ఉండనుంది. ముఖ్యంగా ఈసారి రెండు ప్రధాన పథకాలు ప్రారంభించేందుకు యోచిస్తోంది. ఆప్ మహిళా సమ్మాన్ యోజన, సంజీవని యోజన పేరుతో రెండు పథకాలు ప్రారంభించనుంది. ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ ప్రయోగించనున్న కొత్త పథకాలు మహిళా సమ్మాన్ యోజన, సంజీవని. మహిళా సమ్మాన్ యోజనలో భాగంగా ఆదాయపు పన్ను చెల్లించనివారిలో మహిళలకు నెలకు 1000 రూపాయల భరణాన్ని 2100 కు పెంచనుంది. ఇక సంజీవని యోజనలో భాగంగా 60 ఏళ్లు పైబడినవారికి ఉచితంగా ఆరోగ్య సంరక్షణ అందించనున్నారు. పూజారి గ్రంథి సమ్మాన్ యోజనలో భాగంగా నెలకు 18 వేల రూపాయలు పూజారులకు వేతనం అందుతుంది.

ఇవి కాకుండా ఆటో రిక్షా డ్రైవర్లకు సామాజిక భద్రతకై మరో పథకం ఉంటుంది. 15 లక్షల విలువైన జీవిత, ప్రమాద బీమా ఉంటుంది. ఇంట్లో ఆడపిల్లల పెళ్లి ఖర్చులకై 1 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ఉంటుంది. ఏడాదికి రెండుసార్లు 2500 రూపాయలు యూనిఫాం అలవెన్స్ విద్యార్థులకు ఇస్తారు. వీటన్నింటితో పాటు నీటి బిల్లుల మాఫీ, స్వచ్ఛమైన తాగునీరు అందించనుంది.

ఆప్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రస్తుతం మహిళలకు నెలకు వెయ్యి సహాయం అందిస్తుండగా.. దానిని రూ.2,100 పెంచుతామని పేర్కొంది. వృద్ధులందరికీ ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చింది. దేవాలయాల్లో పూజారులకు నెలకు రూ.18వేలు. దళిత వర్గాల విద్యార్థులకు అంబేద్కర్ స్కాలర్ షిప్ లు. విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణాలు, అదనంగా విద్యార్థినీలందరికీ మెట్రో ఛార్జీలపై 50శాతం తగ్గింపు సౌకర్యం కల్పిస్తామని ఆప్ పేర్కొంది. ప్రస్తుతం ఆప్ ప్రభుత్వం ఢిల్లీలో అన్ని ప్రభుత్వ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పిస్తుంది.



## టీమిండియా నుంచి వేటు.. డీఎస్పీ సిరాజ్ కీలక నిర్ణయం

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025తో పాటు ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌కు ఎంపిక చేసిన భారత జట్టులో స్టార్ పేసర్, హైదరాబాద్ డీఎస్పీ మహమ్మద్ సిరాజ్‌కు అవకాశం దక్కలేదు. ఇటీవల ముగిసిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో సిరాజ్ దారుణంగా విఫలమయ్యాడు. దాంతో టీమిండియా మేనేజ్‌మెంట్ అతనిపై వేటు వేసింది. గత మూడు, నాలుగేళ్లుగా టీమిండియాలో రెగ్యులర్ ఆటగాడిగా కొనసాగిన సిరాజ్‌ను ఆకస్మాత్తుగా భారత జట్టు నుంచి తప్పించడం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో విఫలమైనా.. వన్డే క్రికెట్‌లో సిరాజ్ గణంకాలు మెరుగ్గానే ఉన్నాయి. 2022 నుంచి సిరాజ్ ఇప్పటి వరకు వన్డేల్లో 72 వికెట్లు పడగొట్టాడు. ఈ సమయంలో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా కూడా సిరాజ్ నిలిచాడు. అంతేకాకుండా 2023లో సిరాజ్ వన్డే ఫార్మాట్‌లో 47 వికెట్లు తీసాడు. వన్డే ప్రపంచకప్ 2023లోనూ 11 మ్యాచ్‌ల్లో 14 వికెట్లు పడగొట్టాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో బుమ్రా 32 వికెట్ల తర్వాత సిరాజ్ 20 వికెట్లు తీశాడు. కానీ బుమ్రాకు అండగా మరో ఎండ్‌లో బౌలింగ్ చేయకపోవడంతో అతని ప్రదర్శన పేలవంగా కనిపించింది. ఈ క్రమంలోనే అతన్ని భారత జట్టులో నుంచి తప్పించి యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌ను తీసుకున్నారు. అయితే సిరాజ్‌ను తప్పించడానికి కెప్టెన్ రోహిత్ శర్మ మరో కారణం చెప్పాడు. కొత్త బంతితో సిరాజ్ ప్రభావం చూపినట్లు మిడిల్, డెత్ ఓవర్లలో రాణించలేదని, అందుకే అర్ష్‌దీప్ సింగ్‌ను తీసుకున్నట్లు వివరించాడు. అంతేకాకుండా బుమ్రా ఫిట్‌నెస్‌పై సందేహాలు ఉండటంతోనే అతనికి బ్యాకప్‌గా అర్ష్‌దీప్‌ను తీసుకోవాల్సి వచ్చిందన్నాడు. అయితే భారత జట్టులో చోటు కోల్పోవడంపై సిరాజ్ తీవ్ర బాధలో ఉన్నాడు. ఈ క్రమంలోనే అతను రంజీ ట్రోఫీలో రీఎంట్రీ ఇవ్వాలని భావిస్తున్నారు.




# 2025 ఖోఖో ప్రపంచకప్ భారత్‌దే



### ఫైనల్లో 78-40తో నేపాల్‌ను చిత్తు
### 54-36తో నేపాల్‌పై పురుషుల జట్టు విజయం

మొట్టమొదటి ఖోఖో ప్రపంచకప్‌ను భారత్ కైవసం చేసుకుంది. అద్భుత ఆటతో మహిళలు, పురుషుల విభాగాల్లో విజేతగా నిలిచింది. ఆదివారం న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన మహిళల ఫైనల్లో నేపాల్‌ను 78-40తో భారత్ ఓడించింది. ప్రియాంక ఇంగ్లే నేతృత్వంలోని భారత జట్టు ఛేజ్ అండ్ డిఫెన్స్ రెండింటిలోనూ ఆధిపత్యం చెలాయించి మొట్టమొదటి ఖోఖో ప్రపంచకప్‌ను గెలుచుకుంది. ఫైనల్లో భారత్ 34-0తో ఆధిక్యాన్ని సాధించింది. నేపాల్ పుంజుకుని 35-24తో రేసులోకి వచ్చింది. ఈ సమయంలో కెప్టెన్ ప్రియాంక ఇంగ్లే, వైష్ణవి రాణించడంతో విమెన్ ఇన్ బ్లూ 49 పాయింట్ల భారీ ఆధిక్యానికి దూసుకెళ్లింది. చివరకు 78-40తో గెలిచింది. టోర్నీలో భారత మహిళల జట్టు అజేయంగా నిలిచింది. గ్రూప్ ఎలో ఉన్న భారత్ మూడు విజయాలతో అగ్రస్థానంలో నిలిచింది. దక్షిణ కొరియాపై 157 పాయింట్ల విజయం (175-18), ఇరాన్‌పై 84 పాయింట్ల విజయం (100-16), మలేషియాపై 80 పాయింట్ల విజయం (100-20)ను నమోదు చేసింది. సెమీఫైనల్‌లో దక్షిణాఫ్రికాను 66-16తో ఓడించి ఫైనల్స్‌లోకి ప్రవేశించింది. పురుషుల ఫైనల్లో భారత్ 54-36తో నేపాల్‌పై గెలిచింది. ఆరంభంలో ఎటాకింగ్ గేమ్ ఆడిన భారత్.. 26-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. తర్వాత నేపాల్ పుంజుకుంది. దూకుడు కొనసాగించిన భారత్ అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. ఖోఖో ప్రపంచకప్ కైవసం చేసుకున్న భారత జట్లను ప్రధాని మోడీ అభినందించారు.



## స్టంప్‌తో బ్యాటర్‌పై బౌలర్ దాడి

● మ్యాచ్ మధ్యలో ముక్కు పగిలేలా!!



క్రికెట్ మైదానంలో ప్లేయర్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడం సహజమే. కొన్ని సందర్భాల్లో అవి మితిమీరి ఆటగాళ్లు కొట్టుకునే తీవ్ర స్థాయికి చేరుకుంటుంటాయి. తాజాగా అలాంటి సంఘటనే ఒకటి చోటు చేసుకుంది. మ్యాచ్‌లో ఓ బౌలర్ ఆగ్రహానికి గురై స్టంప్‌తో బ్యాటర్‌ను బాదాడు. ఆపై అతడి ముక్కును తీవ్రంగా గాయపరిచాడు. ఇంతకీ ఈ సంఘటన ఎక్కడ, ఎవరి మధ్య చోటు చేసుకుందంటే? మహారాష్ట్రలోని భివండి తాలూకా, అంజూర్ గ్రామంలో ఈ కొట్లాట జరిగింది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. అంజూర్ గ్రామంలోని మయూర్ షాలిక్, విరాజ్ శ్యామ్ అనే ఇద్దరు క్రికెటర్లు స్థానికంగా ఉండే సిద్ధి వినాయక్ క్రికెట్ గ్రౌండ్ లో మ్యాచ్ ప్రాక్టీస్ చేశారు. ఆ సమయంలో విరాజ్ బ్యాటింగ్ చేస్తుండగా, మయూర్ బౌలింగ్ కు దిగాడు. అయితే మయూర్ స్లోగా బౌలింగ్ చేస్తుండటం వల్ల.. 'ఎందుకు అంత స్లోగా బంతులు సంధిస్తున్నావ్? నీకు బౌలింగ్ చేత కాదా?' అని అసంతృప్తికి గురైన విరాట్ బౌలర్ ను ప్రశ్నించాడు. దీంతో కోపానికి గురైన మయూర్ విరాజ్ పై కొట్లాటకు దిగాడు. అంతటితో ఆగకుండా స్టంప్ తీసుకుని అతడిపై దాడికి దిగాడు. విరాట్ ముక్కుపై కూడా కొట్టాడు. దీంతో అతడికి తీవ్రంగా గాయాలయ్యాయి. దీంతో గాయపడిన విరాజ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తక్షణమే అధికారులు మయార్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం ప్రారంభించారు. అయితే సిద్ధి వినాయక్ క్రికెట్ గ్రౌండ్ వీరిద్దరి గొడవ.. ఇతర క్రికెటర్ల మధ్య కూడా వాగ్వివాదానికి దారీ తీసినట్లు తెలిసింది.



## IND vs ENG టీ20 సిరీస్
# ఎల్లుండే షురూ..

ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల సిరీస్‌ను 1-3తో కోల్పోయిన టీమిండియా వైట్‌బాల్ సిరీస్‌లకు సిద్ధమైంది. సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌తో పాటు మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ముందుగా టీ20 సిరీస్ జరగనుండగా.. బుధవారం కోల్‌కతా వేదికగా జరిగే తొలి మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే ఇరు జట్లు కోల్‌కతా చేరి ప్రాక్టీస్ ప్రారంభించాయి. ఆస్ట్రేలియా పర్యటనలో ఆడిన ఆటగాళ్లంతా ఈ టీ20 సిరీస్‌కు దూరంగా ఉన్నాయి. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో కుర్రాళ్లతో కూడిన జట్టు ఇంగ్లండ్‌తో తలపడనుంది. ఈ సిరీస్ కోసం బీసీసీఐ కోల్‌కతా వేదికగా 3 రోజుల ప్రాక్టీస్ క్యాంప్ ఏర్పాటు చేసింది. ఆదివారమే ఈ ప్రాక్టీస్ శిభిరం ప్రారంభమవ్వగా.. ఆటగాళ్లంతా పాల్గొని ముమ్మరంగా సాధన చేస్తున్నారు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. వెన్ను గాయంతో జస్‌ప్రీత్ బుమ్రా ఈ టీ20 సిరీస్‌కు దూరంగా ఉండగా.. శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్, మహమ్మద్ సిరాజ్‌లకు విశ్రాంతినిచ్చారు. చీల మండ గాయంతో గత 14 నెలలుగా భారత జట్టుకు దూరంగా ఉన్న మహమ్మద్ షమీ.. ఈ సిరీస్‌తోనే రీఎంట్రీ ఇస్తున్నారు. ఈ సిరీస్ అతనికి కీలకంగా మారనుంది. ఈ సిరీస్‌లో సత్తా చాటి ఫిట్‌నెస్ నిరూపించుకుంటేనే అతను ఛాంపియన్స్ ట్రోఫీ 2025 జట్టులో కొనసాగనున్నాడు. మ్యాచ్‌లన్నీ భారత కాలమానం ప్రకారం రాత్రి 7 గంటలకు ప్రారంభం కానున్నాయి.

**ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్ షెడ్యూల్ :** జనవరి 22, తొలి టీ20(కోల్‌కతా), జనవరి 22, రెండో టీ20(చెన్నై), జనవరి 28, మూడో టీ20(రాజ్‌కోట్) జనవరి 31, నాలుగో టీ20(పుణె), ఫిబ్రవరి 2, ఐదో టీ20(ముంబై).

**ఫ్రీగా ఎలా చూడాలంటే? :** ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్, మూడు వన్డేల సిరీస్‌కు స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ అధికారిక బ్రాడ్‌కాస్టర్‌గా వ్యవహరిస్తోంది. స్టార్ స్పోర్ట్స్ ఛానెల్స్‌లో ఈ మ్యాచ్ ప్రత్యక్షప్రసారం కానుంది. స్టార్ నెట్ వర్క్‌కు చెందిన ఓటీటీ ఫ్లాట్ ఫామ్ డిస్నీ ప్లస్ హాట్ స్టార్ యాప్, వెబ్‌సైట్‌లో మ్యాచ్‌లు ప్రత్యక్షప్రసారం కానున్నాయి. అయితే డిస్నీ హాట్‌స్టార్‌లో ఈ మ్యాచ్‌లు ఫ్రీగా చూసే అవకాశం లేదు. సంబంధింత మొబైల్ నెట్ వర్క్ రిఛార్జ్ ఆఫర్స్‌తో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ పొంది ఈ మ్యాచ్‌లను ఫ్రీగా చూడవచ్చు.



## ఐపీఎల్ 2025
# లఖ్‌నవూ కెప్టెన్‌గా పంత్




### అఫీషియల్ అనౌన్స్ మెంట్

లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ కెప్టెన్సీ విషయంలో ఊహించినట్టుగానే జరిగింది. టీమ్‌ఇండియా యంగ్ ప్లేయర్ రిషభ్ పంత్ లఖ్‌నవూ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అతడిని జట్టు సారథిగా నియమించినట్లు ఫ్రాంచైజీ ఓనర్ సంజీవ్ గొయెంకా అధికారికంగా ఖరారు చేశారు. పంత్ తో పాటు కలిసి ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సంజీవ్ గోయెంకా ఈ ప్రకటన చేశారు. భవిష్యత్‌లో పంత్ ఐపీఎల్?బెస్ట్ కెప్టెన్?గా ఎదుగుతాడని సంజీవ్ ధీమా వ్యక్తం చేశారు. ఐపీఎల్ మెగా వేలంలో రిషబ్ పంత్ (రూ.27 కోట్లు) మెగా లీగ్ చరిత్రలోనే అత్యధిక ధరకు అమ్ముడుపోయిన ఆటగాడిగా నిలిచిన సంగతి తెలిసిందే. దీంతో పంత్ కే కెప్టెన్సీ బాధ్యతలు అప్పగిస్తారనే ప్రచారం మొదటి నుంచి క్రికెట్ వర్గాల్లో ప్రచారం సాగింది. ఇప్పుడు దాన్నే నిజం చేస్తూ అఫీషియల్ గా ప్రకటించారు. ఇక పంత్ కన్నా ముందు లఖ్‌నవూ జట్టుకు కేఎల్ రాహుల్, కృనాల్ పాండ్య, నికోలస్ పూరన్ కెప్టెన్ గా వ్యవహరించారు. కాగా, 2016లో ఐపీఎల్ అరంగేట్రం చేసిన పంత్... అప్పటి నుంచి దిల్లీ క్యాపిటల్స్ తరఫున ఆడాడు. 110 మ్యాచులు ఆడి 35.31 సగటుతో 3,284 రన్స్ సాధించాడు. అందులో ఓ శతకం, 18 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 2021లో కెప్టెన్ గానూ సెలెక్ట్ అయ్యాడు. అదే సీజన్ లో తన జట్టును ప్లే ఆఫ్స్ కు చేర్చాడు. 2022, 2024 సీజన్ లోనూ సారథిగా వ్యవహరించాడు. ఇక ఇప్పుడు ఐపీఎల్ 2025 మెగా వేలంలో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ పంత్ ను అత్యధిక ధరకు సొంతం చేసుకుంది. లఖ్‌నవూ జట్టు ఐపీఎల్ 2025 వేలానికి ముందు నికోలస్ పూరన్, మయాంక్ యాదవ్, రవి బిష్ణోయ్ తో పాటు అన్ క్యాప్డ్ స్టార్స్ మోషిన్ ఖాన్, ఆయుష్ బదోనీని రిటైన్ చేసుకుంది. గత సీజన్ లో 14 మ్యాచుల్లో ఏడింటిలో విజయం సాధించి 14 పాయింట్లతో ఏడో స్థానంలో సరిపెట్టుకుంది.

**లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్టు ఇదే...**

బ్యాటర్స్ : మర్ క్రమ్, డేవిడ్ మిల్లర్, ఆయుశ్ బడోని (రిటైన్), హిమ్మత్ సింగ్, మాథ్యూ బ్రీట్జ్కే. వికెట్ కీపర్లు: రిషబ్ పంత్, నికోలస్ పూరన్ (రిటైన్), ఆర్యన్ జుయల్. ఆల్ రౌండర్లు: అబ్దుల్ సమద్ (స్పిన్), మిచెల్ మార్ష్ (పేస్), షాబాజ్ అహ్మద్ (స్పిన్), యువరాజ్ చౌదరి (స్పిన్), రాజవర్ధన్ హంగర్గేకర్ (పేస్), అర్షిన్ కులకర్ణి (పేస్). స్పిన్నర్లు: రవి బిష్ణోయ్ (రిటైన్), ఎం సిద్ధార్థ్, దిగ్వేష్ సింగ్. ఫాస్ట్ బౌలర్లు: మయాంక్ యాదవ్ (రిటైన్), మొహ్సిన్ ఖాన్ (రిటైన్), ఆకాశ్ దీప్, అవేశ్ ఖాన్, ఆకాష్ సింగ్, షమర్ జోసెఫ్, ప్రిన్స్ యాదవ్.

### రింకూ సింగ్, ప్రియా సరోజ్
## పెళ్లికి గ్రీన్ సిగ్నల్



టీమిండియా యంగ్ క్రికెటర్ రింకూ సింగ్ పెళ్లి వ్యవహారానికి సంబంధించి గత మూడు నాలుగు రోజులుగా జోరుగా ప్రచారం సాగుతోన్న సంగతి తెలిసిందే. అయితే ఎట్టకేలకు దీనిపై ఓ స్పష్టత వచ్చేసింది. మొదటి నుంచి ప్రచారం సాగుతున్నట్లుగానే రింకూ ఉత్తర ప్రదేశ్?ఎంపీ ప్రియా సరోజ్ ను పెళ్లి చేసుకోనున్నాడు. ఇరు కుటంబాల మధ్య సుదీర్ఘ చర్చలు జరిగిన తర్వాత ఈ పెళ్లి నిశ్చయం అయిందని ఎంపీ ప్రియా తండ్రి తూఫాని సరోజ్ పేర్కొన్నారు. అయితే ఇప్పటివరకు వీరిద్దరికి నిశ్చితార్థం ఏమీ జరగలేదని మరోసారి క్లారిటీ ఇచ్చారు. "నిశ్చితార్థం కానీ, ప్రీ వెడ్డింగ్ కార్యక్రమాలకు గానీ ఏమీ జరగలేదు. రింకు-ప్రియా ఏడాది కాలం కన్నా ఎక్కువ రోజుల నుంచి ఒకరినొకరు బాగా తెలుసు. వాళ్లిద్దరూ ఒకరినొకరు ఇష్టపడ్డారు. కానీ ఇరు కుటుంబాల అంగీకారం దీనికి అవసరం. అయితే తాజాగా మా రెండు కుటుంబాలు ఈ పెళ్లికి ఒప్పుకున్నాం' అని ప్రియా తండ్రి తుఫాని సరోజ్ పేర్కొన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు పూర్తైన తర్వాత ఎంగేజ్మెంట్ ఉండే అవకాశం ఉందని, ఈ వేడుక లఖ్ నవూలో జరుగుతుందని వెల్లడించారు. రింకు ఇంగ్లాండ్ తో ఐదు మ్యాచుల టీ20 సిరీస్ కు ఎంపికయ్యాడు. కాబట్టి అతడి క్రికెట్ షెడ్యూల్ పై ఎటువంటి ప్రభావం పడకుండా ఉండేలా పెళ్లి పనులను జరుపుతాం. మా రెండు కుటుంబాలు రింకు సింగ్ ఇంట్లో కలిశాయి. అక్కడే గిఫ్ట్ లు మార్చుకుని పెళ్లిని నిశ్చయించుకున్నాం." అని తూఫాని సరోజ్ చెప్పారు. **ప్రియా సరోజ్ ఎవరంటే? :** ప్రియా సరోజ్(26) ఉత్తరప్రదేశ్‌కు చెందిన యువతి. దిల్లీ యూనివర్సిటీ పూర్వ విద్యార్థి. రాజకీయ కుటుంబం నుంచి వచ్చింది. ఆమె రాజకీయవేత్త, న్యాయవాది. సమాజ్‌వాదీ పార్టీ తరఫున 25 ఏళ్లకే పార్లమెంటులో అడుగు పెట్టింది.

# చరిత్ర సృష్టించిన పసికూన..



### న్యూజిలాండ్‌పై నైజీరియా సంచలన విజయం!

మలేషియా వేదికగా జరుగుతోన్న అండర్-19 ప్రపంచ కప్‌లో సంచలన విజయం నమోదైంది. తాజాగా జరిగిన మ్యాచులో టైటిల్ ఫేవరెట్లలో ఒకటైన న్యూజిలాండ్ జట్టును ఓడించి నైజీరియా జట్టు చరిత్ర సృష్టించింది. రెండు పరుగుల స్వల్ప తేడాతో విజయం సాధించింది. కాగా, అండర్ 19 ప్రపంచ కప్ చరిత్రలో నైజీరియా జట్టుకు ఇదే తొలి విజయం కావడం విశేషం. దీంతో మ్యాచ్ పూర్తి కాగానే వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. సంతోషంతో గెంతులేస్తూ మైదానం అంతటా పరుగులు పెట్టారు నైజీరియా అమ్మాయిలు.

**అంతరాయం కల్గించిన వర్షం :** నైజీరియా - న్యూజిల్యాండ్ మధ్య జరిగిన మ్యాచ్‌కు వరుణుడు ఆటంకం కలిగించాడు. వర్షం అంతరాయం కలిగించడం వల్ల మ్యాచును 13 ఓవర్లకు కుదించారు నిర్వాహకులు. ఈ పోరులో మొదట బ్యాటింగ్‌కు దిగిన నైజీరియా మహిళల జట్టు నిర్ణీత 13 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 65 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య చేధనకు దిగిన న్యూజిలాండ్ మహిళా జట్టు నిర్ణీత ఓవర్లలో 63 పరుగులకే పరిమితమైంది. అయితే ఆఖరి ఓవర్లో విజయానికి 9 పరుగులు అవసరమయ్యాయి. ఆ సమయంలో లిలియన్ ఉదేహ్ అద్భుత ప్రదర్శన చేసింది. తన బౌలింగ్ మ్యాజిక్ తో కట్టడి చేసి, జట్టుకు చారిత్రాత్మక విజయాన్ని అందించింది. ఈ మ్యాచ్ జరుగుతున్నంతసేపు స్టేడియంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. పోరాడుతోంది బలమైన జట్టుతోనైనా.. నిర్దేశించింది స్వల్ప లక్ష్యమే అయినా.. విజయం కోసం నైజీరియా మహిళలు పోరాడిన తీరు ప్రతిఒక్కరినీ ఆశ్చర్యపరిచింది. ఫైనల్ గా ఈజీగా గెలవాల్సిన మ్యాచ్ లో న్యూజిలాండ్ మహిళలు ఓడిపోవడంతో విజయం నైజీరియాను వరించింది.




## సుకృతి జీవితంలో మంచి జ్ఞాపకం
# 'గాంధీ తాత చెట్టు'

దర్శకుడిగా ప్రపంచస్థాయి గుర్తింపు సాధించిన ప్రముఖ దర్శకుడు సుకుమార్ బండ్రెడ్డి తనయురాలు సుకృతి వేణి బండ్రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'గాంధీ తాత చెట్టు'. పద్మావతి మల్లాది దర్శకురాలు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, గోపీ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి శ్రీమతి తబితా సుకుమార్ సమర్పకురాలు. నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్, శేష సింధురావు నిర్మాతలు. ఇప్పటికే ఈ చిత్రం పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శింపబడి ఎన్నో అవార్డులు కైవసం చేసుకుంది. ఉత్తమ బాల నటిగా సుకృతి వేణి కూడా పురస్కారం పొందారు. కాగా ఈ చిత్రాన్ని జనవరి 24న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి దర్శకుడు జీనియస్ సన్సేషనల్ దర్శకుడు సుకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసమావేశంలో సుకుమార్ మాట్లాడుతూ " సుకృతికి చిన్నప్పటి నుంచి సింగింగ్ అంటే చాలా ఇష్టం. తనకు నటన మీద పెద్దగా ఆసక్తి లేదు. కానీ దర్శకురాలు పద్మ, నిర్మాతల్లో ఒకరైన సింధు యాక్టింగ్‌కు ఒప్పించారు. ఈ ఇద్దరిది సినిమా విషయంలో ఎంతో పెద్ద జర్నీ. సుకృతి నటిస్తుందని నేను ఎప్పుడూ అనుకోలేదు. నాకు నమ్మకం లేదు. కానీ దర్శకురాలు పద్మని అడిగితే మాత్రం బాగా నటిస్తుంది అని చెప్పేది. మొహమాటానికి సినిమా చేయకు అని చెప్పాను. కానీ సుకృతి యాక్టింగ్ చూసిన తరువాత షాక్ అయ్యాను. అంత బాగా నటించింది. నా కూతురు ఈ సినిమాలో బాగా చేసింది అని చెప్పడానికి నేను ఏ మాత్రం సందేహించను. ఈ సినిమాను పద్మ, సింధులు ఎంతో కష్టపడి పట్టుదలతో పూర్తిచేశారు. కథ బాగా చెప్పగలిగితే సినిమా బాగా తీయగలరు. దర్శకురాలు కథ బాగా చెప్పింది అదే విధంగా ఈ సినిమా అంతే సూపర్‌గా తెరకెక్కించింది. ఈ సినిమా సుకృతి లైఫ్‌లో ఒక మంచి జ్ఞాపకంలా మిగిలిపోతుంది. సినిమాలో అందరూ బాగా నటించారు. గాంధీ తాత చెట్టు లో ఈ రెండూ ఉన్నాయి. తప్పకుండా ఈ చిత్రాన్ని అందరూ ఆదరించాలని కోరుకుంటున్నాను' అన్నారు.

## 24న 'హాంగ్ కాంగ్ వారియర్స్'

హాంగ్ కాంగ్ సినీ చరిత్రలో వెయ్యి కోట్లు వసూలు చేసిన సంచలన చిత్రం 'హాంగ్ కాంగ్ వారియర్స్'. లూయిస్ కూ, సమ్మో కామ్-బో హంగ్, రిచీ లీడ్ రోల్స్ నటించిన ఈ యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ కి సోయ్ చీయాంగ్ దర్శకత్వం వహించారు. కిన్-యీా ఔ, తై-లీ చాన్, లి జున్ రైటర్స్.



హాంగ్ కాంగ్ లో సంచలన విజయం సాధించిన ఈ చిత్రం జనవరి 24, 2025న తెలుగు, తమిళం, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో రిలీజ్ కానుంది. హాంగ్ కాంగ్ వారియర్స్‌ని తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళ్ లో ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఎన్‌విఆర్ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ చేస్తోంది. లీడ్ యాక్టర్స్ ఇంటెన్స్ యాక్షన్ మోడ్ లో కనిపించిన రిలీజ్ డేట్ పోస్టర్ చాలా ఎట్రాక్టివ్‌గా వుంది.

# ఐడెంటిటీ
## తెలుగు ట్రైలర్ లాంచ్

అఖిల్ పాల్, అనాస్ ఖాన్ రచన దర్శకత్వంలో రాజు మల్లియాత్, రాయ్ సిజె నిర్మాతలుగా టోవినో థామస్, త్రిష ప్రధాన పాత్రలు పోషిస్తూ వినయ్ రాయ్, మందిర బేడి తదితరులు కీలకపాత్ర పోషిస్తూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం ఐడెంటిటీ. మలయాళంలో విడుదలైన ఈ చిత్రం రెండు వారాలలో 50 కోట్లకు పైగా వసూలు చేసి 2025 లో తొలి హిట్ సినిమాగా నిలిచింది. జేక్స్ బెజోయ్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందించగా అఖిల్ జార్జ్ సినిమాటోగ్రఫీ చేశారు. ఈ చిత్రానికి చామన్ చక్కో ఎడిటింగ్ చేశారు. ఇప్పుడు తెలుగు ప్రేక్షకులకు అత్యంత చెరువుగా మూవీ మాక్స్ శ్రీనివాస్ మామిడాల సమర్పణలో శ్రీ వేదాక్షర మూవీస్ చింతపల్లి రామారావు గారు కలిసి ఈ చిత్రం తెలుగు రాష్ట్రాలలో విడుదల కానుంది.



ఈ నెల 24వ తేదిన తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మామిడాల శ్రీనివాస్ మాట్లాడుతూ... "ఐడెంటిటీ చిత్ర ట్రైలర్ లంచ్ కు వచ్చిన అందరికీ ధన్యవాదాలు. ఈ సినిమా తెలుగు ప్రేక్షకుల ముందుకు రావాలి అనే ఉద్దేశంతో తీసుకొచ్చాము. ఈ చిత్రం మలయాళంలో జనవరి 2వ తేదీన విడుదలై ఇప్పటికే 40 కోట్లకు పైగా వసూలు చేసింది. సంక్రాంతి సమయానికి ఇక్కడ సినిమాలు ఉండటంవల్ల అదే సమయంలో విడుదల చేయలేకపోయాము. అందుకే ఈనెల 24వ తేదీన విడుదల చేస్తున్నాము. ఈ చిత్రంలో మన తెలుగువారి కొడుకుని యాక్షన్ కంటెంట్ చాలా బాగుంటుంది. ఇప్పటికే ఈ చిత్రం మలయాళంలో బాగా ప్రేక్షకుల మరణ పొందడంతో తెలుగులో కూడా ఈ చిత్రం అలాగే ఉంటుందని ఎన్నో అంచనాలు ఉన్నాయి" అన్నారు.

# 'కన్నప్ప'లో అక్షయ్

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' సినిమా భారీ ఎత్తున రూపొందుతోన్న సంగతి తెలిసిందే. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ బ్యానర్లో మోహన్



బాబు భారీ ఎత్తున నిర్మిస్తు న్నారు. ప్రతీ సోమవారం కన్నప్ప నుంచి ఒక అప్డేట్ వస్తోంది. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్‌లు, రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకున్నాయి. శివుడిగా నటించిన అక్షయ్ కుమార్ పాత్రకు సంబంధించిన అప్డే ట్ ఇచ్చారు. శివుడిగా అక్ష య్ కుమార్ పాత్ర ఎలా ఉండబోతోందో ఈ పోస్ట ర్‌తో చూపించారు. శివ తాం డవం చేస్తున్నట్టుగా ఈ పోస్టర్‌లో కనిపిస్తోంది. ఇలాంటి ఓ అద్భుతమైన సినిమాలో భాగమైనందుకు ఆనందంగా ఉందని, శివుని ఆశీస్సులతో ఆడియెన్స్ ముందుకు ఏప్రిల్ 25న రాబోతోన్నామంటూ అక్షయ్ కుమార్ తన సోషల్ మీడియాలో రిలీజ్ చేసిన ఈ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. కన్నప్ప చిత్రంలో మోహన్ లాల్, ప్రభాస్, మోహన్ బాబు, శరత్ కుమార్, బ్రహ్మానందం, కాజల్ అగర్వాల్, ప్రీతి ముకుందన్ ఇలా ఎంతో మంది భారీ తారాగణం నటించింది. ఈ సినిమాకు ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 25న ఈ చిత్రాన్ని సమ్మర్ కానుకగా భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు.

## అందరి హృదయాలను ఆకట్టుకునే
## గాంధీ తాత చెట్టు - పద్మావతి మల్లాది

ప్రముఖ దర్శకుడు సుకుమార్ బండ్రెడ్డి తనయురాలు సుకృతి వేణి బండ్రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'గాంధీ తాత చెట్టు'. పద్మావతి మల్లాది దర్శకురాలు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, గోపీ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి శ్రీమతి తబితా సుకుమార్ సమర్పకురాలు. నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్, శేష సింధురావు నిర్మాతలు. ఇప్పటికే ఈ చిత్రం పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శింపబడి ఎన్నో అవార్డులు కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకురాలు పద్మావతి మల్లాదితో జరిపిన ఇంటర్వ్యూ ఇది.



మీ నేపథ్యం?

నేను హైదరాబాద్‌లో పుట్టి పెరిగాను. నేను చదివే స్కూల్‌కు మా అమ్మే ప్రిన్సిపాల్. స్కూల్‌తో పాటు ఇంట్లోనే తన్నులు తినేదాన్ని. పీజీ పూర్తిచేసిన తరువాత చంద్ర శేఖర్ యేలేటి దగ్గర రచన విభాగంలో పనిచేశాను. రాధేశ్యామ్‌కు కూడా రచయితగా పనిచేశాను. ఆ సమయంలోనే మహానటి సినిమాకు రైటర్‌గా పనిచేసే అవకాశం వచ్చింది. చూసి చూడగానే సినిమాకు డైలాగ్స్ రాశాను. అమ్ము అనే సినిమాకు కూడా పనిచేశాను. బృంద అనే వెబ్ సీరిస్‌కు రచయితగా వర్క్ చేశాను.

గాంధీ తాత చెట్టు చిత్ర కథ మీలో ఎలా చిగురించింది?

నా స్నేహితుడు చెట్టుకు, మనిషికి లవ్‌స్టోరీ రాస్తే బాగుంటుంది అనడంతో నాకు ఆ ఐడియా బాగా నచ్చింది. నాకు కూడా స్వత హాగా పచ్చదనం, చెట్లు అంటే చాలా ఇష్టం. ఈ లైన్‌కు నేను బాగా కనెక్ట్ అయ్యాను. మొక్కల గురించి తదుపరి తరం వాళ్లకు చెప్పాలనే సంకల్పంతో ఈ కథ రాసుకున్నాను. ఒక అమ్మాయి అహింసవా దంతో ఊరిని, చెట్టును ఎలా కాపాడింది? అనేది కథ ఇది. పూర్తి సందేశంతో పాటు కమర్షియాలిటి ఉన్న సినిమా. తప్పకుండా అందరి హృదయాలకు హత్తుకుంటుంది. ఇది కేవలం అవార్డ్ సినిమా కాదు. అందరికి నచ్చే కమర్షయాలిటీస్, ఎమోషన్స్ ఉన్న సినిమా.

సినిమా చిత్రీకరణ ఎక్కడ చేశారు?

మొదట నా కథ నేపథ్యానికి తగిన వరల్డ్ క్రియేట్ చేద్దామని నిజామాబాద్‌కు వెళ్లాను. నిజామాబాద్ ఫ్రెండ్ ఫామ్‌లో నా కథకు కావాల్సిన చెట్టు దొరికింది. చెరుకు తోట ఉన్న ఊరు రంగంపేట అనే ఊరిలో చిత్రీకరణ కూడా చేశాం. నా కథ 1947లో గాంధీ చనిపోయినప్పుడు తాత నాటిన చెట్టుతో ప్రారంభమవుతుంది.

పీరియాడికల్ నేపథ్యం ఎందుకు సెలక్ట్ చేసుకున్నారు?

నేను కథ రాసుకున్నప్పుడే నేను పదవ తరగతి చదువుతున్న టైమ్‌లో కథ నడుస్తున్న నేపథ్యాన్ని ఎంచుకున్నాను. ఈసినిమా చిత్రీకరణ చాలా నేచురల్‌గా జరిగింది. ఈ చిత్రీకరణ జరుగుతున్న రెండో రోజే తబితా సుకుమార్ సమర్పణలో చేద్దామని ఆమె డిసైడ్ చేసుకున్నారు.

సుకుమార్ కూతురు ఈ సినిమా కోసం వర్జినల్‌గా గుండు చేయించుకున్నారని తెలిసింది?

పొస్తటిక్ మేకప్ అనేది అంత ఈజీకాదు. దానికి తగిన బడ్జెట్ లేదు. అంతేకాదు కథలో అమ్మాయి పాత్ర కూడా చాలా ధైర్యవంతురాలైన పాత్ర. ఇలాంటివి అని పట్టించునే అమ్మాయి కాదు. అమ్మాయిలకు జుట్టు చాలా ఇంపార్టెంట్ కానీ సుకృతి నా కథ తగ్గట్టుగా డేరింగ్ డిసిషన్ తీసుకుంది.

ఈసినిమాలో గాంధీ పాత్రకు సుకృతినే ఎందుకు సెలెక్ట్ చేసుకున్నారు?

నా కథలో అమ్మాయి నాకు సుకృతిలోనే కనిపించిది. గాంధీ పాత్రకు పర్‌ఫెక్ట్‌గా సెట్ అయ్యింది. అశోక వనంలో అర్జున కళ్యాణం సినిమా ప్రివ్యూ చూసినప్పుడు థియేటర్‌లో సుకృతిని చూశాను. అప్పుడు మాకు అనిపించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె ఫోటోలు చూసి.. సుకుమార్, తబితా అనుమతితో సెలెక్ట్ చేశాం.



# సంక్రాంతికి వస్తున్నాం
## విజయం ఆనందాన్నిస్తుంది-డా.నరేష్ వికె



ప్రతి సంవత్సరం ఒక పండగ వాతావరణంతో మొదలౌతోంది. నా కెరీర్ లో బీజీయస్ట్ ఇయర్ 2025. ప్రపంచమంతటా తెలుగు సినిమా విజయ బావుటా ఎగురువేయడం గర్వకారణంగా వుంది. ఇలాంటి సినిమాలో నేను ఇంత బిజీగా ఉంటూ విభిన్న పాత్రలతో ఇటు థియేటర్‌లో అటు ఓటీటీలో ప్రేక్షకులని అలరించడం నా అదృష్టంగా భావిస్తున్నాను' అన్నారు నవరసరాయ డా. నరేష్ విజయ్‌కృష్ణ. జనవరి 20 ఆయన బర్త్ డే. ఈ సందర్భంగా విలేకరులతో ముచ్చటించారు.

ఈ సంవత్సరం విడుదలైన గేమ్ ఛేంజర్, డాకు మహా రాజ్, సంక్రాంతికి వస్తున్నాం .. ఇలా అన్నీ తెలుగు సినిమాలు వంద కోట్లు దాటడం మన సక్సెస్. ప్రత్యే కంగా సంక్రాంతి వస్తున్నాం విజయం చాలా సంతో షాన్ని ఇచ్చింది. అనిల్ రావిపూడి నా ఫేవరేట్ డైరెక్టర్. ఆయన డైరెక్షన్‌లో దిల్ రాజు నిర్మాణంలో చేసిన సంక్రాంతి వస్తున్నాం మూడు వందల కోట్లు దాటుతుందని విన్నప్పుడు చాలా సంతోషంగా అనిపించింది. ఇందులో చేసిన చీఫ్ మినిస్టర్ క్యారెక్టర్ ప్రేక్షకులందరినీ ఆకటు ్టకోవడం ఆనందంగా వుంది. ఈ ఏడాది బిగ్ సక్సెస్ తో స్టార్ట్ అయ్యాను. ఈ సక్సెస్ అందరికీ కొనసాగాలని కోరుకుంటున్నాను.

నా కెరీర్‌లో బీజీయస్ట్ ఇయర్ 2025. తొమ్మిది సినిమాలు ఏకకాలంలో షూటింగ్‌లో వున్నాయి. అన్నీ అద్భుతమైన సినిమాలు. ఇందులో రెండు లీడ్ రోల్స్ చేస్తున్నాను. గత ఏడాది వచ్చిన వీరంజనేయులు విహార యాత్ర ఓటీటీలో నాకు కొత్త మార్కెట్ ని తెచ్చి పెట్టింది.

సినీ పరిశ్రమలో సక్సెస్ ఫుల్‌గా 52 పూర్తి చేసుకోవడం ఆనందంగా వుంది. వృత్తి పట్ల వున్న అంకితభావం, నిజాయితీ, క్రమశిక్షణ, ప్రేక్షకుల ఆదరణ వలనే ఇది సాధ్యపడింది. ఈ సందర్భంగా నిర్మాతలకు, రచయితలకు, దర్శకులకు, ఎంతగానో ఆదరిస్తున్న ప్రేక్షకులు, అభిమానులకు ధన్యవాదులు చెబుతున్ననాను.

సమాజం నాకు ఎంతో ఇచ్చింది. సమాజానికి తిరిగి ఇవ్వాల్సిన సమయం ఇది. ఈ ఏడాది రెండు పెద్ద కార్యక్రమాలు తీసుకున్నాను. సినిమా మ్యుజియం అండ్ లైబ్రేరీ అండ్ క్రియేటివ్ స్పేస్ ఫర్ యంగ్ పీపుల్. దీనిని శ్రీమతి ఘట్టమనేని ఇందిరా దేవి పేరుతో ప్రారంభించాం. అందులో విజయకృష్ణ మందిరం కూడా ఏర్పాటు చేయడం జరిగింది. నేను, పవిత్ర, దీనిని ఒక మిషన్ లా తీసుకొని కళాకారుల ఐక్యవేదిక సంస్థ పేరుపైన ఈ కార్యక్రమాన్ని ప్రాంభించాం. ఆల్రెడీ ఒక బిల్డింగ్ తయారౌతోంది. దీని లైఫ్ టైం వర్క్.. దినికి సంబధించిన మరిన్ని వివరాలు త్వరలోనే తెలిజేస్తాం.

సినిమాల నుంచే నాకు ఎనర్జీ వస్తుంది. సినిమా నా జీవితం. ఆఖరి శ్వాస వరకూ షూటింగ్ లోనే వుండాలని కోరుకుంటాను.

# శరవేగంగా 'తమ్ముడు'

ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న ప్రెస్టీజియస్ మూవీ "తమ్ముడు". శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ లో నిర్మితమవుతున్న 56వ చిత్రమిది. ఈ చిత్రంలో లయ కీలక పాత్రను పోషిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థతో హీరో నితిన్, దర్శకుడు శ్రీరామ్ వేణుకు మంచి అనుబంధం ఉంది. హీరో నితిన్ దిల్, శ్రీనివాస కళ్యాణం వంటి మూవీస్ చేయగా..దర్శకుడు శ్రీరామ్ వేణు నాని హీరోగా ఎంసీఏ, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా వకీల్ సాబ్ వంటి సూపర్ హిట్ చిత్రాలు రూపొందించారు. ఇప్పుడు ఈ ముగ్గురి కాంబినేషన్ లో "తమ్ముడు" సినిమా వస్తుండటం సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. "తమ్ముడు" సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. సంక్రాంతి ఫెస్టివల్ బ్రేక్ లేకుండా శరవేగంగా చిత్రీకరణ జరుపుతున్నారు. ప్రస్తుతం సినిమా క్లైమాక్స్ సన్నివేశాలను రూపొందిస్తున్నారు. దర్శకుడు శ్రీరామ్ వేణు వీలైనంత త్వరగా హై క్వాలిటీతో మూవీ కంప్లీట్ చేసేందుకు శ్రమిస్తున్నారు. ప్రేక్షకులకు మర్చిపోలేని సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ను "తమ్ముడు" సినిమాతో అందించబోతున్నారు దర్శకుడు శ్రీరామ్ వేణు. త్వరలోనే "తమ్ముడు" సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.



## జనవరి 24న 'హత్య'- శ్రీవిద్యాబసవ

మహాకాల్ పిక్చర్స్ పతాకంపై ఎస్ ప్రశాంత్ రెడ్డి నిర్మాణంలో శ్రీ విద్యా బసవ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'హత్య'. ఈ చిత్రంలో ధన్య బాలకృష్ణ, పూజా రామచంద్రన్, రవి వర్మ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. జనవరి 24న ఈ చిత్రం గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ సోమవారం నాడు మీడియా



ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో.. దర్శకురాలు శ్రీవిద్య బసవ మాట్లాడుతూ.. "మధ' చిత్రానికి చాలా కష్టాలు ఎదుర్కొన్నాను. కరోనా వల్ల ఆ సినిమా సక్సెస్‌ను ఎంజాయ్ చేసుకోలేకపోయాను. ప్రశాంత్ వల్ల ఈ హత్య చిత్రం ఈ స్థాయికి వచ్చింది. పెట్టే ప్రతీ పైసాకి బాధ్యత వహించాలని చాలా జాగ్రత్తగా సినిమాను తీశాం. లాభసాటి ప్రాజెక్టుగా హత్యను మల్చాలని అనుకున్నాను. హత్య షూటింగ్ టైంలో మేం చాలా కష్టాల్ని ఎదుర్కొన్నాం. మధ మూవీని చాలా మందికి చూపించి రిలీజ్ చేయమని అడిగాను. కానీ ఇప్పుడు మాత్రం ఎవ్వరినీ అడగలేదు. మా ట్రైలర్ వచ్చాక డిస్ట్రిబ్యూటర్లే వచ్చి మా సినిమాను అడిగారు. మేం సినిమా చూశాం. మాకు నమ్మకం పెరిగింది. ఈ సినిమా పట్ల నేను చాలా గర్వంగా ఉన్నాను. మా టీం కూడా ఈ సినిమాను చూసి ఫుల్ హ్యాపీగా ఉంది. మేం తప్పులు చేస్తూనే ఫిల్మ్ మేకింగ్‌ను నేర్చుకున్నాం. రవి అద్భుతంగా నటించారు. ఆయన పాత్రకు అందరూ కనెక్ట్ అవుతారు. సుధ పాత్రలో ధన్య అందరినీ ఆకట్టుకుంటుంది. ఎంతో ప్రిపేర్ అయి సెట్స్‌కు వస్తుంది. సలీమ కారెక్టర్‌లో పూజ మెప్పిస్తుంది. నేను ఓ మహిళా దర్శకురాలిగా.. మరిన్ని ఉమెన్ సెంట్రిక్ కథలు, క్యారెక్టర్లను రాయాలని అనుకుంటున్నాను. మా కెమెరామెన్ అభి సింక్‌లో పని చేస్తాడు. మ్యూజిక్ డైరెక్టర్ నరేష్‌తో నాకు చాలా ఏళ్ల నుంచి పరిచయం ఉంది. నరేష్ అద్భుతమైన సంగీతం ఇచ్చాడు. అనిల్ ఎడిటింగ్ అందరినీ ఆకట్టుకుంటుంది. ఈ సినిమా జనవరి 24న రాబోతోంది. అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. అందరూ చూసి ఎంజాయ్ చేయండి' అని అన్నారు.

## 'భైరవం' పవర్ ప్యాక్డ్ విజువల్ స్టన్నింగ్ టీజర్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ భైరవం ఫస్ట్-లుక్ పోస్టర్‌లు, చార్ట్ బస్టర్ ఫస్ట్ సింగిల్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. విజయ్ కనకమేడల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్‌పై డాక్టర్ జయంతిలాల్ గడా సమర్పణలో శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై కెకె రాధామోహన్ నిర్మించారు. అదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్లై హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈరోజు ఈ మూవీ టీజర్‌ను లాంచ్ చేశారు మేకర్స్. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పాత్ర తన కలలో సృష్టించిన వైలెన్స్ వివరిస్తూ, అతని యాక్షన్ ని శ్రీకృష్ణుడితో పోలుస్తూ లేడీ వాయిస్‌ఓవర్‌తో టీజర్ ప్రారంభమైంది. ఈ కథ వారాహి గుడి, ముగ్గురు స్నేహితులు బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు నారా రోహిత్ చుట్టూ సాగుతుంది. వారు ఒకరి కోసం ఒకరు ఎంతకైనా తెగిస్తారు. ప్రారంభ సన్నివేశాలు శ్రీనివాస్ పాత్ర ఇంటెన్స్ నేచర్‌ని హైలైట్ చేయగా, చివర్లో దేవుని ఆశీర్వాదం పొందుతున్నట్లుగా కనిపించడం కథలోని డివైన్ ఎలిమెంట్‌ని సూచిస్తోంది. నిర్మాత కేకే రాధా మోహన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మా బ్యానర్ మొదలుపెట్టి 15 ఏళ్ళు అవుతుంది. మాకు ఎంతగానో సపోర్ట్ చేసిన మీడియా మిత్రులకు, ప్రేక్షకులకు అందరికీ ధన్యవాదాలు. ముగ్గురు హీరోలు అనేసరికి నాకు మా డైరెక్టర్ కి కొంచెం టెన్షన్ వచ్చింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044